PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 329 | విజయవాడ, మంగళవారం 1 జులై 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 1 July 2025 | Rs

ఎన్‌ఇపి దేశానికి ప్రమాదం

కేరళలోని కోజికోడ్‌లో ఎస్‌ఎఫ్‌ఐ అఖిలభారత మహాసభ ముగింపు సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగసభలో మాట్లాడుతున్న పినరయి విజయన్

- జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయం
- ఆర్‌ఎస్‌ఎస్ 'ఆదేశానుసారం' బిజెపి ఈ విధానాన్ని అమలు చేస్తోంది
- ఎస్‌ఎఫ్‌ఐ బహిరంగ సభలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

7

పేలిన రియాక్టర్

19 మంది కార్మికులు మృతి

'అంతా ప్రశాంతం. కంపెనీ కార్మికులు ఎవరి విధుల్లో వారున్నారు. రోజులాగే సవ్యంగా సాగే పనిలో ఏదో ఆటంకం. ఉన్నట్లుండి పెద్ద శబ్దం. చెవులు దిమ్మదిరిగాయి. ఏం జరిగిందో అర్థంకాలేదు. ఒక్కసారిగా ఉవ్వెత్తున మంటలు ఎగిశాయి. భవనాలు కుప్పకూలాయి. అంతా పొగ...ధుమ్ము ధూళి! అప్పటిదాకా పనిచేస్తున్న కార్మికులు ఎవరెక్కడున్నారో.. ఎవరికేం జరిగిందో తెల్వని పరిస్థితి.. కాస్త తేరుకుని చూసిన వారికి అక్కడక్కడ పడి ఉన్న మృత దేహాలు, మంటల్లో చిక్కుకుని సాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నవారు, ఆ మాత్రం ఓపిక కూడా లేక కుప్పకూలుతున్న మరికొందరు కనిపించారు' హైదరాబాద్-సంగారెడ్డిలోని పారిశ్రామిక ప్రాంతమైన పాశమైలారంలోని 'చిగాచి' రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలుడు వల్ల సంభవించిన దుర్ఘటనలో సోమవారం ఉదయం కనిపించిన దృశ్యాలు!

- పాశమైలారం చిగాచి కెమికల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం
- 40 మందికిపైగా ఆచూకీ లభించని వైనం
- శిథిలాల తొలగింపులో జాప్యం..
- కార్మికుల వివరాలు చెప్పని కంపెనీ ప్రతినిధులు
- బాధిత కుటుంబాల ఆందోళన
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం : సిపిఎం డిమాండ్

కెమికల్ ఫ్యాక్టరీ వద్ద సహాయక చర్యలు..

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని చిగాచి కెమికల్ పరిశ్రమలో సోమవారం ఉదయం 9.30 గంటల సమయంలో కెమికల్ రియాక్టర్ పేలింది. దీంతో భారీ శబ్దం వచ్చి మంటలు ఎగసిపడ్డాయి. వీటి ధాటికి రియాక్టర్ పక్కన ఉన్న మూడు అంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో మంటల్లో చిక్కుకుని కొందరు, కూలిన భవనం శిథిలాల కింద చిక్కుకుని మరికొందరు మరణించారు. 19 మంది మృతి చెందినట్లుగా రాత్రికి నిర్ధారించారు. మంటల్లో చిక్కుకున్న వారిలో పలువురికి తీవ్ర స్థాయిలో గాయాలయ్యాయి. మరి కొందరు శిథిలాల కింద చిక్కుకున్నారు. వీరి ఆచూకీ ఇంకా తెలియలేదు. దీంతో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందన్న ఆందోళలు వ్యక్తమవుతున్నాయి. 40 మంది వరకు ఆచూకీ తెలవకపోవడంతో శిథిలాలను తొలగిస్తున్నారు. పరిశ్రమ కార్మికులు విధులు నిర్వహిస్తుండగా కెమికల్ రియాక్టర్ ఒక్కసారిగా పేలింది.చిగాచి కెమికల్ పరిశ్రమలో 150 మంది కార్మికులు పని చేస్తున్నారు. కెమికల్ తయారీ ప్రాసెస్‌లో భాగంగా కొందరు కార్మికులు రియాక్టర్ వద్ద పని చేస్తారు. చిగాచి కెమికల్స్ పరిశ్రమలోని రియాక్టర్ కాల పరిమితి తీరినదిగా చెబుతున్నారు. అదే విధంగా అనుభవంలేని అన్‌స్కిల్డ్ కార్మికుల్ని తక్కువ జీతాలతో పని చేయిస్తున్నారు. సోమవారం విధుల్లో ఉన్న కార్మికుల్లో ఒకరు ఇటీవల చేరిన వ్యక్తిగా చెబుతున్నారు. కాలం చెల్లిన రియాక్టర్‌ను ఆపరేట్ చేయడంలో అన్‌స్కిల్డ్ వ్యక్తుల్ని పెట్టడం వల్లనే రియాక్టర్ పేలి భారీ అగ్ని ప్రమాదం మిగతా 7లో

పెరిగిన రైలు ఛార్జీలు

- అర్ధరాత్రి నుండి అమలులోకి

ప్రజాశక్తి- న్యూఢిల్లీ

దేశ వ్యాప్తంగా రైల్వే ఛార్జీలు పెరిగాయి. సోమవారం అర్ధరాత్రి నుండి పెరిగిన ఛార్జీలు అమలులోకి వచ్చాయి. రైలు ఛార్జీలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కొద్దిరోజుల క్రితం వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, దీనిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే సోమవారం ఉదయం జులై ఒకటవ తేది నుండి కొత్త ఛార్జీలను అమలులోకి తీసుకురావాలని పేర్కొంటూ అన్ని రైల్వే జోన్ల ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్లకు రైల్వే శాఖ నుండి సర్క్యులర్ అందింది. దీంతో అర్ధరాత్రి నుండి పెంచిన ఛార్జీలను అమలులోకి తీసుకువచ్చారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఆర్డనరీ స్లీపర్ క్లాస్ టికెట్లపై కిలీమీటర్‌కు అరపైసా చొప్పున పెంచారు. మెయిల్, ఎక్స్‌ప్రెస్ నాన్ ఎసి రైళ్లలో స్లీపర్, సెకండ్‌క్లాసు,ఫస్ట్‌క్లాసు టిక్కెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అన్ని రకాల రైళ్లలో ఎసి తరగతులకు కి.మీకు రెండు పైసలు పెంచారు. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్ ఫాస్ట్ ఛార్జీల్లో ఎటువంటి పెరుగుదల ఉండదని కేంద్రం పేర్కొంది. సబర్బన్ రైళ్లు, నెలవారీ సీజన్ టికెట్లలో కూడా ఎటువంటి మార్పులు చేయలేదని తెలిపింది.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

- కొనసాగిన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల ఆందోళనలు

2

జనవరికి క్వాంటమ్ పార్కు

- బహుళజాతి సంస్థలు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి
- నేషనల్ వర్క్‌షాపులో చంద్రబాబునాయుడు
- వ్యాలీ బాధ్యత లోకేష్‌కు

వర్క్‌షాపులో ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర రాజధాని అమరావతిలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ పార్కును ఏర్పాటు చేస్తామని ముఖ్యమంతి చంద్రబాబునాయుడు అన్నారు. విజయవాడలో సోమవారం ఏర్పాటు చేసిన క్వాంటమ్ వ్యాలీ జాతీయ వర్క్‌షాపులో ఆయన పాల్గొన్నారు. దీనిలో ఐటి, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్వాంటమ్ ఫొటోటైప్‌ను ప్రదర్శించారు. క్వాంటమ్ వ్యాలీపై అమరావతి డిక్లరేషన్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ని ఏర్పాటు చేస్తున్న ట్లు చెప్పారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌ను భారత్ అందిపుచ్చుకోవాలని కోరారు. క్వాంటమ్, డీప్‌టెక్, ఎఐ ఇప్పుడు సరికొత్త సాంకేతిక విప్లవాలని, ఈ రంగాల్లో రాష్ట్రానికి కొన్ని సానుకూలతలు ఉన్నాయని వివ రించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో డేటాలేక్‌ను వినియోగిస్తున్నామని వివరించారు. వ్యవసాయం, వ్యక్తుల ఔషధ వినియోగంలోనూ ఈ టెక్నాలజీతో అద్భు తాలు చేయొచ్చని వివరించారు. ఆవిష్కరణకు ఆకాశమే హద్దని తెలిపారు. అమరావతి సహా ఐదుప్రాంతాల్లో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, బహుళజాతి కంపెనీలు భాగస్వాములు కావాలని, పెట్టుబడులతో ముందుకు రావాలని సూచించారు. అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటమ్ వ్యాలీ దేశానికి దిశా నిర్ధేశం కావాలని సిఎం ఆకాంక్షించారు. ఉన్నత చదు వులు చదివిన లోకేష్‌కు క్వాంటమ్ వ్యాలీ లక్ష్యాలను చేరుకునే బాధ్యతను అప్పగించానని చెప్పారు. కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తొమ్మిది జాతీయ మిషన్లలో క్వాంటమ్ టెక్నాలజీ ఒకటని తెలిపారు. దేశంలో దీనిపై నాలుగు ప్రాంతాల్లో పరిశోధనా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 17 రాష్ట్రాల్లో 152 సంస్థలు ఈ టెక్నాలజీపై పనిచేస్తున్నాయని వివరించారు. ఎఐసిసిటిఈ ద్వారా బిటెక్‌లో క్వాంటమ్ టెక్నాలజీ కోర్సు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

దక్షిణాసియాలో తొలి వ్యాలీ : లోకేష్

అమరావతిని దక్షిణాసియాలోనే మొదటి క్వాంటం వ్యాలీగా మారుస్తామని ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు సాంకేతిక విప్లవంలో క్వాంటం వ్యాలీ రెండో ఛాప్టరని, ఆయన ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రారంభమైన మిగతా 7లో

'బనకచర్ల' వెనక్కి...

- ముందుగా సిడబ్ల్యుసి అనుమతి పొందండి
- రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర పర్యావరణ శాఖ సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ప్రాజెక్టు ప్రతిపాదనలకు సంబంధించిన ఫైలును తిప్పి పంపాలని కేంద్ర పర్యావరణ శాఖ నిర్ణయించింది. ప్రాజెక్టు చుట్టూ అనేక వివాదాలు ఉన్నందున ముందుగా సిడబ్ల్యుసి అనుమతి పొందాలని ఆ శాఖ పరిధిలోని ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ (ఇఎసి) రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు జూన్ 17వ తేది జరిగిన సమావేశంలో ఇఎసి నిర్ణయం తీసుకుంది. అదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కూడా తెలియచేసింది. ఆ వివరాలు తాజాగా వెల్లడయ్యాయి. 'గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం వల్ల పర్యావరణ ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చిన అనుమతులపైనే కోర్టులో వివాదం సాగుతోంది. గోదావరి మిగులు జలాల విషయంలో స్పష్టత లేదు. 3000 టిఎంసిలు మిగులు జలాలు ఉంటాయని మిగతా 5లో

విషమంగానే అచ్యుతానందన్ ఆరోగ్యం

తిరువనంతపురం : కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నేత విఎస్ అచ్యుతానందన్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే వుంది. ఆయన రక్తపోటు, మూత్రపిండాల పనితీరు ఇంకా సాధారణ స్థితికి రావాల్సి వుంది. ఆయనకు అందిస్తున్న వైద్యచికిత్సకు బాగానే స్పందిస్తున్నారని ఆస్పత్రి తాజాగా విడుదల చేసిన మెడికల్ బులెటిన్ తెలిపింది. బిపి, కిడ్నీ పనితీరు మాత్రం ఇంకా మెరుగుపడాల్సి వుందని పేర్కొంది.

రేపు కరేడుకు వామపక్ష నేతలు

- రైతుల ఆందోళనకు మద్దతు
- స్మార్ట్ మీటర్లను బిగిస్తే అడ్డుకోవాలని పిలుపు
- జూలై 9 సమ్మెకు సంఘీభావం

5

పారిశ్రామికోత్పత్తి నేల చూపులు

- మేలో ఐఐపి 1.2 శాతానికి పరిమితం
- తొమ్మిది నెలల కనిష్టానికి పతనం

7



మన బడికి మనమే అంబాసిడర్స్

- విద్యాశాఖ మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మన బడికి మనమే అంబాసిడర్స్‌గా నిలుద్దామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. రాజాం నియోజకవర్గం, డోలపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు డోల వాసుదేవరావు తన ఇద్దరి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నారని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక మాస్టారే తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తుంటే మనం ఎందుకు చదివించకూడదని ప్రజల్లో ఆలోచన రేకెత్తించారని అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల ముందు నో అడ్మిషన్ బోర్డులు చూడటమే తాను కోరుకున్న మార్పు అని పేర్కొన్నారు. రాజకీయాలకు దూరంగా, సమగ్ర విద్యకు దగ్గరగా విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టామన్నారు. సమస్యలను పరిష్కరించి విద్యాలయాలుగా పాఠశాలలను తీర్చిదిద్దిన కష్టం వాసుదేవరావు వంటి వారిని చూసి మర్చిపోతామని పేర్కొన్నారు. అంతా కలిసి దేశానికే దిక్సూచిగా ఎపి మోడల్ విద్యను తీసుకొద్దామని ఆకాంక్షించారు.

బాపట్లలో మూడు పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- చివరి ఆకు వరకు కొంటాం : మంత్రి రవికుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో జె.పంగులూరు, పర్చూరు, ఇంకొల్లులలో సోమవారం మూడు పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారధి, స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి రైతులు తీసుకువచ్చిన పొగాకు బేళ్లను వారు పరిశీలించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వ అరాచకాలతో రాష్ట్రం ఆర్థికంగా కుదేలైనా రైతును అన్ని విధాలా సిఎం చంద్రబాబునాయుడు ఆదుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం వరి రైతులకు బకాయిపడ్డ రూ.1700 కోట్లను చెల్లించామని గుర్తు చేశారు. పొగాకు రైతులకు అండగా ఉండేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చి బ్లాక్‌బెర్లీ పొగాకును కొనుగోలు చేస్తోందన్నారు. పొగాకు కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే రూ.270 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, స్థానిక టిడిపి కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా మాధవ్ !

- నేడు అధికారికంగా ప్రకటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ఎన్నిక లాంఛన ప్రాయమే. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ఐదు సెట్ల నామినేషన్లు సోమవారం దాఖలు చేశారు.

నామినేషన్లను ఎన్నికల అబ్జర్వర్ ఎంపి, పిసి మోహన్, ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్‌జీ, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపి సిఎం రమేష్, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్యేలు పార్థసారధి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎన్ ఈశ్వరరావు హాజరయ్యారు.

విజయవాడ ధర్నాచౌక్ వద్ద మున్సిపల్ కార్మికుల నిరసనలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, అనంతపురం జిల్లా గుత్తిలో మోకాళ్లపై నిలబడి నిరసన

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

- అనంతలో కళ్లకు గంతలతో నిరసన
- కడపలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేత
- కొనసాగిన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల ఆందోళనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

టెక్నికల్, నాన్ టెక్నికల్ సిబ్బంది వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు, హెచ్‌ఆర్ పాలసీ, రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సోమవారం దీక్షలు కొనసాగించారు. పలుచోట్ల నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు, యూనియన్ నేతలు మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా విధులకు ఆటంకం కలుగకుండా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వ నుండి ఎలాంటి స్పష్టమైన హామీ రాలేదన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కాకుంటే సమ్మె తప్పదని హెచ్చరించారు. విజయవాడ ధర్నా చౌక్ వద్ద మున్సిపల్ కార్మికులు తమ పనిముట్లను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. సమ్మె శిబిరాన్ని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 4వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు సమ్మెలోకి దిగుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు. అనంతపురం జిల్లా గుత్తి మున్సిపల్ కార్యాలయం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆందోళన నిర్వహించి కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు ఆందోళన చేపట్టారు. కడప వన్‌టౌన్‌లో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.మనోహర్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకొకపోవడం దుర్మార్గమని అన్నారు.

కార్మికులు సమ్మెలోకి వెళ్తే ప్రజలు ఇబ్బందులు పడతారని, దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కర్నూలు, నంద్యాల మున్సిపల్ కార్యాలయాల ఎదుట మున్సిపల్ కార్మికులు చేపట్టిన దీక్షలకు వైసిపి నేతలు సంఘీబావం తెలిపారు. నంద్యాలలో శిల్పా సహకార బ్యాంకు చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భాషా వలంటీర్ల సమస్యలు పరిష్కరించండి

- డివైఎఫ్‌ఐ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఐటిడిఎ పరిధిలో పనిచేస్తున్న భాషా వలంటీర్లను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డివైఎఫ్‌ఐ కోరింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జి రామన్న గిరిజన సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శి ఎంఎం నాయక్‌ను సచివాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. మాతృభాషా ఆధారిత బహుభాషా విద్య పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1,327 మంది భాషా వలంటీర్లు పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి రెన్యువల్‌కు ఉత్తర్వులు విడుదల చేయాలని, కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన పాఠశాలల్లో సుగాలి, కోయా వంటి మాతృ భాషలను బోధించడం వల్ల విద్యార్థుల డ్రాపౌట్లు తగ్గాయని, పాఠశాలలకు వెళ్లేందుకు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. జిఓ 3ను పునరుద్ధరించాలని, ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాషా వలంటీర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుంజ నవీన్, లలిత, నాగమణి, కిరణ్, సాగర్, భవాని, రోజా, ఉమామహేశ్వరి, సాయి వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని నీరుగారుస్తున్న ప్రభుత్వం

- ఎపి వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు

ఉపాధి హామీ చట్టాన్ని రాష్ట్రం ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. ఉపాధి కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులకు తమ సమస్యలను వినిపించేందుకు ఉపాధి కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కొద్దిసేపటి తర్వాత నాయకులు వెళ్లి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అంతకుముందు ధర్నానుద్దేశించి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... జిల్లాలో గతేడాది ఉపాధి హామీ చట్టానికి రూ.127 కోట్లు నిధులు విడుదల చేస్తే, ప్రస్తుతం రూ.48 లక్షలు మాత్రమే విడుదల చేశారని చెప్పారు. ఉపాధి హామీ చట్టంతో గ్రామీణ ప్రాంతాలల్లో పండుగ వాతావరణం తీసుకొస్తామంటూ గొప్పలు చెప్పుకుంటున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాన్ ఆచరణలో మాత్రం విఫలమయ్యారని విమర్శించారు. ఉపాధి హామీ పనులకు వినియోగించాల్సిన నిధులను హార్టికల్చర్‌కు ఖర్చు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కార్మికుల కడుపుకొట్టి భవనాలు నిర్మించడం, రహదారులు నిర్మించడం ఎంత వరకు సమంజసమన్నారు. కార్మికులకు ప్రతి వారమూ వేతనాలు అందజేయాలని, రెండు పూటల పని రద్దు చేయాలని, పనిముట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

గాజాపై దాడులు ఆపాలి

మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను తక్షణమే ఆపాలని, ఈ మేరకు అంతర్జాతీయ సమాజం ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు అన్నారు. ఆకలితో అలమటిస్తున్న అక్కడి ప్రజలకు తిండి, నీళ్లు అందించడంతోపాటు, పాలస్తీనా రాజ్యం ఏర్పాటు చేయాలని కోరారు. 'పశ్చిమ ఆసియాలో యుద్ధం-భారత ప్రజలపై ప్రభావం' అనే అంశంపై తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో రాజమహేంద్రి ఆలోచన వేదిక ఆధ్వర్యాన ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవన్‌లో సోమవారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో లక్ష్మణరావు ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి పాలకులకు కనీస మానవత్వం లేదనడానికి ఇజ్రాయిల్‌ను బలపరచడం ఒక ఉదాహరణ అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారత్ అనుసరించిన అలీన విధానం ఫలితంగా పొందిన ప్రయోజనాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. వంద సంవత్సరాల క్రితం ప్రపంచ పటంలో ఇజ్రాయిల్ లేదని గుర్తు చేశారు. ప్రస్తుతం పాలస్తీనా

సదస్సులో మాట్లాడుతున్న లక్ష్మణరావు

కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. మొదటి ప్రపంచ యుద్ధం కాలంలో స్పెయిన్, రెండో ప్రపంచ యుద్ధ కాలంలో బ్రిటన్, ఫ్రాన్స్ అగ్ర రాజ్యాలుగా ఉన్నాయని తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో ఆయుధాలు విక్రయం ద్వారా లాభపడిన అమెరికా ప్రపంచంపై ఆధిపత్యం చలాయించేందుకు సామ్రాజ్యవాద విధానాలను అనుసరిస్తోందని తెలిపారు. వందేళ్లుగా ప్రపంచ రాజకీయాలను చమురు నిక్షేపాలు శాసిస్తున్నాయన్నారు. పశ్చిమాసియాలో ఆయిల్ నిక్షేపాలను సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో అమెరికా వేస్తున్న ఎత్తుగడలను వివరించారు. 1980-90 మధ్య కాలంలో ఇరాన్- ఇరాక్ దేశాల మధ్య జరిగిన యుద్ధం కారణంగా ఇరుదేశాలకు ఆయుధాలు విక్రయించి అమెరికా లాభపడిందని గుర్తు చేశారు. ఇరాక్‌లో సద్దాం హుస్సేన్, లిబియాలో గడాఫీ, గతంలో ఆఫ్ఘనిస్తాన్, ప్రస్తుతం పాలస్తీనాపై జరుగుతున్న యుద్ధాల్లో ఎంతో మంది సామన్య ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. అంతర్జాతీయ పరిణామాల ప్రభావం ప్రతి కుటుంబంపైనా ఉంటుందని తెలిపారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత జరుగుతున్న పరిణామాలను, విద్యార్థులు, ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలోచనా వేదిక నాయకులు అరుణకుమారి, పిఎస్‌ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్లు ఎప్పుడు?

- 'మేజర్ విధానం'పై నాన్చుడు ధోరణి
- షెడ్యూల్ కోసం విద్యార్థులు ఎదురుచూపులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ ఫలితాలు రెండున్నర నెలల క్రితం విడుదలయ్యాయి. సప్లమెంటరీ ఫలితాలు కూడా విడుదలయి నెల కావొస్తోంది. డిగ్రీలో మేజర్ సబ్జక్టు విధానంపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించకపోవడంతో అడ్మిషన్ల ప్రక్రియ నిలిచిపోయింది. తెలంగాణలో ఇప్పటికే మూడు దశల అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికాగా, రాష్ట్రంలో కనీసం అడ్మిషన్ల షెడ్యూల్‌ను ప్రకటించకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల లెక్చరర్లు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో సుమారు 1250 డిగ్రీ కళాశాలల్లో 4.50లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఏటా మే/జూన్ లోఅడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించి జులై తొలి వారంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం తరగతులను ఉన్నత విద్యాశాఖ ప్రారంభిస్తుంది. ఉన్నత విద్యామండలి, ఉన్నత విద్యాశాఖ ఈ ప్రక్రియను సంయుక్తంగా నిర్వహిస్తాయి. అయితే మేజర్ సబ్జెక్టు విధానంపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో అడ్మిషన్ల ప్రక్రియపై గందరగోళం నెలకొంది. గత ప్రభుత్వం ఏకపక్షంగా డిగ్రీ కోర్సుల్లో సింగిల్ మేజర్ విధానాన్ని తీసుకొచ్చింది. కూటమి ప్రభుత్వం ఈ విధానాన్ని మార్చి డబుల్ మేజర్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ అంశంపై భాగస్వాములుందరితో సంప్రదింపులు జరిపి అమలు చేస్తామని ప్రకటించింది. డబుల్ మేజర్ విధానానికి అనుగుణంగా తమ కోర్సులను నిర్ణయించుకోవాలని డిగ్రీ కళాశాలలకు సమాచారం కూడా అందించింది. అయితే ఇప్పటి వరకు దీనిపై తన విధానాన్ని ప్రకటించలేదు.

గుర్తింపు ప్రకియ జాప్యం

మేజర్ సబ్జెక్టు విధానంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల గుర్తింపు ప్రక్రియ కూడా నిలిచిపోయింది. ప్రభుత్వం తన విధానాన్ని ప్రకటిస్తే ప్రైవేట్ కళాశాలలకు గుర్తింపు ఇచ్చే ప్రక్రియను విశ్వవిద్యాలయాలు ప్రారంభిస్తాయి. ఆ ప్రక్రియ కనీసం 15 రోజుల సమయం పడుతోంది. ఆ తరువాత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది.' మేజర్' అంశం విద్యాశాఖ మంత్రి వద్దే పెండింగ్‌లో ఉనట్లు అధికారులు చెబుతున్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశంపై నాన్చుడు ధోరణి సరికాదని తల్లిదండ్రులతో పాటు కళాశాలల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అడ్మిషన్లు ఆలస్యమయితే విద్యార్థుల అభ్యసన ప్రక్రియ, అధ్యాపకుల బోధనపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించాలి: అధ్యాపక సంఘాల ఐక్యవేదిక

డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. అడ్మిషన్ల ప్రక్రియ ఆలస్యమయితే ప్రభుత్వ కళాశాలల అడ్మిషన్ల ప్రక్రియపై తీవ్ర ప్రభావం చూపుతుందని వేదిక నాయకులు ఎం శ్యాంబాబు, (జిసిటిఎ ఎపి ప్రధాన కార్యదర్శి), ఎం శ్రీనివాసరెడ్డి(జిసిజిటిఎ ఎపి ప్రధాన కార్యదర్శి) ఆందోళన వ్యక్తం చేశారు. విధాన నిర్ణయాల్లో జరుగుతున్న జాప్యం తమ బదిలీల ప్రక్రియపై కూడా పడిందని తెలిపారు. అన్ని శాఖల్లో బదిలీలు జరిగాయని, మేజర్ విధానంలో చేస్తున్న మార్పులు, అడ్మిషన్ల ప్రక్రియతో తమ బదిలీలు నిలిచాయని పేర్కొన్నారు. వెంటనే అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించకపోతే తాము ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

మహిళలకు ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణంపై ముందుగా ఉద్యోగ సంఘాలతో చర్చించండి

- ఎమ్‌డికి ఎస్‌డబ్ల్యుఎఫ్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళలకు ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణం కల్పించే ముందుగా ఉద్యోగ సంఘాలతో చర్చించి సంబంధిత సమస్యలను పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావును ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యక్షులు సిహెచ్ సుందరరావు, గౌరవాధ్యక్షులు షేక్ జిలానీ బాషా, ప్రచార కార్యదర్శి టిపిఆర్ దొర కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. విద్యుత్ బస్సుల్లో ఆర్‌టిసి డ్రైవర్, కండక్టర్లు, మెకానికల్ సిబ్బంది సేవలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రివిలైజ్ బస్‌పాస్‌ను తప్పుగా వాడితే ఆ పాస్‌హోల్డర్ శిక్షార్హుడు కాగా, కండక్టర్, డ్రైవర్లను చట్ట ప్రకారం బాధ్యులను చేయరాదన్నారు. సస్పెన్షన్లపై అప్పీలు చేసుకుంటే పెండింగ్ ఎంక్వైరీతో విధుల్లోకి తీసుకోవాలన్నారు.

అనుకున్న స్థాయిలో జరగడం లేదు

- కన్సల్టెన్సీలకు సరైన సమాచారం ఇవ్వండి
- సిఆర్‌డిఎ అధికారులకు ప్రపంచబ్యాంకు బృందం సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి పరిధిలో పనులు అనుకున్న రీతిలో సాగడం లేదని, వేగవంతం చేయాలని, వీటి నిర్వహణలో ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీలకు సరైన సమాచారం ఇవ్వాలని వరల్డ్ బ్యాంకు బృందం సభ్యులు.. సిఆర్‌డిఎ అధికారులకు సూచించారు. రాజధాని పరిధిలోని పనులకు సంబంధించిన అంశాలపై సోమవారం ప్రపంచ బ్యాంకు, ఎడిబి ప్రతినిధులు సమీక్ష నిర్వహించారు. దీనికి కమిషనర్ తదితరులు హాజరయ్యారు. గ్రీనరీ, వరద నిర్వహణ పనులపై పలు సందేహాలు వ్యక్తం చేశారు. తొలిదశలో ప్రస్తావించిన గ్రీనరీ, వరద కాలువల నిర్మాణం పనుల్లో జాప్యం జరుగుతోందని అధికారులకు తెలిపారు. దీనిపై కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్లు మల్లారపు నవీన్, సూర్యసాయి ప్రవీణ్ చంద్ పనుల పురోగతిని వివరించారు. దీనికి స్పందించిన ఎడిబి ప్రతినిధి బృందం రుణ మంజూరు అంశంపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని, జాప్యం చేయొద్దని సూచించారు. జరుగుతున్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీలు ఇచ్చిన నివేదిక జరుగుతున్న పనుల నివేదికలో స్వల్ప మార్పులు ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిసింది. సిఆర్‌డిఎలో అప్పు ఇస్తున్న ప్రపంచ బ్యాంకు, ఎడిబి నిధులు విడుదల చేయాలంటే గతంలో విడుదల చేసిన నిధులతో జరుగుతున్న పనులపై నిరంతరం పర్యవేక్షణ చేసేందుకు కన్సల్టెన్సీలను ఏర్పాటు చేసింది. ఈ సంస్థలు ఎప్పటికప్పుడు నివేదికను తయారు చేస్తున్నాయి. వీటి ఆధారంగా నిర్దేశిత సూచనల ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అనే అంశంపై ప్రపంచ బ్యాంకు బృందం పర్యవేక్షణ చేస్తోంది.

ఎదురు చూపులు

- నిలిచిన ధాన్యం చెల్లింపులు
- ఆందోళనలో రైతులు
- రూ.980 కోట్లు పెండింగ్ !

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన హామీ మూడు నాళ్ల ముచ్చటగానే మారింది. రబీలో కొనుగోలు చేసిన ధాన్యానికి 20రోజులుగా చెల్లింపులు నిలిచిపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.980 కోట్ల వరకు రైతులకు ప్రభుత్వం వారి అకౌంట్లలో జమ చేయాల్సి ఉందని అన్నదాతలు పేర్కొంటున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రూ.268 కోట్లు, పశ్చిమ గోదావరిలో రూ.30 కోట్లు, ఏలూరు జిల్లాలో రూ.89 కోట్లు, కాకినాడలో రూ.114 కోట్లు, తూర్పుగోదావరి రూ.50 కోట్లు, ఎన్‌టిఆర్ జిల్లాలో రూ.36 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉన్నట్లు సమాచారం. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నా.. ఇప్పటికీ రబీ ధాన్యం కొనుగోలుకు సంబంధించిన చెల్లింపులు పెండింగ్‌లో ఉండటంతో వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ధాన్యం కొనుగోలుకు సంబంధించి చెల్లింపులు పెండింగ్‌లో ఉండగా, మరో వైపు రైతులు సొంతంగా వాహనాలు సమకూర్చుకున్న వాటికి కిరాయిలు, డీజిల్ ఖర్చులు, కాటా కూలి కూడా పలు ప్రాంతాల్లో నూటికి నూరు శాతం బిల్లులను సివిల్ సప్లై కార్పొరేషన్ చెల్లించకపోవడం పట్ల రైతులు పెదవి విరుస్తున్నారు. రబీలో కొనుగోలు చేసిన ధాన్యం బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ.. సోమవారం విజయవాడ ఆటోనగర్‌లోని సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయం ఎదుట ఎపి కౌలు రైతు సంఘం ధర్నా చేసింది. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేసింది.

బ్యాంకు రుణాలందక రైతుల ఇక్కట్లు

ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో బ్యాంకుల్లో రైతులు రుణాలు తీసుకోవడం కొంత ఇబ్బందిగా మారిందని పలువురు అన్నదాతలు పేర్కొంటున్నారు.

రబీ ధాన్యం చెల్లింపులను ప్రభుత్వం వెంటనే చేసి ఉంటే ఆ నగదును వ్యవసాయ రుణాలకు చెల్లించి తిరిగి కొత్త రుణాలు తీసుకునేందుకు వీలు ఉండేదన్నారు. బ్యాంకర్లు పాత రుణం పూర్తిగా చెల్లిస్తేనే కొత్త రుణాలిస్తామని చెబుతుండటంతో పూర్తి మొత్తం చెల్లించేందుకు ఆర్థికంగా ఇబ్బందిగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కరేడులో బతుకు పోరాటం..!

- సోలార్ ప్రాజెక్టుకు భూసేకరణ
- సన్న, చిన్నకారు రైతుల్లో ఆందోళనలు
- ప్రజల అభిప్రాయం తీసుకుంటాం : కలెక్టర్

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు జిల్లా కందుకూరు డివిజన్ ఉలవపాడు మండలంలోని ఓ గ్రామం కరేడు. ఈ గ్రామ పంచాయతీలో సుమారు 15 వేల మంది ప్రజలు నివాసముంటున్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రశాంతంగా ఉన్న గ్రామంలో పిడుగులాంటి వార్త ఇక్కడ ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. రామాయపట్నం పోర్టు వచ్చిన తరువాత ఇక్కడకు అనేక రకాల పరిశ్రమలు వస్తున్నాయని ప్రభుత్వం చెబుతోంది. సముద్ర తీరంలో ఉన్న కరేడులో ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు 8,338 ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గత మార్చిలో ప్రకటించింది. అందులో భాగంగానే 4,855 ఎకరాల భూ సేకరణకు జూన్ 22న ఐదు నోటిఫికేషన్లు జారీ చేసింది. కరేడు ప్రధాన గ్రామంతో పాటు రామకృష్ణాపురం, ఉప్పరపాలెం, పెద్దపల్లిపాలెం, పాతపల్లిపాలెం, అలగాయపాలెం, వాక, కొత్త రెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో వ్యవసాయ భూమిని భూసేకరణ నోటిఫికేషన్‌లో ఇచ్చారు. వ్యవసాయ భూమితో పాటు 300కు పైగా ఇళ్లను కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా తొలగిస్తామని నోటిఫికేషన్‌లో ప్రకటించారు. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం సమయంలోనూ, అటు తరువాత ధర్మల్ ప్రాజెక్టులు, పోర్టుల కోసం సుమారు 50 వేల ఎకరాలు తీసుకోగా ఇందులో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదు. ఇటువంటి

ఇండోసోల్ ప్రాజెక్టు కోసం సేకరించనున్న ప్రతిపాదిత భూములు

సందర్భంలో తమ పొలాలు, ఇళ్లు ఇస్తే తాము ఎలా జీవించాలని ఆందోళన బాటపట్టారు. ఆదివారం జరిగిన పోరాటమే ఇందుకు నిదర్శనం. వీరంతా ఎస్‌సి, ఎస్‌టి, బిసి కులాలకు చెందిన చిన్న, సన్నకారు రైతులు. కడేరు గ్రామస్తులకు అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలుస్తున్నాయి

ప్రజల అభిప్రాయాలు తీసుకుంటాం : కలెక్టర్

ఈనెల 4న ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని కలెక్టర్ ఒ. ఆనంద్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. మూడు గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలు తీసుకుని ప్రభుత్వానికి తెలియజేస్తాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదు. అన్ని విషయాలు గ్రామసభల్లో చర్చించుకొని ఓ నిర్ణయం తీసుకుంటాం.

మా ప్రాణం పోయినా భూమి ఇవ్వం

- కోనం వరలక్ష్మమ్మ, కడేరు గ్రామస్తులు

మా కరేడు గ్రామంలో ఇండో సోలార్ ప్రాజెక్టు వచ్చి మా జీవితాలను, మా భవిష్యత్తును చీకటి మయం చేస్తోందని అనుకోలేదు. మా పచ్చని పంట పొలాలను కార్పొరేట్ శక్తులకు ఇవ్వం.

ఉద్యమం ఉధృతం చేస్తాం

- మిరియం శ్రీనివాసులు, కడేరు గ్రామస్తులు

కడేరులో పేదల భూముల తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. పేదల భూములు కార్పొరేట్ శక్తులకు ఇవ్వాలని చూస్తున్నారు. ఈ భూమే వారికి జీవనాధారం. అలాంటి ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరు.

39 మందిపై కేసులు

నెల్లూరు జిల్లా కందుకూరు డివిజన్, ఉలవపాడు మండలంలోని కరేడులో భూసేకరణను వ్యతిరేకిస్తూ ఆదివారం రైతులు చేపట్టిన ఉద్యమంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. కలకత్తా-చెన్నై జాతీయ రహదారిని దిగ్బంధనం చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించారని, పోలీసు, రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించారనే కారణాలతో ఉలవపాడు పోలీసు స్టేషన్‌లో 39 మందిపై నాన్‌బెయిలబుల్ సెక్షన్ కింద కేసులు నమోదైనట్లు తెలిసింది. ఇందులో పాల్గొన్న 25 మంది రైతులు, రైతులను ప్రేరేపించిన 13 మంది నాయకులతో పాటు వీరికి నాయకత్వం వహించిన బి.రామచంద్రయ్యపై కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. ఫైల్ నెం.88/2025 కింద కేసు నమోదు చేశారు. సెక్షన్లు, పేర్లను పోలీసులు రహస్యంగా ఉంచినట్లు తెలిసింది.

'మినీ అంగన్వాడీ'పై త్వరలో ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మినీ అంగన్వాడీలను మెయిన్‌లుగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సంబంధించి ఉత్తర్వులు త్వరలో జారీ చేయనున్నట్లు మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 5 వేల మందికి ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మినీ కేంద్రాల్లో పనిచేస్తున్న 5 వేల మంది హెల్పర్స్ అంగన్వాడీ టీచర్లుగా నియమించబడతారని, అంతేకాకుండా మరో 5 వేల మంది హెల్పర్ల నియామకానికి త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. మరో 2 వేల మినీ అంగన్వాడీ కేంద్రాల్లో హెల్పర్లుగా పనిచేస్తున్న వారికి కనీస అర్హత పొందేందుకు ఒక ఏడాది గడువు ఇచ్చే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలో గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మాతా, శిశుసంక్షేమ సేవలు మెరుగుపడతాయని, వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

వేతనాల పెంపునకు చర్యలు

ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యా సంస్థల్లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాల పెంపునకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సంధ్యారాణి తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు ఉద్యోగ సంఘాలు సమర్పించిన వినతులను పరిశీలించిన అనంతరం ఉద్యోగుల జీవితాల్లో స్థిరత్వం, గౌరవ ప్రదమైన జీవనం కోసం వేతనాల్లో తగిన పెంపు అవసరమని భావించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇందుకు సంబంధించి ఉన్నతాధికారులతో చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని తెలిపారు.

పెద్దారెడ్డి ఇంటిని కూల్చొద్దు : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి : వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి చెందిన ఇంటిని కూల్చరాదని తాడిపత్రి మున్సిపల్ అధికారులను హైకోర్టు ఆదేశించింది. అధికారుల చర్యలు చట్ట ప్రకారం ఉండాలని తేల్చి చెప్పింది. నివాస సముదాయాల కూల్చివేత చర్యలు తీసుకునేప్పుడు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలంది. తాడిపత్రిలోని సర్వే నెంబర్ 639, 640, 641లలో 577.55 చదరపు గజాల స్థలంలోని ఇంటిని మున్సిపల్ అధికారులు కూల్చివేత చర్యలు తీసుకోనున్నారంటూ కేతిరెడ్డి పెద్దారెడ్డి భార్య కేతిరెడ్డి రమాదేవి దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌ను జస్టిస్ న్యాపతి విజయ్ సోమవారం విచారించి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అనుమతులు తీసుకున్నాకే నిర్మాణాలు చేసిన ఇంటిని సర్వే పేరుతో మున్సిపల్ అధికారులు ఈ నెల 21న నోటీసు ఇచ్చారని న్యాయవాది కామిరెడ్డి నవీన్ కుమార్ వివరించారు. 28న సర్వేకు హాజరు కావాలనే నోటీసు వెనుక రాజకీయ కక్ష సాధింపు ఉందన్నారు.

కర్నూలు కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో చేస్తున్న రైతులు

పొగాకు రైతుల రాస్తారోకో

- కలెక్టరేట్ ఎదుట రహదారి దిగ్బంధం
- కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి :ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్: పొగాకు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. దాదాపుగంటకు పైగా రహదారిని దిగ్బంధించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణను జాయింట్ కలెక్టర్ వద్దకు తీసుకువెళ్లారు. పొగాకు రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని జెసికి వినతిపత్రం అందజేశారు. పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు జరిగిన ఆందోళన కార్యక్రమాన్నిద్దేశించి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... తక్షణమే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతుల నుండి పొగాకు కొనుగోలు చేశామని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటనలు చేస్తున్నారని, కర్నూలు జిల్లాల్లో ఏ ఒక రైతు నుంచి కొనుగోలు చేయలేదని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతుల వద్దనున్న మొత్తం పొగాకును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులతో అగ్రిమెంట్లు చేసుకుని తీరా పంట చేతికొచ్చాక కొనుగోలు చేయకుండా మోసం చేసిన పొగాకు కంపెనీలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జి.రామకృష్ణ మాట్లాడుతూ... పొగాకు రైతులకు న్యాయం చేయకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి, సంజన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.కృష్ణ, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (AIPNBOA)
IPNBO
విజయవాడ యూనిట్ వారు తమ 4వ త్రైవార్షిక సమావేశము సందర్భంగా సావనీరును ప్రచురించ బోతున్నారు. వ్యాపార ప్రకటనలకై సావనీరులో తమ స్పేస్ బుక్ చేసుకొనటకు సంప్రదించగలరు.
కామ్రేడ్. ఎమ్.వి. రమేష్, ట్రేజరర్,
సెల్ : 9492919573.
ఇ-మెయిల్: aipnboa.vijayawada@gmail.com

వెలువడినవి

వక్ఫ్ చట్ట సవరణ
మైనారిటీలపై దాడి
- హన్నన్ మొల్లా
రూ. 5.00/-



కేంద్ర ఎన్నికల కమీషన్‌కు
సిపిఐ(ఎం) విజ్ఞాపన
రూ. 5.00/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోర్ నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్,
విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీమతి వంగర లక్ష్మీ రాజ్యం యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 54/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరు లో నివాసం ఉంటున్న **శ్రీమతి వంగర లక్ష్మీ రాజ్యం** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీమతి వంగర లక్ష్మీ రాజ్యం యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు శ్రీమతి వంగర లక్ష్మీ రాజ్యం వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీమతి వంగర లక్ష్మీ రాజ్యం
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	డి.నెం. 1-1474, ఎస్‌బిఐ కాలనీ, మంగళగిరి, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-522503.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

న్యాయం జరిగే వరకు పోరాటం

- వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితుల ఆందోళన
- రూ.25 లక్షలు ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్
- హోం మంత్రి క్యాంప్ కార్యాలయానికి ర్యాలీ
- అడ్డుకున్న పోలీసులు

హోం మంత్రి వద్దకు వెళ్తున్న నిర్వాసితులను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి -నక్కపల్లి (అనకాపల్లి జిల్లా)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులు రూ.25 లక్షలు ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. నిర్వాసితులకు సిపిఎం, వైసిపి నాయకులు సంఘీభావం తెలిపారు. ఇళ్లు కోల్పోతున్న వారి కుటుంబాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని, వివాహమైన ఆడపిల్లలకు కూడా ప్యాకేజీ చెల్లించాలని, ఆర్ కార్డులు ఇవ్వాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.8.98 లక్షల ప్యాకేజీని తామంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. నర్సీపట్నం ఆర్‌డిఒ రమణ తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం స్వీకరించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో హోం మంత్రి వంగలపూడి అనిత తన క్యాంపు కార్యాలయం వద్ద అదనపు భూసేకరణ, తదితర సమస్యలపై చర్చించేందుకు అధికారులతో కలిసి పలువురు రైతులతో సమావేశం నిర్వహించారు. ఆర్‌డిఒ రమణ కూడా ఆ సమావేశానికి హాజరయ్యారు. ఆర్‌డిఒ రాక కోసం నిర్వాసితులు తహశీల్దార్ కార్యాలయం వద్ద దాదాపు మూడు గంటలు నిరీక్షించారు. అయినప్పటికీ ఆర్‌డిఒ రాకపోవడంతో నిర్వాసితులు, నాయకులు నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా హోం మంత్రి క్యాంపు కార్యాలయానికి బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో తోపులాట, వాగ్వాదం జరిగింది. దీంతో కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు అడ్డుకోవడంతో నిర్వాసితులు, నాయకులు రోడ్డుపై బైఠాయించారు. సిఐ కుమారస్వామి ఆందోళనకారులతో మాట్లాడారు. ఆర్‌డిఒ సమావేశంలో ఉన్నారని, సమావేశం ముగిసిన వెంటనే వస్తారని తెలియజేశారు. కొంత సమయం తర్వాత తహశీల్దార్ కార్యాలయానికి ఆర్‌డిఒ వివి రమణ, తహశీల్దార్ నరసింహమూర్తి వచ్చారు. ఆర్‌డిఒకు నాయకులతో కలిసి నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. ప్యాకేజీ, ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఆర్‌డిఒ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైసిపి నాయకులు శీరం నరసింహమూర్తి, వైస్ ఎంపిపి వీసం నానాజీ, సిపిఎం నాయకులు సత్యనారాయణ, నిర్వాసిత నాయకులు పాల్గొన్నారు.

చెన్నామర్రిమిట్ట వద్ద ఘోర ప్రమాదం

- ముగ్గురు మృతి, 12 మందికి గాయాలు
- మూడు కుటుంబాల్లో విషాదం

లారీ ఢీకొనడంతో నుజ్జు నుజైన టెంపో వాహనం

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్/ బి.కొత్తకోట (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్లు సమీపంలోని చెన్నామర్రిమిట్ట వద్ద శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. మరో 12 మందికి గాయాలయ్యాయి. వీరిలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని బెంగళూరుకు తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ముదివేడు పోలీసులు, బాధితుల కథనం మేరకు...కర్ణాటక రాష్ట్రం బాగేపల్లికు చెందిన మూడు కుటుంబాలకు చెందిన 14 మంది టెంపో ట్రావెలర్‌లో తిరుమలకు శనివారం రాత్రి బయలు దేరారు. సోమవారం వేకువ జామున తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలో కురబలకోట మండలం, అంగళ్లు దాటగానే చెన్నామర్రిమిట్ట వద్ద ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ టెంపోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రావణి (25), మేఘర్ష్ (17), చరణ్ (17) మరణించారు. బాధితులను మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ మంజునాథ, నరసింహారెడ్డి, రూప, ఆదర్శ పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరుకు తరలించారు. చనిపోయిన ముగ్గురిలో శ్రావణికి వివాహం కాగా, మేఘర్ష్, చరణ్ ఇటీవల పదో తరగతి పాసై ఇంటర్ (పియుసి)లో చేరారు.నర్సింహారెడ్డి కుటుంబంలో మేఘర్ష్, రామచంద్ర కుటుంబంలో శ్రావణి, శివప్ప కుటుంబంలో చరణ్ మరణించడంతో మూడు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ మేరకు ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

పోలవరం, వెలిగొండ పనుల జాప్యంపై
ఏజెన్సీలు, అధికారులకు నోటీసులు

- మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వెలిగొండ, పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ పనులు ఆలస్యంగా జరగడంపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలోని జలవనరులశాఖ కార్యాలయంలో మంత్రి సోమవారం సమీక్ష నిర్వహించారు. పనులు పొందిన కాంట్రాక్టర్లు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేయడం లేదని, వారికి వెంటనే నోటీసులివ్వాలని తెలిపారు. అధికారులకూ ఇవ్వాలని ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల్లో బెంచింగ్, లైనింగ్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. రెండో టన్నెల్‌లో ఉన్న బోరింగ్ మెషిన్ తొలగింపునకు కోర్టు కేసు అడ్డుగా ఉందని, మిషన్ విలువను నిర్ణయించేందుకు సాంకేతిక నిపుణుల కమిటీని నియమించామని తెలిపారు. ఫీడర్ కెనాల్, రిటైనింగ్‌వాల్ నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు రాగానే టెండర్లు పిలిచి పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. పోలవరం ఎడమ కాలువలో హైవే బ్రిడ్జి, పంపా అక్విడెక్ట, కృష్ణవరం సైఫన్ వంటి క్లిష్టతర పనులు వేగవంతం చేయాలని అధికారులకు నిర్దేశించారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ సలహాదారు ఎం వెంకటేశ్వరరావు, ఇఎన్‌సి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మెరిల్ నుంచి మైక్లిప్

హైదరాబాద్ : మెరిల్ లైఫ్ సైన్సెస్ దేశంలోని తొలిసారి ట్రాన్స్‌కాథెటర్ ఎడ్జ్-టు-ఎడ్జ్ రిపేర్ (టిఇఇఆర్) సిస్టమ్ మైక్లిప్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఇది హృద్రోగ చికిత్స పరిష్కారాలకు అత్యుత్తమంగా ఉఉపయోగపడుతుందని పేర్కొంది. ఇది దేశంలో కార్డియోవాస్క్యులర్ చికిత్సలో నూతన ఆవిష్కరణలను చాటుతుందని మెరిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ భట్ తెలిపారు. వ్యవస్థ తీవ్రమైన మిట్రల్ రెగర్జిటేషన్ (ఎంఆర్) ఉన్న రోగులకు కనీస ఇన్వాసివ్ చికిత్సను అందిస్తుందని తెలిపింది. ఇది ఒక గంటలోపు పూర్తవుతుందని.. 3-5 రోజుల్లో రోగులు ఇంటికి తిరిగి వెళ్లవచ్చన్నారు. ఈ ప్రక్రియ అధిక రక్తపోటు, మధుమేహం, గుండె వైఫల్యం వంటి సమస్యలతో బాధపడే వారికి శస్త్రచికిత్స రిస్క్‌ను తగ్గిస్తుందన్నారు.

ప్రపంచ వృద్ధికి భారత ఆర్థిక వ్యవస్థ కీలకం

ఆర్‌బిఐ రిపోర్ట్

న్యూఢిల్లీ : ప్రపంచ వృద్ధికి భారత ఆర్థిక వ్యవస్థ కీలక చోదక శక్తిగా నిలుస్తుందని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పేర్కొంది. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల దృఢత్వం, బలమైన మూలధన నిల్వలు, తక్కువ నిరర్థక ఆస్తులు, బలమైన ఆదాయాలతో బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉందని ఆర్‌బిఐ తన రిపోర్ట్‌లో పేర్కొంది. ఆర్థిక మార్కెట్లు అస్థిరంగానే ఉన్నాయి. ముఖ్యంగా ప్రధాన ప్రభుత్వ బాండ్ మార్కెట్లు, పెరుగుతున్న ప్రజా రుణ స్థాయిలు, పెరిగిన ఆస్తి విలువలు వంటి ప్రస్తుత దుర్బలత్వాలు సవాళ్లుగా నిలుస్తున్నాయని పేర్కొంది. కాగా.. బ్యాంకింగ్ రంగం ఇప్పటికీ కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోందని తెలిపింది. సైబర్ రిస్కులు, డిజిటల్ మోసాలు, ఆర్థిక స్థిరత్వ సమస్యలు ఆందోళనకరంగా ఉన్నాయని తెలిపింది. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి బ్యాంకులకు ఆర్‌బిఐ మార్గదర్శకాలను జారీ చేస్తోందని తెలిపింది.

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు, రైతు సంఘం నేతలు

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

- నూజివీడు సబ్ కలెక్టరేట్ వద్ద రైతు సంఘం నాయకుల ఆందోళన

ప్రజాశక్తి - నూజివీడు టౌన్ (ఏలూరు జిల్లా)

మొక్కజొన్న సీడ్ కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి మోసపోయిన రైతులకు న్యాయం చేయాలని, వారికి పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు జి.రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బాధితులు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో 28 మంది రైతులు 50 ఎకరాల మేర మొక్కజొన్న సాగు చేశారని చెప్పారు. మొక్కజొన్న కంపెనీ ప్రతినిధులు ఇచ్చిన హామీ మేరకు దిగుబడి రాకపోవడంతో రైతులు తీవ్ర నష్టాలపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆ మొక్కజొన్న కంపెనీపై చర్యలు చేపట్టి, నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ బచ్చు స్మరణ్‌రాజ్‌కు మీకోసం కార్యక్రమంలో అర్జీ దాఖలు చేశారు. దీనిపై సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ ప్రతినిధులతో చర్చించి పరిహారం ఇప్పించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎస్‌కె.రియాజ్, టి.చంటి, బొకినాల అనిల్, రాజులపాటి సురేష్, చిమ్మటి శ్రీను, తదితర రైతులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
డా॥ గోలి నాగశైన రావ్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 51/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము హైదరాబాద్ లో నివాసం ఉంటున్న **డా॥ గోలి నాగశైన రావ్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
డా॥ గోలి నాగశైన రావ్ యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు డా॥ గోలి నాగశైన రావ్ వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	డా॥ గోలి నాగశైన రావ్
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	ఇం.నెం. 2-2-647/276, శ్రీనివాస నగర్ కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-500013.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ మంచ విజయ మోహన్ రావ్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 53/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరు లో నివాసం ఉంటున్న **శ్రీ మంచ విజయ మోహన్ రావ్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ మంచ విజయ మోహన్ రావ్ యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్- 500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు శ్రీ మంచ విజయ మోహన్ రావ్ వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ మంచ విజయ మోహన్ రావ్
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	డి.నెం. 1-1474, ఎస్‌బిఐ కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ టి. సాంబశివ రావ్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 49/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరు లో నివాసం ఉంటున్న **టి. సాంబశివ రావ్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ టి. సాంబశివ రావ్ యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు శ్రీ టి. సాంబ శివ రావ్ వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ టి. సాంబశివ రావ్
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	డి.నెం. 8-389, 8వ వార్డు, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ జి. రామ సుబ్రమణ్యం యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 48/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము హైదరాబాద్ లో నివాసం ఉంటున్న **శ్రీ జి. రామ సుబ్రమణ్యం** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ జి. రామ సుబ్రమణ్యం యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు శ్రీ జి. రామ సుబ్రమణ్యం వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ జి. రామ సుబ్రమణ్యం
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	ఇం.నెం. 4-50/42/ఎ, జయభేరి ఎన్‌క్లేవ్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
డా॥ పులిపాటి శ్రీధర్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 50/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము హైదరాబాద్ లో నివాసం ఉంటున్న **డా॥ పులిపాటి శ్రీధర్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
డా॥ పులిపాటి శ్రీధర్ యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు డా॥ పులిపాటి శ్రీధర్ వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ పులిపాటి శ్రీధర్
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	నివాసం: ఫ్లాట్ నెం. 1, దేవ్ అపార్ట్‌మెంట్, 10-3-30ఎ, స్ట్రీట్ నెం. 11, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్, తెలంగాణ-500026.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ 2016 లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ మురుగుడు లక్ష్మీనారాయణ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు **M/s. మంగళగిరి టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కు ఇచ్చిన వ్యక్తిగత హామీ విషయమై ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోని సెక్షన్ 95 క్రింద దాఖలు చేసిన IBC, 2016-**CP (IB) No. 52/95/AMR/2023** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరు లో నివాసం ఉంటున్న **శ్రీ మురుగుడు లక్ష్మీనారాయణ** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **27.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ మురుగుడు లక్ష్మీనారాయణ యొక్క రుణదాతలను **21.07.2025 న** లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను, **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద దాఖలు చేయవలసిందిగా తీర్మాననిపుణులు కోరుతున్నారు.
రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా చేతితో లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

క్రసం.	వ్యక్తిగత హామీదారు శ్రీ మురుగుడు లక్ష్మీనారాయణ వివరాలు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	శ్రీ మురుగుడు లక్ష్మీనారాయణ
2.	వ్యక్తిగత హామీదారు చిరునామా	డి.నెం. 8-631, 8వ వార్డు, గోలి లింగయ్య స్ట్రీట్, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503.
3.	ఇన్సాల్వెన్సీ ప్రారంభ తేది	27.06.2025
4.	వ్యక్తిగత దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది:	23.12.2025
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	21.07.2025
	తీర్మాన నిపుణుల యొక్క వివరములు	
6.	తీర్మాన నిపుణుడిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుపుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాన నిపుణుడి యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807,బ్లాక్ -ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణుడితో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇమెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.mangalagari@gmail.com

గమనిక: తప్పుడు రుజువుతో లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
రిజల్యూషన్ ప్రొఫెషనల్
తేది: 01.07.2025 Regd. No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

సంపాదకీయం

నష్టాల మామిడి

ధాన్యం, మిర్చి, పొగాకు, అరటి, కోకో, పామాయిల్, కాఫీ, జీడి...తాజాగా మామిడి రైతులూ ఆ వరుసలో చేరిపోయారు. పండించిన మామిడి కాయలకు కనీస ధర లేక ఎక్కడ అమ్ముకోవాలో తెలీక ప్రభుత్వ భరోసా కరువై గగ్గోలు పెడుతున్నారు. కన్నబిడ్డల్లా తమ చేతులతో పెంచుకున్న తోటలను నరికేస్తున్న దైన్యం మామిడి రైతులది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇటువంటి విపత్కర దృశ్యాలు సాగు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. మామిడిని పండ్లల్లో రారాజుగా పిలుస్తారు. అటువంటి మామిడిని సాగు చేసిన రైతు పుట్టెడు కష్టాల్లో కూరుకుపోవడం ఘోర వైపరీత్యం. ఎప్పటి నుంచో చిత్తూరు ప్రాంతం మామిడి సాగుకు ప్రసిద్ధి. తోతాపురి రకం విస్తారంగా సాగవుతుంది. ఎరువులు, పురుగు మందులు, కోత, రవాణా అన్ని ఖర్చులూ కలిపి ఎకరాకు రైతు తక్కువలో తక్కువ పాతిక ముప్పై వేల ఖర్చు వస్తుంది. ఎకరాకు కనీస దిగుబడి పది టన్నులు. కాగా రైతుకు కిలో రూ.3 కూడా రావట్లేదు. చాలా వరకు ఒకటి రెండు రూపాయలకే కొంటున్నారు. ఇంతలా ధర పతనమైన పక్షంలో రైతుకు కన్నీరు తప్ప మరేం మిగులుతుంది? ఆ ఆక్రందనలో పుట్టిందే చెట్ల నరికివేత గోస!

రైతుల ఆందోళనల ఫలితంగా ప్రభుత్వం కిలోకు రూ.4 సబ్సిడీ ప్రకటించి మామిడి గుజ్జు ఫ్యాక్టరీలు రైతుల నుంచి కిలో ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయాలని, సర్కారు రాయితీ కలుపుకుంటే 12 అవుతుందని లెక్కలు చెప్పింది. సర్కార్ చెప్పిన ధరకు కొనే నాధుడు లేడు. తమ ధర తమదేనని ఫ్యాక్టరీలు మొరాయిస్తున్నాయి. తమ వద్ద గుజ్జు నిల్వలు పేరుకుపోయాయని పొగాకు కంపెనీలకుమల్లే వల్లె వేస్తున్నాయి. ఫ్యాక్టరీల వద్దకు రైతులు తీసుకొచ్చిన లోడ్‌లను రోజుల పర్యంతం అన్‌లోడ్ చేయకుండా నిలిపేస్తున్నాయి. లేదంటే తిప్పి పంపుతున్నాయి. కోసిన కాయలు చెడిపోతుండటంతో రైతుల ఆందోళన అధికమవుతోంది. మరోవైపు మండీలలోనూ ధర తక్కువగా ఉంది. గుజ్జు ఫ్యాక్టరీలకు తోలితే ప్రభుత్వ సబ్సిడీ అయినా వస్తుందని రైతులు అనివార్యంగా ఫ్యాక్టరీలను ఆశ్రయిస్తుండగా ఈ అవకాశాన్ని అవి తమ దోపిడీకి ఉపయోగపెట్టుకుంటున్నాయి. పల్ప్ పరిశ్రమలు మద్దతు ధర అమలు చేయకపోయినా, రైతులను ఇష్టారీతిన దోచుకుంటున్నా ప్రభుత్వానిది చోద్యమే. చిత్తూరు జిల్లాలో అతిపెద్ద జ్యూస్ ఫ్యాక్టరీ అధికార టిడిపికి చెందిన ముఖ్య నాయకుడిదేనన్నది బహిరంగ రహస్యం. ఆ ఫ్యాక్టరీ చేత కనీస మద్దతు ధర అమలు చేయిస్తే తతిమ్మా సంస్థలూ సర్దుకుంటాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాకాలో మామిడి రైతులు నష్టాలపాలవుతున్నా ప్రభుత్వం పల్ప్ సంస్థలపై చర్యలకు సిద్ధం కావడంలేదు.

రాష్ట్రంలో మామిడి పంట 12 లక్షల ఎకరాల్లో సాగవుతోంది. తోతాపురి సాగు ఎక్కువ కాగా చిత్తూరులోనే గరిష్టంగా ఆ రకం సాగవుతోంది. ఈ విషయం ప్రభుత్వానికి తెలియనిది కాదు. సీజన్‌లో ధరలు తగ్గకుండా రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం ప్రభుత్వ బాధ్యత. ఎప్పటికో కూసింత సబ్సిడీ ఇస్తామని, కనీస ధర ప్రకటించి, దాని అమలును పట్టించుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యం. మామిడి గుజ్జు దేశీయ వినియోగంతో పాటు విదేశాలకూ ఎగుమతవుతుంది. ఆ విధంగా ఫ్యాక్టరీలు లాభాలు పోగేసుకుంటాయి. రైతుల దగ్గరకొచ్చేసరికి ధర తగ్గిస్తున్నాయి. రాష్ట్రంలో టెక్నాలజీతో వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామంటూ టిడిపి కూటమి ప్రభుత్వం 'విజన్ 2047'ను ఆవిష్కరించింది. ధాన్యం వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆదాయం వచ్చే తోటలు పెంచమంటోంది. గ్రోత్ ఇంజన్ పంటలుగా పేర్కొన్న పామాయిల్, కోకో వంటి పంటలకు ధర కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు. ఐ.టి, ఎ.ఐ, విజిలెన్స్ ఏమయ్యాయో తెలీదు. మామిడి రైతుకు తాను ప్రకటించిన కనీస ధర కిలో రూ.12 దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేకపోతే మామిడి రైతుల ఆత్మహత్యలనూ రాష్ట్రం చూడాల్సి వస్తుంది. పొగాకు, పసుపు, మిర్చికి మల్లే మామిడికీ బోర్డు నెలకొల్పి రైతులను ఆదుకోవాలన్న డిమాండ్ సహేతుకమైనది. దానిపై ప్రభుత్వం ఆలోచించాలి.

మంచి మాట

నేడు కొరటాల వర్ధంతి



భూస్వామ్య కుటుంబంలో పుట్టి విద్యార్థి దశలోనే ఉద్యమాలు నడిపిన నేత కొరటాల సత్యనారాయణ. గుంటూరు జిల్లాలో రైతాంగ ఉద్యమ నాయకులుగా పేద రైతుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. నాగార్జున సాగర్ నిర్మాణానికై అనేక పోరాటాలు చేశారు. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో గణనీయమైన కృషి చేశారు. చేనేత కార్మికుల సమస్యలపై ఆయన చేసిన కృషి నిరుపమానమైనది. సమస్యలను అధ్యయనం చేయడంలో ఆయన శైలి ప్రత్యేకమైనది. ఎంతోమంది యువ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దారు.

జననం: 24.9.1923
మరణం: 1.7.2006

ఎమర్జెన్సీతో తలపడిన ఒక తరం యువ కార్యకర్తలు

సందర్భం

ప్రకాశ్ కరత్

శ్రీమతి ఇందిరా గాంధీ 1975లో ప్రకటించిన ఎమర్జెన్సీ...ప్రజాస్వామ్య పరిరక్షణకు కీలకమైన పోరాట సందర్భంగా, రాజ్యాంగ హక్కుల బోలుతనాన్ని వెల్లడించేదిగా, నిరంకుశ అధికారం తలెత్తడానికి దారితీసిన పరిస్థితిగా ముందుకు వచ్చింది. ఎమర్జెన్సీ ప్రకటనను, దేశ ప్రజానీకం మీద నిరంకుశ పరిపాలన శాశ్వతంగా రుద్దడానికి చేపట్టిన దుర్మార్గపు చర్యగా సి.పి.ఐ (యం) నాయకత్వం తొలుత భావించింది. సుదీర్ఘ కాలంపాటు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పాతర వేసే అవకాశం ఉన్నదని అంచనా వ్యక్తం చేసింది. అయితే కొద్ది వారాలలోనే ఇది ప్రతిపక్ష రాజకీయ పక్షాలను చెదరగొట్టడానికి శ్రీమతి గాంధీ చేపట్టిన తెలివిమాలిన చర్యగా స్పష్టమయ్యింది.

1971లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 'గరీబీ హటావో' నినాదంతో శ్రీమతి గాంధీ అధికారాన్ని గెలుచుకున్నారు. అయితే ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను శ్రీమతి గాంధీ ప్రభుత్వం నెరవేర్చని ఫలితంగా ప్రజలలో పెద్ద ఎత్తున అసంతృప్తి గూడుకట్టుకున్నది. 1974లో రైల్వే కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె, బీహార్‌లో జయప్రకాష్ నారాయణ మొదలు పెట్టిన 'సంపూర్ణ విప్లవం' ఉద్యమం–ఈ రెండూ నాడు ప్రజలలో నెలకొన్న అసంతృప్తికి తార్కాణాలు. శ్రీమతి ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లనేరదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ఈ అసాధారణమైన అప్రజాస్వామిక చర్యకు శ్రీమతి గాంధీ పూనుకున్నారు. చిల్లర రాజకీయ ప్రయోజనం కోసం చేపట్టిన ఈ చర్యను ప్రజాస్వామిక పరిరక్షణ కోసం ప్రజానీకాన్ని పెద్ద ఎత్తున కదిలించడం ద్వారా వమ్ము చెయ్యవచ్చు.

దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించే నాటికి నేను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) జాతీయ కార్యదర్శిగా, సిపిఐ(యం) కార్యకర్తగా పని చేస్తూ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జె.ఎన్.యు)లో డాక్టరేట్ పరిశోధక విద్యార్థిగా ఉన్నాను. అప్పటికి ఎస్‌ఎఫ్‌ఐ స్థాపించి (1970) ఐదేళ్లు అయింది. కానీ విద్యార్థుల హక్కుల పరిరక్షణలో, ఇందిరా గాంధీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించడంలో సమరశీల సంఘంగా పేరు తెచ్చుకున్నది. ఈ కారణంగానే ఎమర్జెన్సీలో ఎస్‌ఎఫ్‌ఐ మీద దాడులు జరిగాయి. ఎస్‌ఎఫ్‌ఐకి చెందిన తొమ్మిది మంది కీలక ఆఫీస్ బేరర్లను, నాయకులను అరెస్టు చేసి అంతర్గత భద్రతా చట్టం (మీసా) కింద జైల్లో కుక్కారు. తదనంతరం మరో 60 మందిని మీసా చట్టం కింద జైలు పాల్జేశారు. దేశవ్యాప్తంగా వందల మంది విద్యార్థి నాయకులను, క్రియాశీల కార్యకర్తలను మరో నిర్బంధ చట్టం డిఐఆర్ కింద అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఈ నేపథ్యంలో అరెస్టుకి చిక్కకుండా అజ్ఞాతంలో ఉండి పని చేయమని పార్టీ నన్ను ఆదేశించింది. విద్యార్థి సంఘం జాతీయ స్థాయిలో కనీస కార్యకలాపాలు నిర్వహించేలా చూడమని నాకు బాధ్యత అప్పచెప్పింది.

ఎన్నికలలో ఓడిన ఇందిరా గాంధీ జె.ఎన్.యు ఛాన్సలర్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ...ఆమె సమక్షంలో తీర్మానాన్ని చదువుతున్న అప్పటి ఎస్.ఎఫ్.ఐ-జె.ఎన్.యు నాయకుడు సీతారాం ఏచూరి.

యాభై ఏళ్ల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే మన దేశ ప్రజాస్వామిక వ్యవస్థ మీద తొలిసారిగా జరిగిన దాడిగా 'ఎమర్జెన్సీ' అందరి మదిలో నిలిచిపోతుంది. అయితే ఇది హఠాత్ పరిణామంగా భావించరాదు. 1950ల నుంచే ప్రజల ప్రజాస్వామిక హక్కుల మీద, పౌరహక్కుల మీద క్రమేణా పెరుగుతూ వచ్చిన దాడులకు కొనసాగింపుగా జరిగిన పెను దాడిగా మనం గుర్తించాలి. అలాగే ఇవాళ దేశంలో నెలకొన్న పరిస్థితులను ఎమర్జెన్సీ కాలంతో సాపత్యం పెట్టి చూడడం కూడా పొరబాటు. గత పదకొండేళ్లుగా మోడీ హయాంలో సాగుతున్న పాలనను 'అప్రకటిత ఎమర్జెన్సీ'గా పేర్కొనడం కూడా సరైన అవగాహన కాజాలదు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం మీద, రాజ్యాంగ సూత్రాల మీద జరుగుతున్నది సంస్థాగతంగా నిరంకుశత్వాన్ని నెలకొల్పుతున్న దొంగ దాడి. ఇవాళ దేశం యావత్తు చవిచూస్తున్న అపరిమిత నిరంకుశ పోకడలతో పోల్చి చూస్తే ఎమర్జెన్సీ తేలిపోతుంది.

ఢిల్లీలో అధికారగణం జె.ఎన్.యు విద్యార్థుల మీద, విద్యార్థి సంఘం మీదా దాడులు ముమ్మరం చేసింది. జులై 7వ తేదీన వందలాది మంది పోలీసుల విశ్వవిద్యాలయ హాస్టళ్లను చుట్టుముట్టి ఇంటరాగేషన్ పేరిట అనేక మందిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అందులో పది మందిని అదుపులోకి తీసుకుని మిగిలిన వారిని విడిచిపెట్టారు. ఎస్.ఎఫ్.ఐ నాయకత్వంలో జె.ఎన్.యు విద్యార్థులు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమాన్ని నిర్వహించసాగారు. పోలీసులు విద్యార్థి సంఘం అధ్యక్షుడు డి.పి. త్రిపాఠీని అరెస్టు చేయ్యడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. కర్కోటక పోలీసుగా పేరొందిన డి.ఐ.జి పి.యస్ భిందర్ పోలీసు యూనిఫారం లేకుండా హాస్టల్లోకి ప్రవేశించి ఎస్.ఎఫ్.ఐ కార్యకర్త ఒకరిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. అయితే డి.పి త్రిపాఠీ అనుకుని ప్రబీర్ పుర్కాయస్థను ఎత్తుకెళ్లారు. జరిగిన పొరపాటును సరిదిద్దుకోవడానికి బదులుగా పోలీసులు ప్రబీర్ మీద అక్రమ అభియోగాలు మోపి మీసా కింద అరెస్టు చేసి ఎమర్జెన్సీ ముగిసేంతవరకూ జైల్లో పెట్టారు. విశ్వవిద్యాలయ అధికారులు విద్యార్థి నాయకుడిని బహిష్కరించిన నేపథ్యంలో జె.ఎన్.యు విద్యార్థులు మూడు రోజుల పాటు సమ్మె చేశారు.

వివిధ భావజాలాలతో పలు విద్యార్థి సంఘాలలో పని చేస్తున్న విద్యార్థులందరూ దేశవ్యాప్తంగా ఐక్యమై నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అజ్ఞాత జీవితం గడుపుతున్నప్పటికీ నేను విద్యార్థి సంఘం కార్యకలాపాలు నడిచేలా చూడడానికి వివిధ రాష్ట్రాలు తిరిగాను. కొన్ని చోట్ల అజ్ఞాత సమావేశాలు నిర్వహించాను. నాడు తమిళనాడు ముఖ్యమంత్రిగా డి.ఎం.కె పార్టీకి చెందిన కరుణానిధి ఉండడం, ఆయన ఎమర్జెన్సీని బహిరంగంగానే వ్యతిరేకించడంతో ఎమర్జెన్సీ వ్యతిరేక శక్తులు సమావేశాలు నిర్వహించుకోవడానికి చెన్నై సురక్షిత స్థావరంగా మారింది. ఇది పసిగట్టిన ఇందిర ప్రభుత్వం 1976 జనవరిలో కరుణానిధి ప్రభుత్వాన్ని అక్రమంగా రద్దు చెయ్యడంతో ఆ గూడు కాస్తా చెదిరిపోయింది.

21 నెలల్లో ఎమర్జెన్సీ ముగిసిపోయింది. ఈ కాలంలో నా వ్యక్తిగత జీవితం కూడా అనేక మలుపులు తిరిగింది. సిపిఐ(యం)లో పనిచేస్తున్న తోటి కార్యకర్త బృందాతో నా వివాహం జరిగింది. మేం ఇద్దరం పాక్షికంగా అజ్ఞాత జీవితం గడుపుతున్నందున మా వివాహం ఒక కామ్రేడ్ నివాసంలో గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోయింది. బృందా 'రీటా' అనే మారు పేరుతో, నేను 'సుధీర్' అనే మారు పేరుతో అజ్ఞాత జీవితం గడిపాం. జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటుండగా...నన్ను పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పించిన మా అమ్మ కూడా ఈ కాలంలోనే మరణించి నాకు తీరని విషాదాన్ని మిగిల్చింది. నేను అజ్ఞాత జీవితం గడుపుతున్న మూలాన కొద్దికాలం అమ్మకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే బృందాతో వివాహమయ్యాక అమ్మను తీసుకొచ్చి మాతోనే ఒక చిన్న అవుట్‌హౌస్‌లో అట్టేపెట్టుకున్నాం. నాలుగు నెలలు తిరగకుండానే 54 ఏళ్ల వయసులో అమ్మ చనిపోయింది.

ఒక తరం పార్టీ కార్యకర్తలకు అప్పుడే మొదలైన ఉద్యమ జీవితంలో ఎమర్జెన్సీ అనేక అనుభవాలను మిగిల్చింది. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామిక హక్కులలో బోలుతనం ఏమిటో అర్థమయ్యేలా చేసింది. ప్రజాస్వామ్య హక్కుల పట్ల బేఫర్వాగా ఉండకూడదని తెలియజెప్పింది. అలాగే ప్రజల మధ్య ఉండి పనిచేయడం, ముఖ్యంగా విద్యార్థులతో కలిసి పని చెయ్యడం ద్వారా శ్రమకోర్చి సాధించుకున్న హక్కులను చేజారనీకుండా పరిరక్షించుకునేది అంతిమంగా ఆ ప్రజలే అన్న సత్యం బోధపడింది.

ఎమర్జెన్సీ కాలంలో చురుగ్గా పని చేసి తీవ్ర నిర్బంధాలను ఎదుర్కొన్న ఎస్.ఎఫ్.ఐ నాయకులు, కార్యకర్తలు తదనంతర కాలంలో సిపిఐ(యం) అగ్ర నాయకులుగా ఎదిగారు. మాణిక్ సర్కార్, కొడియేరి బాలకృష్ణన్, సీతారాం ఏచూరి, యం.ఎ.బేబి వంటి వారు ఈ కోవకు చెందినవారే. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి, యువజన ఉద్యమాలకు నాయకత్వం వహించిన అనేక మంది వారి, వారి రాష్ట్రాలలో వివిధ రాజకీయ పార్టీలలో అగ్ర నాయకులుగా ఎదిగారు.

యాభై ఏళ్ల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే మన దేశ ప్రజాస్వామిక వ్యవస్థ మీద తొలిసారిగా జరిగిన దాడిగా 'ఎమర్జెన్సీ' అందరి మదిలో నిలిచిపోతుంది. అయితే ఇది హఠాత్ పరిణామంగా భావించరాదు. 1950ల నుంచే ప్రజల ప్రజాస్వామిక హక్కుల మీద, పౌరహక్కుల మీద క్రమేణా పెరుగుతూ వచ్చిన దాడులకు కొనసాగింపుగా జరిగిన పెను దాడిగా మనం గుర్తించాలి.

అలాగే ఇవాళ దేశంలో నెలకొన్న పరిస్థితులను ఎమర్జెన్సీ కాలంతో సాపత్యం పెట్టి చూడడం కూడా పొరబాటు. గత పదకొండేళ్లుగా మోడీ హయాంలో సాగుతున్న పాలనను 'అప్రకటిత ఎమర్జెన్సీ'గా పేర్కొనడం కూడా సరైన అవగాహన కాజాలదు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం మీద, రాజ్యాంగ సూత్రాల మీద జరుగుతున్నది సంస్థాగతంగా నిరంకుశత్వాన్ని నెలకొల్పుతున్న దొంగ దాడి. ఇవాళ దేశం యావత్తు చవిచూస్తున్న అపరిమిత నిరంకుశ పోకడలతో పోల్చి చూస్తే ఎమర్జెన్సీ తేలిపోతుంది.

/ వ్యాసకర్త సిపిఐ(ఎం) పూర్వ ప్రధాన కార్యదర్శి /

విద్యార్థుల హక్కుల పరిరక్షణలో, ఇందిరా గాంధీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించడంలో ఎస్.ఎఫ్.ఐ సమరశీల సంఘంగా పేరు తెచ్చుకున్నది. ఈ కారణంగానే ఎమర్జెన్సీలో దీనిపై దాడులు జరిగాయి. ఎస్.ఎఫ్.ఐ కి చెందిన తొమ్మిది మంది కీలక ఆఫీస్ బేరర్లను, నాయకులను అరెస్టు చేసి అంతర్గత భద్రతా చట్టం (మీసా) కింద జైల్లో కుక్కారు. తదనంతరం మరో 60 మందిని మీసా చట్టం కింద జైలు పాల్జేశారు. దేశవ్యాప్తంగా వందల మంది విద్యార్థి నాయకులను, క్రియాశీల కార్యకర్తలను మరో నిర్బంధ చట్టం డి.ఐ.ఆర్ కింద అరెస్టు చేసి జైల్లో పెట్టారు.

అభిప్రాయం

భారత కార్మికోద్యమ చరిత్రలో ఎ.ఐ.ఐ.ఇ.ఎ

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ), ఇన్సూరెన్స్ రంగంలోని ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న మెజారిటీ ట్రేడ్ యూనియన్, జులై1 నుండి ప్లాటినం జూబ్లీ వసంతంలోకి అడుగిడుతున్నది. సంఖ్య పరంగా చిన్నదే అయినప్పటికీ అత్యంత ప్రభావంతమైన ప్రయాణాన్ని ఎఐఐఇఎ సాగించింది. ఎల్ఐసి ఆవిర్భావానికన్నా ముందు అనగా 1951 జులై 1న పురుడు పోసుకొని ఎల్ఐసి ఉద్యోగుల భవిష్యత్తును సహచర రంగాలన్నింటికన్నా మిన్నగా, సుస్థిరంగా నిర్మించిందని చెప్పడంలో సందేహం లేదు.

ఎల్ఐసి ఆవిర్భావంతోపాటు దేశవ్యాప్తంగా అది పటిష్టంగా తయారవ్వాలని, భారత ఆర్థిక వ్యవస్థకు ఒక చోదక శక్తిలా ఏర్పడాలని నిరంతరం ఉద్యోగులను తర్ఫీదునిస్తూ వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా ఇన్సూరెన్స్ అంటే ఎల్ఐసి అనే పేరు సంపాదించడంలో, మోస్ట్ ట్రస్టెడ్ బ్రాండ్‌గా అవతరించడంలో, ఇప్పటికి కూడా 70 శాతానికి పైగా ప్రజలు ఎల్ఐసి ని మాత్రమే ఆదరించేలా చేయడంలో ఒక కార్మిక సంఘంగా ఎఐఐఇఎ ఎంతో కృషి చేసింది.

ఎల్ఐసి ని ప్రభుత్వ రంగంలో కొనసాగించడానికి ఎఐఐఇఎ ఎంతగానో కృషి చేసింది. 1985లో ఎల్ఐసి ఆఫ్ ఇండియాను ఐదు ముక్కలుగా విడగొట్టాలని రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలోని నాటి ప్రభుత్వం ప్రతిపాదించింది. ఎల్ఐసి ని ఐదు ముక్కలు చేస్తే జరిగే నష్టాలను రాజీవ్ గాంధీకి పూసగుచ్చినట్లు వివరించి, సదరు ప్రతిపాదనను విరమించుకునేలా చేశారు సిపిఎం రాజ్యసభ ఎంపీ, ఎఐఐఇఎ పూర్వ నాయకులు కామ్రేడ్ సునిల్ మైత్ర. భారత ఇన్సూరెన్స్ రంగాన్ని అధ్యయనం చేయాలని 1993లో నాటి కేంద్ర ప్రభుత్వం వేసిన ఆర్‌బిఐ మాజీ గవర్నర్ ఆర్.ఎన్.మల్హోత్రా నేతృత్వంలోని కమిటీ స్థూలంగా ఇన్సూరెన్స్ రంగ ప్రైవేటీకరణను ప్రతిపాదించింది. ఒక దశాబ్దం పాటు ఈ కమిటీ నిర్ణయాలు ఏమాత్రం అమలు జరగకుండా వివిధ కార్యక్రమాల ద్వారా ఎఐఐఇఎ అడ్డుకున్నది.

గత సంవత్సరం ఎఐఐఇఎ నిరంతర కృషి వల్ల ఇన్సూరెన్స్ ప్రీమియంపై జిఎస్‌టి ని తగ్గించాలని పార్లమెంటులో పెద్ద చర్చ జరిగింది. ముఖ్యంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్వయంగా ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాయాల్సి వచ్చింది. పాలసీదారులకు మేలు జరిగే ఇలాంటి కార్యక్రమాన్ని ఒక కార్మిక సంఘం రెండు దశాబ్దాల నుండి నిర్విరామంగా భుజానికెత్తుకోవడం ఆదర్శవంతమైన పని.

అటల్ బిహారీ వాజ్‌పేయి ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం ద్వారా 1999లో ఐఆర్‌డిఎఐ బిల్ పాసయిన తర్వాత ఇన్సూరెన్స్ రంగంలోకి ప్రైవేట్ కంపెనీల ఆగమనం మొదలైంది. ఇక చేసేదేమీ లేదు కదాని నిమ్మకుండిపోకుండా, ప్రైవేట్ కంపెనీల ఆగడాలు వాటి వల్ల ప్రజలకు జరిగే నష్టాలను వివరించడానికి కళారూపాల ద్వారా కళాజాతాలు నిర్వహించి దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ ప్రాధాన్యతను అది ప్రజలకు దేశానికి ఉపయోగపడే వాస్తవాలను వివరించి మంచి ప్రచారాన్ని ఎఐఐఇఎ చేపట్టింది. 2004లో ఏర్పడిన యుపిఎ1 ప్రభుత్వంలో వామపక్ష పార్టీలు భాగస్వాములుగా ఉండడంతో 2004 నుండి 2014 వరకు ఇన్సూరెన్స్ రంగంలో ఎఫ్‌డిఐ పెంపు ప్రతిపాదన లేకుండా ఉండేందుకు కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ ద్వారా కృషి చేసింది. మళ్ళీ 2015లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇన్సూరెన్స్ రంగంలో ఎఫ్‌డిఐ 26 నుండి 49 శాతానికి, ఆ తదనంతర కాలంలో 49 నుండి 74 శాతానికి పెంచింది. ఇప్పుడు 100 శాతం పెంచాలని కేంద్రం ఆలోచిస్తోంది. ఇలా పెంచిన ప్రతి సందర్భంలోనూ ఎఐఐఇఎ దేశవ్యాప్తంగా సమ్మె చేసింది. 2021 బడ్జెట్‌లో ఎల్ఐసి నుండి 3.5 శాతం వాటాల ఉపసంహరణ చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ సమ్మెకు దిగింది. ఇప్పుడు మళ్ళీ మరిన్ని వాటాల ఉపసంహరణకు, ఇన్సూరెన్స్ చట్టాల సవరణకు కేంద్రం చకచకా పావులు కదుపుతుంటే భవిష్యత్తు తరాల ముందు దోషిగా నిలబడకూడదని అలాంటి నిర్ణయాలను సవాలు చేయడానికి పోరాటాలతో సిద్ధమవుతోంది.

దేశవ్యాప్తంగా గత నాలుగు దశాబ్దాల నుండి జరుగుతున్న అఖిల భారత సాధారణ సమ్మెలలో ఏనాడూ వెనకాడకుండా భాగస్వామిగా నిలబడింది. కేవలం ఇన్సూరెన్స్ ఉద్యోగుల భవితవ్యానికి మాత్రమే పరిమితం కాలేదు. విశాల కార్మిక కర్షక ప్రయోజనాలకు తమ వంతు కర్తవ్యంగా గొంతెత్తేందుకు నికరంగా నిలబడింది. ఇప్పుడున్న పరిస్థితులు మరింత గడ్డుగా మారాయి. వీటిని ధీటుగా ఎదుర్కోవాలంటే విశాల పరస్పర సంఘీభావం ఎంతో అవసరం. దాన్ని సాధించి ముందుకు నడవగలదన్న ఆశాభావం వ్యక్తం చేస్తూ ఎఐఐఇఎ కి ప్లాటినం జూబ్లీ సంవత్సర శుభాకాంక్షలు.

- జి. తిరుపతయ్య

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

వైద్యం ప్రభుత్వ కర్తవ్యం

సందర్భం

డా॥ కొల్లా రాజమోహన్

ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేసి వ్యాధుల నివారణకు, ప్రాథమిక చికిత్సకు, అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలి. ఆరోగ్య విద్యపై దృష్టి సారించాలి. ప్రాథమిక స్థాయిలో జోక్యం చేసుకున్న చోట మెరుగైన ఆరోగ్య ఫలితాలు లభించటం నేను క్యూబాలోనూ, చైనాలోనూ స్వయంగా చూశాను. వైద్యం అనేది కేవలం లాభాన్ని ఆర్జించే మార్గం కాకుండా మానవతా దృక్పథంతో కూడిన సేవగా మారినప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాణ్యమైన ఆరోగ్య వ్యవస్థను సాధించటం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. మొత్తం సమాజం యొక్క ఉమ్మడి కృషి వలననే సాధ్యం అవుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి మనందరం పూనుకోవాలని 'డాక్టర్స్ డే' గుర్తు చేస్తున్నది.

'డాక్టర్స్ డే' అనేది వైద్యులు సమాజంపై చూపే కీలక ప్రభావాన్ని గుర్తు చేస్తుంది. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడానికి, వారు చేసే త్యాగాలను గుర్తించడానికి, గౌరవించటానికి, వారి నుండి స్ఫూర్తి పొందటానికి ప్రపంచమంతటా 'డాక్టర్స్ డే' జరుపుకుంటున్నారు. వైద్య శాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో, ప్రజారోగ్యాన్ని కాపాడటంలో వైద్యులు పోషించే కీలక పాత్రను ఈ వేడుక గుర్తు చేస్తుంది.

భారతదేశం అంతటా ప్రఖ్యాత వైద్యుడు, పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న డా॥ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినం, వర్ధంతిని పురస్కరించుకుని జులై 1న డాక్టర్స్ డే జరుపుకుంటున్నారు. డాక్టర్ రాయ్ మహాత్మా గాంధీ వ్యక్తిగత వైద్యుడు కూడా. అమెరికాలో శస్త్రచికిత్సలో జనరల్ అనస్థీషియాను మొదటిసారి ఉపయోగించిన క్రాఫోర్డ్ డబ్ల్యూ.లాం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 30న డాక్టర్స్ డే జరుపుకుంటారు. కువైట్‌లో, దీనిని మార్చి 3న జరుపుకుంటారు. నేపాల్‌లో, దీనిని మార్చి 4న జరుపుకుంటారు. బ్రెజిల్ అక్టోబర్ 18న ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటుంది. కెనడా మే 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. క్యూబాలో కార్లోస్ జువాన్ ఫిన్లే పుట్టిన రోజైన డిసెంబర్ 3న డాక్టర్స్ డే జరుపుకుంటారు. వైద్యానికి ఫిన్లే చేసిన అద్భుతమైన కృషికి గుర్తింపుగా, క్యూబా ప్రభుత్వం ఆయన పుట్టినరోజున జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటుంది.

కోవిడ్19 మహమ్మారి సమయంలో వైద్యులు, అసాధారణ ధైర్యానికి, నిస్వార్థతకు నిదర్శనంగా నిలిచారు. వారు రోగులకు చికిత్స చేయడానికి తమ ప్రాణాలను ఫణంగా పెట్టారు. తరచుగా ఎక్కువ గంటలు పని చేస్తూ, ఎక్కువ కాలం తమ కుటుంబాలకు దూరంగా ఉన్నారు.

అందరికీ వైద్యం

1917వ సంవత్సరంలో సోవియట్ యూనియన్‌లో ప్రజలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలనే బృహత్ సంకల్పంతో ప్రపంచంలో మొట్టమొదటిసారి అమలుపరిచారు. ప్రపంచ ప్రజలకు ఒక గొప్ప మోడల్ అయింది. డాక్టర్‌కి రోగికి మధ్య డబ్బు ప్రస్తావనే లేదు. అటువంటి సమాజం కోసం ప్రపంచ ప్రజలందరూ కలలు కన్నారు. కొన్ని దేశాలలో సాధించారు. కెనడాలో థొరాసిక్ సర్జన్ డాక్టర్ నార్మన్ బెతూన్ స్పెయిన్ రిపబ్లిక్‌ను రక్షించడానికి ఇంటర్నేషనల్ బ్రిగేడ్‌లో చేరి అంతర్యుద్ధంలో పాల్గొని యుద్ధభూమిలో క్షతగాత్రులకు రక్తాన్ని ఎక్కించే ప్రక్రియతో ప్రాణాలను కాపాడాడు. జపాన్ వ్యతిరేక పోరాటంలో చైనా ప్రజలకు అండగా యుద్ధ భూమిలో వేల ఆపరేషన్లు చేశాడు. "సెప్సిస్" వచ్చినా మందులను పొదుపు చేయాలని తను యాంటీబయాటిక్స్ వాడనందున మరణించాడు. డాక్టర్ కోట్నీస్ జపాన్ వ్యతిరేక పోరాటంలో చైనా ప్రజలకు అండగా భారత కాంగ్రెస్ పార్టీ పంపిన మెడికల్ టీమ్‌లో చైనా వెళ్ళి పోరాట యోధులకు చికిత్స చేశాడు. ఎపిలెప్సీతో చైనా లోనే 1942లో మరణించాడు.

డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి నెల్లూరులో ప్రజా వైద్యశాలను ప్రారంభించి సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందించారు. గ్రామీణ యువకులకు ప్రాథమిక వైద్య శిక్షణ ఇచ్చి గ్రామీణ వైద్యులను తయారు చేశారు. క్యూబాలో చేగువేరా నాయకత్వంలో వైద్యం అందరికీ అందుబాటులోకి వచ్చింది. వైద్యం ఒక సేవగా ఎలా ఉండాలనటానికి ప్రయత్నం చేసి చూపించిన మహానుభావులలో వారు కొందరు. దురదృష్టవశాత్తు నేడు వైద్యం ప్రజల ఆరోగ్య హక్కుగా కాకుండా లాభాపేక్షతో కూడిన వ్యాపారంగా మారిపోయింది.

వైద్యం వ్యాపారంగా మారటం అంటే ఆరోగ్య సంరక్షణలో, వైద్య రంగంలో మార్కెట్ సూత్రాలను అన్వయించి పెట్టుబడి పెట్టడం, లాభాలను సంపాదించడం అనే సూత్రాన్ని అమలు పరచటమే. కార్పొరేటు వైద్యం, కార్పొరేట్ హాస్పిటళ్ళు, ఫార్మా రంగంలో ప్రైవేటు కంపెనీలు ప్రభుత్వ సంస్థల స్థానంలో ప్రవేశించిన తర్వాత ఆర్థిక లాభాలకే ప్రాధాన్యత పెరిగింది. అమెరికా జర్మనీలలో అందుబాటులో ఉన్నటువంటి అత్యంత ఆధునిక వైద్య పరికరాలన్నీ భారతదేశంలో లభిస్తున్నాయి. రోగ నిర్ధారణ పరీక్షలకు వైద్య చికిత్సలో వాడే అత్యంత ఆధునిక వైద్య పరికరాలు అమెరికా, జపాన్ జర్మనీల నుంచి దిగుమతి చేసుకోవాల్సిందే. కొనగలిగిన శక్తి అటు కార్పొరేట్ హాస్పిటళ్లకి లేదా ప్రభుత్వానికి ఉంటుంది. ప్రభుత్వం క్రమేపి వైద్య రంగానికి బడ్జెట్లో కేటాయింపులు తగ్గించుకుంటూ వస్తున్నది. వైద్య రంగంలో ప్రైవేట్ సంస్థలు తమ పెట్టుబడులను పెంచుకుంటూ పోతున్నాయి. గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ ఆస్పత్రులలో కూడా ప్రత్యక్షంగా విదేశీ పెట్టుబడులు ప్రవేశించాయి. ఈ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పెట్టిన ఆస్పత్రులు మెల్లిగా చిన్న పట్టణాలకు ప్రత్యేక స్పెషలిస్టులను పంపించటం మొదలుపెట్టాయి. చిన్న ఆస్పత్రుల పతనం ప్రారంభమైంది.

సామాన్య ప్రజలకు కూడా అత్యంత ఆధునిక వైద్యం అందుతుంది. కానీ సామాన్య ప్రజలు కార్పొరేట్ బిల్లులు భరించే స్థితిలో లేకపోవటమే విషాదం. వైద్య వృత్తిలో నైతిక విలువలకు స్థానం లేకుండా పోయింది. లాభాపేక్ష ఒకటే ధ్యేయంగా వైద్య వృత్తి కొనసాగుతుంది. పెరిగిన మందుల ధరలు, పెరిగిన వైద్య పరీక్షల ఖర్చు, పెరిగిన హాస్పిటల్ ఫీజులు పేద–మధ్యతరగతి ప్రజలు ఖర్చు పెట్టలేక పోతున్నారు. నాణ్యమైన వైద్య సేవలు కేవలం ధనికులకు మాత్రమే అందుబాటులోకి వస్తున్నాయి. వైద్యం వ్యాపారం కావడం వలన సమాజంలోని బలహీన వర్గాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది. తక్కువ ఆదాయ వర్గాలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు వైద్య ఖర్చులను భరించలేక అప్పులలో కూరుకు పోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరీ వెనుకబడిన ప్రాంతాలలో వైద్య సదుపాయాలు తక్కువగా ఉండటం, వైద్యుల కొరత వల్ల వారికి వైద్యం అసలు అందుబాటులో లేనే లేదు. ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచేలా చూసేందుకు ప్రపంచ వ్యాపితంగా వివిధ ఆరోగ్య సంరక్షణ నమూనాలు ఉన్నాయి. సోవియట్ యూనియన్ మోడల్ చూసిన తర్వాత బ్రిటన్ లో నేషనల్ హెల్త్ సర్వీసెస్ ప్రారంభించారు. బ్రిటన్‌లో వైద్య సేవలు ఉచితంగా లభిస్తున్నాయి. క్యూబాలో ప్రజలందరికీ అత్యుత్తమమైన వైద్యం అందుబాటులో ఉంచారు. ప్రపంచంలో

వైద్యులు ఏ దేశంలో అవసరం ఉన్న క్యూబా సహాయం చేస్తుంది. యూరోప్, కెనడా, చైనా లలో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారు. అమెరికాలో కార్పొరేట్ హాస్పిటల్స్ ప్రజలను కాల్చుకు తింటున్నాయి. హెల్త్ ఇన్సూరెన్స్ లేకపోతే ప్రాణాలు పోయినట్లే. జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీ కి చెందిన హెన్రీ సిజరెస్ట్ నాయకత్వాన యూనివర్సల్ హెల్త్ కోసం 1930లో ఉద్యమం నడిచింది. 1945లో అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ కోసం ప్రయత్నం చేశాడు. కార్పొరేట్ మెడికల్ లాబీ దెబ్బ తట్టుకోలేక అందరికీ వైద్యం ప్రతిపాదనను విరమించుకున్నాడు.

పరిష్కారాలు

వైద్యం కేవలం వ్యాపారం కాకుండా ప్రభుత్వ కర్తవ్యంగా ఉండేలా ప్రజలు, ప్రభుత్వాలు కృషి చేయాలి. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ బాధ్యతగా ప్రభుత్వ నిధులతో నిర్వహించాలి. అందరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులోకి ప్రభుత్వమే తీసుకురావాలి.

ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేసి వ్యాధుల నివారణకు, ప్రాథమిక చికిత్సకు, అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలి. ఆరోగ్య విద్యపై దృష్టి సారించాలి. ప్రాథమిక స్థాయిలో జోక్యం చేసుకున్న చోట మెరుగైన ఆరోగ్య ఫలితాలు లభించటం నేను క్యూబాలోనూ, చైనాలోనూ స్వయంగా చూశాను. వైద్యం అనేది కేవలం లాభాన్ని ఆర్జించే మార్గం కాకుండా మానవతా దృక్పథంతో కూడిన సేవగా మారినప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాణ్యమైన ఆరోగ్య వ్యవస్థను సాధించటం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. మొత్తం సమాజం యొక్క ఉమ్మడి కృషి వలననే సాధ్యం అవుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి మనందరం పూనుకోవాలని డాక్టర్స్ డే గుర్తు చేస్తున్నది.

/ వ్యాసకర్త సెల్ : 9000657799 /

రేపు కరేడుకు వామపక్ష నేతలు

- రైతుల ఆందోళనకు మద్దతు
- స్మార్ట్ మీటర్లను బిగిస్తే అడ్డుకోవాలని పిలుపు
- జూలై 9 సమ్మెకు సంఘీభావం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నెల్లూరు జిల్లా కరేడు గ్రామంలో ఇండోసోల్ ప్లాంట్ భూసేకరణకు వ్యతిరేకంగా రైతాంగం చేపట్టిన ఆందోళనకు వామపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాయి. వామపక్ష పార్టీల నేతలు రేపు (బుధవారం-జూలై2వ తేదీ) ఆ ప్రాంతంలో పర్యటించి, రైతులతో మాట్లాడి, ప్రత్యక్షంగా మద్దతు తెలపాలని నిర్ణయించారు. విజయవాడలోని దాసరి భవన్‌లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పి.ప్రసాద్ అధ్యక్షతన సోమవారం జరిగిన వామపక్ష పార్టీల రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా స్మార్ట్ మీటర్ల విషయంలో ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. జూలై 9వ తేదీన కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ (ఎంఎల్) నాయకులు జాస్తి కిషోర్ బాబు, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు పి.వి సుందరరాజు, ఎంసిపిఐ(యు) నాయకులు కాటం నాగభూషణం, భారత్ బాషా, ఎస్‌యుసిఐ నాయకులు సుధీర్‌బాబు, ఆర్‌ఎస్‌పి నాయకులు జానకిరామయ్య, సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, అక్కినేని వనజ తదితరులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కరేడులో 8,500 ఎకరాల భూములను ఇండోసోల్‌కు అక్రమంగా కట్టబెట్టడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు. వైసిపి హయంలో ఇదే సంస్థకు రామయపట్నం పోర్ట్ వద్ద భూములు ఇవ్వాలని నిర్ణయిస్తే టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు భూ కుంభకోణం జరుగుతోందని, అది జగన్ బినామీ సంస్థ అని అభ్యంతరం వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారం చేపట్టాక అదే సంస్థకు గతంలో కంటే ఎక్కువ మొత్తంలో భూములు ఎలా కట్టబెడుతోందని ప్రశ్నించారు. కరేడు గ్రామ పరిధిలో ఉన్న రామకృష్ణాపాలెం, ఉప్పరపాలెం భూములు తీసుకోవాలని నిర్ణయించారని, ఈ గ్రామాల్లో ఎస్‌సి, ఎస్‌టిలు నివసిస్తున్నారని, వీరిని బలవంతంగా ఖాళీ చేయించడాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. భూసేకరణకు అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల భూములు వివిధ కార్పొరేట్ సంస్థలకు ఇవ్వగా, ఎక్కడా పరిశ్రమలు స్థాపించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ వల్ల భూ మాఫియా అభివృద్ధి చెందుతుంది తప్ప, పరిశ్రమల అభివృద్ధి జరగడం లేదన్నారు. భూసేకరణను వ్యతిరేకిస్తూ టిడిపితో సహా అన్ని పార్టీల రైతులు రోడ్డెక్కారని తెలిపారు. జూలై 9వ తేదీన నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు వామపక్ష పార్టీలు పూర్తి మద్దతు ప్రకటించాయని, అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతునివ్వాలని కోరారు. యాంత్రీకరణ, టెక్నాలజీ కారణంగా తక్కువ సమయంలోనే ఎక్కువ పని చేయడం సాధ్యం అవుతుందని, దీని ప్రకారం పని గంటలు తగ్గించాల్సింది పోయి పెంచడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సమ్మెకు సహకరించాలన్నారు. అలా కాకుండా అణిచివేతదోరణితో వ్యవహరిస్తే తగిన సమాధానం చెబుతామన్నారు. స్మార్ట్ మీటర్లను విషయంలో ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరును తప్పుబట్టారు. స్మార్ట్ మీటర్లను వినియోగదారులు వ్యతిరేకించాలని, వారి ఇళ్లకు బిగిస్తుంటే ప్రతిఘటించి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త వినియోగదారులకే స్మార్ట్ మీటర్లు బిగిస్తామని చెబుతుంటే, రాష్ట్రంలో మాత్రం పాత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్ల బిగించడం దారుణమన్నారు. అదానీ తయారు చేసిన మీటర్ల బలవంతంగా వినియోగదారులపై రద్దుతున్నారని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ, మోడీ 11 ఏళ్లుగా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని, లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారన్నారు. వీటికి మద్దతిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పని గంటలను పెంచుతూ మంత్రివర్గంలో ఆమోదం తెలపడాన్ని తప్పుబట్టారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతును ప్రకటించి, ప్రత్యేకంగా ఆందోళనల్లో పాల్గొంటాయని చెప్పారు. కరేడులో షిరిడి సాయి అనుబంధ సంస్థ ఇండోసోల్ కోసం అధికారులు జారీ భూసేకరణ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా రైతులు శాంతియుతంగా ఆందోళనలు చేస్తుంటే పోలీసులు నిర్బంధించడం సరైన చర్య కాదన్నారు. ఆ ప్రాంత రైతులతో మాట్లాడి ప్రత్యేక్ష ఆందోళనకు సమాయత్తమవ్వనున్నట్లు తెలిపారు. అదానీ సంస్థతో ఒప్పందాన్ని ప్రతిపక్షంలో ఉండగా వ్యతిరేకించిన టిడిపి ,అధికారం చేపట్టాక వారితో కుమ్మక్కయ్యిందని అన్నారు. దీని వల్ల ప్రజలపై వచ్చే 20 ఏళ్లలో రూ.1.25 లక్షల కోట్ల భారం పడుతోందని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, చిత్రంలో రామకృష్ణ తదితరులు

బుల్డోజరు న్యాయమా !

- పబ్లిక్ కమ్యూనిటీ సెంటర్ కూల్చివేతపై ఒరిస్సా హైకోర్టు ఆగ్రహం
- రూ.10 లక్షలు నష్టపరిహారం
- ఆ తహసిల్దార్ జీతం నుండి 2 లక్షలు వసూలుకు ఆదేశాలు

భువనేశ్వర్ : ఒరిస్సాలోని కటక్ జిల్లా బాలిపూర్‌లో దశాబ్దాల నాటి పబ్లిక్ కమ్యూనిటీ సెంటర్‌ను అక్రమంగా, అన్యాయంగా కూలగొట్టడాన్ని ఒరిస్సా హైకోర్టు తీవ్రంగా ఖండించింది. పైగా ఈ కేసులో జ్యుడీషియల్ కార్యకలాపాలు ఇంకా కొనసాగుతుండగానే కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి మరీ ఇలా కూల్చివేయడాన్ని తీవ్రంగా విమర్శించింది. ఇది బుల్డోజరు న్యాయానికి స్పష్టమైన ప్రతీకలా వుందని వ్యాఖ్యానించింది. ఈ తరహా కేసులు ఇటీవల కాలంలో పెరిగిపోవడం పట్ల తీవ్రంగా హెచ్చరించింది. ఈ మేరకు జూన్ 20న ప్రభుత్వ తీరుపై ఒరిస్సా హైకోర్టు తీవ్రంగా వ్యాఖ్యలు చేసింది. చట్టపరమైన ప్రక్రియను పక్కనబెడుతూ, జ్యుడీషియల్ అథారిటీకి విఘాతం కలిగిస్తూ, ఏకపక్షంగా కూల్చివేయడాన్ని తప్పుబట్టింది. దీనికి తహసిల్దార్‌ను బాధ్యుడిగా పేర్కొంది. రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అందులో రూ.2 లక్షల మొత్తాన్ని సదరు తహసిల్దార్ వేతనం నుండి వసూలు చేయాలని పేర్కొంది. సదరు అధికారిపై శాఖాపరమైన విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ఇటువంటి కూల్చివేతల సమయంలో సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను అనుసరించాల్సిన ప్రాముఖ్యతను నొక్కిచెప్పింది. ఇటువంటి ప్రభుత్వ అత్యుత్సాహం వల్ల ప్రజాస్వామ్య సంస్థల పట్ల ప్రజలకు గల విశ్వాసం దెబ్బతింటుందని హెచ్చరించింది. పైగా చట్టబద్ధ పాలనకు విఘాతం కలుగుతుందని పేర్కొంది. ఆస్తి హక్కులనేవి రాజ్యాంగపరంగా రక్షణ కల్పించాల్సినవని, ప్రభుత్వ అధికారులు కూడా వాటిని గౌరవించాలని హైకోర్టు తన తీర్పులో ఉద్ఘాటించింది.

గత మూడు దశాబ్దాలుగా ఈ కమ్యూనిటీ హాల్ ప్రజా సంక్షేమ కార్యకలాపాలకు బాగా ఉపయోగపడింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులను అందజేసింది. 2024కి ముందు వరకు దీనిపై అధికారులు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. గతేడాది జులైలో ఒక్కసారిగా ఒపిఎల్‌ఇ చట్టం కింద ఖాళీ చేయించే చర్యలు చేపట్టారు. దాంతో పిటిషనర్లు ఈ చర్యను సవాలు చేస్తూ హైకోర్టుకు వెళ్లారు.

కేరళ డిజిపిగా రావాడ చంద్రశేఖర్

ప్రజాశక్తి - వీరవాసరం (పశ్చిమగోదావరి జిల్లా)

కేరళ రాష్ట్ర డిజిపిగా మన రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరానికి చెందిన రావాడ ఆజాద్ చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని కేరళ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన విషయం తెలియడంతో చంద్రశేఖర్ స్వగ్రామం వీరవాసరంలో ఆయన బంధు మిత్రులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.



'క్రీమిలేయర్' తీర్పు ఒక మైలురాయి : సిజెఐ గవాయ్

నాగ్‌పూర్ : ఎస్‌సి, ఎస్‌టిలలో క్రీమిలేయర్ సూత్రాన్ని వర్తింపజేయాల్సిన అవసరాన్ని సర్వోన్నత న్యాయస్థానం గుర్తించటం తన న్యాయ జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టమని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ అన్నారు. ఇది సామాజిక న్యాయాన్ని మెరుగుపర్చటానికి చాలా అవసరమని చెప్పారు. "ఉన్నత హోదాలో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి అధికారుల పిల్లలను నిజంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలతో సమానంగా చూసుకోవటమనేది నిశ్చ యాత్మక చర్య ఉద్దేశాన్ని నీరుగారుస్తుంది. క్రీమి లేయర్‌ను గుర్తించటం వల్ల ప్రయోజనాలు అర్హులైనవారికి చేరుతాయని నిర్ధారిస్తుంది" అని నాగ్‌పూర్ పర్యటన సందర్భంగా ఒక ఆంగ్ల వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. రిజర్వేషన్ ప్రయోజనాల సమాన పంపిణీని నిర్ధారించటానికి ఎస్‌సి, ఎస్‌టి వర్గాలలో ఉప - వర్గీకరణను అనుమతించే పిల్ తీర్పులో భాగంగా ఆయన పరిశీలనకు వచ్చింది.

'బనకచర్ల' వెనక్కి...

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం తెలిపినా, సిడబ్ల్యుసి నుండి ఖచ్చితమైన నివేదిక లేదు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై వేర్వేరు రూపాల్లో అనేక ఫిర్యాదులు వచ్చాయి. అందువల్ల ముందుగా సిడబ్ల్యుసికి వెళ్లండి. అక్కడి అనుమతి పొందండి' అని ఆ సమావేశంలో ఇఎసి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు తెలిసింది.

ఈనెల 5వ తేదీన ప్రాజెక్టు పర్యావరణ ప్రభావ అంచనా(ఇఐఏ) కోసం ఎపి ప్రభుత్వం కేంద్ర పర్యావరణశాఖకు దరఖాస్తు చేసింది. దీనిపై జూన్ 17వ తేదీన సమావేశం జరిగింది. దీనికి పర్యావరణ అనుమతుల కమిటీ ఛైర్మన్ జి.జె.చక్రపాణి, సభ్యులు ఆర్.వై.ఉదయకుమార్, జె.వి.త్యాగి, కార్తిక్ సప్రే, సిఇఎ సభ్యులు రాకేష్‌గోయల్, సిడబ్ల్యుసి సభ్యులు బలరామ్‌కుమార్, సభ్య కార్యదర్శి యోగేంద్రపాల్ సింగ్ హాజరయ్యారు. ప్రతిపాదనలు పరిశీలించిన అనంతరం . ఈ ప్రాజెక్టు టైగర్ రిజర్వు ఫారెస్టులో ఉందని, పనులు మొదలైతే సహజసిద్ధ పర్యావరణం దెబ్బతింటుందనే అంశం సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. ఇప్పటికే అందిన ఫిర్యాదుల్లో 1980 గోదావరి జలాల వివాద ట్రిబ్యునల్ అవార్డును ఉల్లంగించారని ఫిర్యాదుల్లో పేర్కొన్నారని తెలిపారు. . తెలంగాణా కూడా అభ్యంతరం పెడుతోందని, అసలు మిగులు జలాలు ఎంత ఉన్నాయో సెంట్రల్ వాటర్ కమిషన్ దగ్గర స్పష్టత తీసుకోవాలని సూచించారు. మిగులు జలాలపై స్పష్టత లేకుండా 3000 టిఎంసిల వినియోగంపై ఎలా ప్రతిపాదనలు చేశారని ప్రశ్నించారు.

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Home Finance | **నమోదిత కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై-400051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబై-400059
శాఖ కార్యాలయం : సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
ఏదైతే
దిగువసంతకందారు అయిన ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ లోను అకౌంట్ నంబరు	ఆస్తి వివరణ/ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	కేసని శ్రీనివాసరావు (రుణగ్రహీత), కేసని కవిత (సహ-రుణగ్రహీత) LHGTR00001517156.	ఆర్.ఎస్.నం.583/2 లో ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి బేరింగ్ డో.నం.1-139, పాత డో.నం.138 కొలత 399.3 చ.గ.లు. లేదా 335.4 చ.మీ.లు. కొక్కిలగడ్డ గ్రామం, కొక్కిలగడ్డ, రెవెన్యూ, మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా, పిన్‌కోడ్-521001, ఆంధ్రప్రదేశ్ (రిఫ్.ఎల్ఎఎన్ నం.LHGTR00001517156) హద్దులు : ఉత్తరం : కేసనికి చెందిన ఇల్లు, దక్షిణం: పంచాయతీ సిమెంటు బజారు, తూర్పు : కేసనికి చెందిన ఆస్తి, పడమర : కేసనికి చెందిన ఇల్లు./ స్వాధీనతా తేది : 25.06.2025	18-06-2024 Rs. 14,32,953.9/-	గుంటూరు
2.	కేసని శ్రీనివాసరావు (రుణగ్రహీత), కేసని కవిత (సహ-రుణగ్రహీత) LHGTR00001517319	ఆర్.ఎస్.నం.583/2 లో ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి బేరింగ్ డో.నం.1-139, పాత డో.నం.138 కొలత 399.3 చ.గ.లు. లేదా 335.4 చ.మీ.లు. కొక్కిలగడ్డ గ్రామం, కొక్కిలగడ్డ, రెవెన్యూ, మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా, పిన్‌కోడ్-521001, ఆంధ్రప్రదేశ్ (రిఫ్.ఎల్ఎఎన్ నం.LHGTR00001517319) హద్దులు : ఉత్తరం : కేసనికి చెందిన ఇల్లు, దక్షిణం: పంచాయతీ సిమెంటు బజారు, తూర్పు : కేసనికి చెందిన ఆస్తి, పడమర : కేసనికి చెందిన ఇల్లు./ స్వాధీనతా తేది : 25.06.2025	18-06-2024 Rs. 64,263/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : 01 జులై, 2025, ప్రదేశం : కృష్ణ — **అధికృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీ చిట్టేటి మాధవరావు, తండ్రి : సిహెచ్. వీర రాఘవయ్య, 74-2-9, బడే నిలయం, అశోక్ నగర్, విజయవాడ-520007.
2. శ్రీమతి చిట్టేటి శ్రీవాణి, భర్త : మాధవరావు, 74-2-9, బడే నిలయం, అశోక్ నగర్, విజయవాడ-520007.
3. శ్రీ ఆనం వెంకట కృష్ణయ్య, తండ్రి : నారాయణస్వామి, చిరుగుపాడు, నెల్లూరు-524421, నెల్లూరు జిల్లా, ఆం.ప్ర.
4. శ్రీ పిప్పాల లక్ష్మీ గంగాధర తిలక్ (హామీదారు), తండ్రి : పి వెంకటేశ్వర రావు, 10/240, ఎ వి ఎమ్ గార్డెన్, పోరంకి, పెనమలూరు, విజయవాడ-521137, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట ''చట్టం''గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, విజయవాడ మధునగర్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై ''సెక్యూర్డ్ క్రెడిటార్'' గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత శ్రీ చిట్టేటి మాధవరావు మరియు శ్రీమతి చిట్టేటి శ్రావణి మరియు శ్రీ ఆనం వెంకట కృష్ణయ్య మరియు హామీదారు శ్రీ పిప్పాల లక్ష్మీ గంగాధర తిలక్ వారిని లోనుకు సంబంధించిన బకాయి **రూ.17,04,138.76 (అక్షరాల పదిహేడు లక్షల నాలుగు వేల నూట ముప్పై ఎనిమిది రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే)** వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 01.03.2019 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 07.08.2019** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **సాక్షి** (తెలుగు) & **హన్స్ ఇండియా** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.**09.08.2019** న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.**31.05.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.18,82,612.72 (అక్షరాల పద్దెనిమిది లక్షల ఎనభై రెండు వేల ఆరు వందల పన్నెండు రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 19.06.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది): రిజిస్టర్డు ఆఫీసు: 5వ అంతస్తు, టవర్-3, వింగ్-బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070. బ్రాంచ్ ఆఫీసు చిరునామా: 4వ అంతస్తు, జానకి అవెన్యూ, నెం.1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నెం.2, బేగంపేట్, హైదరాబాద్-500016

ఇ-వేలం-చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద ఇ-వేలం ద్వారా అమ్మకం.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న ఆస్తిని రుణ బకాయిలను రికవరీ చేయు వరకు పట్టికలో పేర్కొన్నట్లుగా మొత్తాలను రికవరీచేయుట కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. సదరు ఆస్తిని రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) పొందిన రుణం కొరకు **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)**కు సదరు ఆస్తిని తాకట్టుపెట్టుట జరిగింది. దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌ను సెక్యూర్డ్ క్రెడిటర్ భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు/(ల) పేరు	రికవరీచేయు మొత్తాలు	రిజర్వు ధర& ధరావత్తు	వేలం తేది& సమయం
3.	రమేష్ వడ్లానీ (రుణగ్రహీత) భీమన రమా దేవి (సహ-రుణగ్రహీత)	లాన్ నెం. LVIJSTH0000096065 కొరకు 30.07.2025 నాటికి రూ.30,57,267.67/- (రూపాయిలు ముప్పై లక్షల యాభై ఏడు వేల రెండు వందల అరవై ఏడు మరియు అరవై ఏడు పైసలు మాత్రమే) + దానిపై తదుపరి వడ్డీ+ లీగల్ వ్యయాలు.	రూ. 26,87,000 (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఎనభై ఏడు వేలు మాత్రమే) ధరావత్తు డిపాజిట్: రూ.2,68,700/- (రూపాయలు రెండు లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందలు మాత్రమే)	18-07-2025 ఉ॥ 11 గం.ల నుండి మ॥ 12 గం.ల మధ్య (5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

తనిఖీచేయు తేది& సమయం: 10-07-2025 ఉ॥ 11.00గం.లు నుండి మ॥ 3.00గం.ల మధ్య | **భౌతిక స్వాధీనతా తేది: 28.01.2025.**

సెక్యూర్డ్ ఆస్తి వివరణ: షెడ్యూల్ -ఏ: ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ-521108 పరిధిలోని ఆర్ఎస్ నెం.35/6డి లోని ఆస్తి యొక్క 432.77 చ.గ.లు లేదా 361.85 చ.మీ.లకుగదాను 15 చ.గ.లు లేదా 12.54 చ.మీ.ల విస్తీర్ణపు స్థల భాగం. **సరిహద్దులుగా : ఉత్తరం:** కె. రామ్ మోహన్ రావు ఆస్తి ఇతరులకు విక్రయించిన 72.2 అ.లు, **దక్షిణం:** ఎ. శ్రీనివాస రెడ్డి ఆస్తి -73.9 అ.లు, **తూర్పు:** 18.0 అ.ల వెడల్పు బజార్ 53.1- అ.లు, **పడమర:** ఎ. శ్రీనివాస రెడ్డి ఆస్తి 53.9 అ.లు. **షెడ్యూల్-బి:** శ్రీ సాయి దీపిక గ్రాండ్, ఆర్.ఎస్.నెం.35/6డి, హనుమాన్ నగర్, ప్రసాదంపాడు, గ్రామ పంచాయతీ, విజయవాడ-521108 పరిధిలోని 130చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 20 చ.అ.లతో పాటుగా 525.0 చ.అ.ల ప్లింత్ ఏరియా విస్తీర్ణంతో 1వ అంతస్తు, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్2 మొత్తం భాగం. **సరిహద్దులుగా: ఉత్తరం:** ఉమ్మడి కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఫ్లాట్ నెం.ఎఫ్3.

గమనిక: 1) వేలం అమ్మకం అనునది వెబ్‌సైట్: **https://sarfaesi.auctiontiger.net** ద్వారా ఆన్‌లైన్ నిర్వహించబడుతుంది మరియు అట్టి బిడ్డరుదారులు వ్యాలిడ్ ఇమెయిల్, ఐడి ప్రూఫ్ & ఫోటో ప్రూఫ్, పాన్ కార్డు మరియు డిమాండ్ డ్రాఫ్టు/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా ధరావత్తు చెల్లించుట ద్వారా ఈ **"ఆన్‌లైన్ ఇ-వేలం"**లో పాల్గొనవలెను.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు వారి ధరావత్తును డిమాండ్ డ్రాఫ్ట్/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ రూపేనా దాఖలుచేయవలెను:
లబ్ధిదారు పేరు: ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖాతా నెం.65226845199, SARFAESI-ఆక్షన్, ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: SBIN0001593.
3) ధరావత్తు తోపాటు ఆన్‌లైన్ దరఖాస్తు బిడ్ ఫారం దాఖలుచేయుట కొరకు చివరి తేది: 17-07-2025
4) అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& షరతుల కొరకు, దయచేసి దర్శించండి: వెబ్‌సైట్: **https://sarfaesi.auctiontiger.net** లేదా దయచేసి సంప్రదించండి: **శ్రీ.మౌలిక్ శ్రీమాలి, ఫోన్:+91-6351896643/ 9173528727, హెల్ప్‌లైన్ ఇమెయిల్ ఐడి: Support@auctiontiger.net**

మొబైల్ నెం.8885161710/8885462308 — **సం/- అధీకృత అధికారి,**
తేది: 01-07-2025 — నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుగలది)

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN :L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 I Fax: +91 44 4564 4022
IDFC FIRST Bank

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొంది యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ& నిబంధనలు పాటించుటలో ఇర్రెగులర్ అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కి వారిచే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదిల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ- రుణగ్రహీతలపేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
1	10068395439	రుణ ఖాతా నెంబరు	1) మాగులూరి ఏలేశ్వర రెడ్డి 2) మాగులూరి సరస్వతి	27.05.2025	INR 38,49,724.70/-

ఆస్తి చిరునామా: బ్యాంక్‌కాలనీ పక్కన, నరసరావుపేట రెవెన్యూ ఏరియా, నరసరావుపేట రెవెన్యూ గ్రామం, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఉప జిల్లా, నరసరావుపేట మున్సిపల్ లిమిట్స్‌లోపు ఎక 63.06 సెంట్లు విస్తీర్ణంలో మరియు 241.68 చదరపు గజాల విస్తీర్ణంలోని డోర్ నెం.310 కలిగిన నివాస ప్లాట్ మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** అనిసెట్టి కోటేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన స్థలం-26 అ.లు, **దక్షిణం:** 18 అ.ల వెడల్పు రోడ్డు-26 అ.లు, **తూర్పు:** కోలోసెట్టి గాంధీ సత్యనారాయణకు చెందిన స్థలం-83.6 అ.లు, **పడమర:** విక్రేతలకు చెందిన మిగిలిన స్థలం- 83.6 అ.లు.

మిమ్మలను ఇందుమూలంగా కోరబడునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా వారి సంబంధిత తేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥న వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందినచో, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించెదరు. తదుపరి మీరు, అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా గాని సదరుసెక్యూర్డ్ అసెట్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధింపబడినారు.

సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
తేది: 01-07-2025
ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: చోలా క్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.

[(అనుబంధం IV) (రూల్ 8(1) క్రింద] స్వాధీనత నోటీసు

ఏదైతే దిగువసంతకందారు అయిన **మెస్సర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపల తదుపరి వడ్డీ మరియు పేర్కొన్న నోటీసులో వివరించబడిన మొత్తం తిరిగిచెల్లించుటకు రుణగ్రహీత **(పేరులు మరియు చిరునామా దిగువ పేర్కొనబడినాయి)** లను పిలుస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి అందించిన అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైంది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ **మెస్సర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా మరియు లోన్ అకౌంట్ నంబరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనతా ఆస్తి వివరణ	స్వాధీనతా తేది
1.	లోన్ ఒప్పందం నం. : HL05GUT000072191 శ్రీ/శ్రీమతి.వెంకటరావు దేవరకొండ, శ్రీ/శ్రీమతి. శ్రీ చడాల, ఇరువురి నివాసం : డో.నం.1-159/1, చెరుకుపల్లి, మధు టింబర్ డిపో, చెరుకుపల్లి, ఆంధ్రప్రదేశ్-522309. ఇక్కడ కూడా : డో.నం.68/4, ఆరుంబాక హామ్లెట్ మధు టింబర్ డిపో, చెరుకుపల్లి-522309.	18-04-2025	11.04.2025 నాటికి రూ.20,52,880/- (ఇరవై లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	గుంటూరు జిల్లా, చెరుకుప్లి ఉపజిల్లా, చెరుకుపల్లి మండలం, అరుంబాక గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ డో.నం.68/4, ఎ.సి.1.36 సెంట్లు. చెరుకుపల్లి పంచాయతీ, బ్లాక్ నం.4, డో.నం.14 వద్ద, ప్లాట్ నం.3, అందలో సైట్ పరిధి 169.12 చ.గ.లు. జి+1 ఆర్.సి.సి. భవనం అన్నీ ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు. హద్దులు : తూర్పు : ప్లాట్ నం.2 సైట్ 49.6 అ.లు., దక్షిణం: ఏలెళ్ల వెంకయ్య మరియు ఇతరుల సైట్ 30.9 అ.లు., పడమర : ప్లాట్ నం.4 సైట్ 49.6 అ.లు., ఉత్తరం : 18 అ.లు. వెడల్పు బజారు 30.9 అ.లు.తో అన్నీ సౌలభ్య హక్కులు.	స్వాధీనతా నోటీసు : 26.06.2025
2.	లోన్ అకౌంట్ నం.: LAP1VJI000054338 శ్రీ/శ్రీమతి. సాయికిరణ్ పట్టెల, శ్రీ/శ్రీమతి. రాజకుమారి పట్టెల, ఇరువురి నివాసం : 7-16/1, కంచికచెర్ల, శివాలయం వద్ద, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521180. ఇక్కడ కూడా: ఆర్.ఎస్.నం./ డో.నం.7-16, శివాలయం వీధి వద్ద ఉన్న వార్డు నం.7, కంచికచెర్ల గ్రామం కంచికచెర్ల మండలం, కృష్ణాజిల్లా-521180, ఆంధ్రప్రదేశ్, శివాలయం కృష్ణ- 521180.	18-04-2025	16.04.2025 నాటికి రూ.20,15,588/- (ఇరవై లక్షల పదిహేను వేల ఐదు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	పాత కృష్ణాజిల్లా, ప్రస్తుత ఎన్‌టిఆర్ జిల్లా, కంచికచెర్ల ఉపజిల్లా, కంచికచెర్ల మండలం, కంచికచెర్ల గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నం.503-1 సైట్ పరిధి 117 చ.గ.లు. తో ఆర్.సి.సి. భవనం వైడ్ డో.నం.7-16/1 ఉన్న హద్దులు : తూర్పు : 10 అ.లు. వెడల్పు రోడ్డు 25 అ.లు., దక్షిణం: సింగరపు నరసింహస్వామి ఇల్లు 42 అ.లు., పడమర : దమ్మలపాటి సీతారామయ్య మరియు కొప్పు కోటేశ్వరరావు సైట్ మరియు ఇల్లు 25 అ.లు., ఉత్తరం : దాసరి అన్నపూర్ణమ్మ సైట్ 42 అ.లు.తో అన్నీ సౌలభ్య	స్వాధీనతా నోటీసు : 26.06.2025
3.	లోన్ అకౌంట్ నం.: X0HLVJI00002063496 శ్రీ/శ్రీమతి. బోగాధి శివ శంకర్, శ్రీ/శ్రీమతి. బోగాధి రాణి, శ్రీ/శ్రీమతి. బంద్రెడ్డి నాగ దుర్గారావు అందరి నివాసం : 24-29-213, గులాబి తోట, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520003. శ్రీ/శ్రీమతి. బోగాధి శివ శంకర్, శ్రీ/శ్రీమతి. బోగాధి రాణి, ఇక్కడ కూడా : ఎస్ఎఫ్-2, శ్రీ కనకదుర్గా నిలయం, కానూరు, కానూరు కృష్ణ-520007.	18-04-2025	11.04.2025 నాటికి రూ.32,46,681/- (ముప్పై రెండు లక్షల నలభై ఆరు వేల ఆరు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	కృష్ణా జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయతీ ఏరియా, కానూరు గ్రామం, డో.నం.18-180 వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.22/3ఎ లోని "శ్రీ కనకదుర్గా నిలయం"లోని రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2 ఆస్తి తో బిల్ట్ అప్ ఏరియా 792.0 చ.అ.లు. తో కలిపి ఉమ్మడి విస్తీర్ణం 30.0 చ.గ.లు. బయట మొత్తం పరిధి 242.0 చ.గ.లు. స్థలం సరిహద్దులు : తూర్పు : 33 అ.లు. వెడల్పు రోడ్డు 41.7 అ.లు., దక్షిణం : హుస్సేన్ అజిబా ఆస్తి 52.6 అ.లు., పడమర : షేక్ అమీరున్నిసా ఆస్తి 41.7 అ.లు., ఉత్తరం : ఇతరుల ఆస్తి 52.6 అ.లు. ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : ఓపెన్ టుస్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : లిఫ్ట్, కామన్ కారిడార్ మరియు మెట్లు, ఉత్తరం : ఓపెన్ టుస్కై తో అన్నీ సౌలభ్య హక్కులు.	స్వాధీనతా నోటీసు : 26.06.2025

తేది : 26.06.2025
ప్రదేశం : ఎన్‌టిఆర్, కృష్ణ, గుంటూరు
అధీకృత అధికారి
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

homefirst We'll take you home
Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-IV-A [రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా కాలమ్ (ii) ప్రకారం దిగువ వివరించిన స్థిరాస్తులు కాలమ్ (iii) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనాఖా/చార్జ్ చేసినవి, దిగువ ఇచ్చిన వివరాలు గల బకాయిలు ప్లస్ వడ్డీ తెలిసిన మేరకు మరియు బకాయిలు తిరిగిచెల్లించుటలో విఫలమైనందున హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడి, సదరు ఆస్తి/లు విక్రయం ద్వారా తెలిసిన మేరకు బకాయిలు ప్రతిపాదిస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అధికారాం అధ్యాయనం చేస్తూ దిగువసంతకందారుడు **"ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి మీద"** మరియు **"ఏది ఏమైనా ఆ విధంగా"** దిగువ వివరించిన విధంగా విక్రయించబడును. హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలు కాలమ్ (i) ప్రకారం రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు) బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు **"ఆన్ లైన్"**గా వేలం నిర్వహించబడును.

క్ర. సం	రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు)	ఆస్తి చిరునామ	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనత తేది	మార్కెట్ విలువ	బయానా మొత్తం	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డి మరియు డాక్యుమెంట్ దాఖలకు చివరి తేది మరియు సమయం	అధీకృత అధికారి నంబర్
1.	నల్లపాటి రమేష్, తనూజ చింత	డో.నం.105, కొత్త డో.నం.32-9-40 వద్ద, పాత డో.నం.32-8-6 దగ్గర, డో.నం.105, డో.నం.105/2, తెనాలి, తెనాలి టౌన్ ఏరియా, తెనాలి మండలం, తెనాలి ఎస్ఆర్ఓ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201.	4-Mar-24	3,543,291	2-Jan-25	3,530,000	353,000	16-07-2025 (11am-2pm)	14-07-2025 (upto 5pm)	9949927171

నియమాలు మరియు షరతులు:

ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్	ఇ-వేలం వెబ్‌సైట్/వివరాలకు, ఇతర నియమాలు మరియు షరతులు	ఎ/సి నం: బయానా/ఇతర మొత్తం డిపాజిట్ కొరకు	శాఖ ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్ధిదారుని పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్-(ఆక్షన్ టైగర్) హెల్ప్ లైన్ నం: 079-35022160/149/812 సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్‌శర్మ- 8000023297, ఇ-మెయిల్ ఐడిలు: ramprasad@auctiontiger.net మరియు support@auctiontiger.net.	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ - యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎమ్ఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం - రూ.10,000/-. వెబ్ పోర్టల్ (https://homefirst.auctiontiger.net)) వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువసంతకందారుని ద్వారా విక్రయం జరుగుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారమ్, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం విక్రయానికి సంబంధించిన సాధారణ నిబంధనలు మరియు షరతులు కలిగిన ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్ పోర్టల్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి భారం లేదు. ఏది ఏమైనప్పటికీ, వేలం వేయబడిన ఆస్తి/హక్కులు మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/ప్రభావానికి సంబంధించిన భారాలు, వారి బిడ్‌ను సమర్పించే ముందు తమ స్వంత స్వతంత్ర విచారణలను ఉద్దేశించిన బిడ్డర్లు చేయాలి. ఇ-వేలం ప్రకటన ఏర్పరచబడదు మరియు హోమ్ ఫస్ట్ యొక్క ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యంగా పరిగణించబడదు. హోమ్ ఫస్ట్‌కు తెలిసినా లేదా తెలియకపోయినా ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో ఉన్న అన్ని భారాలతో ఆస్తి విక్రయించబడుతోంది. ఆధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదైనా థర్డ్-పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సూచించిన నియమాలు/షరతులకు లోబడి విక్రయం జరుగును.

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు
రుణగ్రహీత/హామీదారులు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఇ-వేలం తేదీకి ముందు నవీనమైన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు చెల్లించాలని దీని ద్వారా తెలియజేయబడతారు, లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏదైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందవచ్చు.

తేది : 01.07.2025, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ — అధీకృత అధికారి ద్వారా సంతకం, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

హరి జవహర్‌లాల్‌కు గవర్నర్ దంపతుల సన్మానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నర్ కార్యదర్శి హరి జవహర్‌లాల్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను రాజ్‌భవన్ దర్బార్ హాలులో సోమవారం గవర్నర్ దంపతులు అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ సత్కరించారు. ఈ సందర్భంగా హరి జవహర్‌లాల్ సేవలను ఆయన ప్రశంసించారు. పరిపాలనా వ్యవహారాల్లో మంచి సమర్థత, పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలు కలిగిన అధికారి అని, కీలకమైన విధానపరమైన అంశాల్లో ఆయన సలహాలు, సూచనలు అందించారన్నారు. రాజ్‌భవన్‌లో జరిగే 'ఎట్ హోమ్' కార్యక్రమాలను ఆయన సమర్థవంతంగా నిర్వహించారని గవర్నర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జాయింట్ సెక్రటరీ పిఎస్ సూర్యప్రకాష్, డిప్యూటీ సెక్రటరీ కె రఘు, రాజ్‌భవన్ అధికారులు పాల్గొన్నారు.

పంచ్ ప్రభాకర్‌పై కాంగ్రెస్ ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి సానుభూతిపరుడు పంచ్ ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిలను సామాజిక మాధ్యమ వేదికగా అసభ్య పదజాలంతో దూషిస్తూ పోస్టులు పెడుతున్నట్లు మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, సైబర్ క్రైమ్ స్టేషన్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె నాగార్జున సోమవారం ఫిర్యాదు చేశారు.

విభజన హామీలపై నోరు మెదపని బాబు, జగన్

- ఎపిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గడిచిన పదేళ్లలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చేదని, విభజన హామీలు నెరవేరేవని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు కేంద్రంతో పొత్తు పెట్టుకుని విభజన హామీలపై నోరు మెదపడం లేదన్నారు. బాబు పొత్తు సక్రమమైతే, జగన్ పొత్తు అక్రమమని చెప్పారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలవరం ఎత్తును 41 అడుగులకు తగ్గించినా ఒక్క ఎంపి మాట్లాడలేకపోవడం, రాష్ట్రంలో పరిస్థితికి నిదర్శనమని తెలిపారు. రాష్ట్ర విభజన కాంగ్రెస్ పార్టీ ఒక్కటే చేసింది కాదని, బిజెపి, టిడిపి, ఇతర పార్టీలు అందుకు అంగీకరించాయని, చివరికి కాంగ్రెస్ పార్టీనే దోషిగా అన్ని పార్టీలూ చిత్రీకరించాయన్నారు. జిల్లాల పర్యటనలో క్షేత్ర స్థాయి పరిస్థితులను పూర్తిగా అవగాహన చేసుకున్నట్లు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ బలోపేతానికి సూచనలు అన్నింటినీ స్వీకరించి తగిన కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం పార్టీకి రిసోర్స్ తీవ్ర సమస్యగా ఉందని, దీనిని అధిగమించడానికి పార్టీలోకి కొత్త వారికి ఆహ్వానం పలుకుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, కాంగ్రెస్ నాయకులు నరహరిశెట్టి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

'అదానీ' పిఎస్‌పి ప్రాజెక్టుల సామర్థ్యం పెంపు

- అవుకులో 'ఆరో' కంపెనీ ప్రాజెక్టు రద్దు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీలకు సంబంధించిన రెండు పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టు(పిఎస్‌పి)లకు ఉత్పత్తి సామర్థ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ సోమవారం విడివిడిగా విడుదల చేశారు. కడప జిల్లాలోని గండికోటలోని 1000 మెగావాట్ల (మెవా) ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1,800, విజయనగరం జిల్లాలోని పెదకోటలో 1000 మెగావాట్లకు గతంలో ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ రెండు ప్రాజెక్టుల సామర్థ్యాన్ని 1,000 నుంచి 1,800 మెగావాట్లకు ప్రభుత్వం పెంచింది. అదేవిధంగా విజయనగరం జిల్లాలోని రైవాడ ప్రాజెక్టు సామర్థ్యాన్ని కూడా పెంచింది. గతంలో 600 మెగావాట్ల ప్రాజెక్టును 900 మెగావాట్లకు పెంచింది. చింతా గ్రీన్ ఎనర్జీ కంపెనీకి కడప జిల్లా కొప్పోలులో 360 మెగావాట్లతో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు అనుమతినిస్తూ మరో ఉత్తర్వులను విడుదల చేసింది. నంద్యాల జిల్లా అవుకులో ఆరో కంపెనీకి అనుమతినిచ్చిన 800 మెగావాట్ల ప్రాజెక్టును రద్దు చేసింది.

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి పాలనలో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారని విమర్శించారు. ఖరీఫ్, రబీ సీజన్లలో కేవలం 41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి, రైతులకు మూడు నెలల వరకు చెల్లింపులు ఆలస్యం చేసిందని పేర్కొన్నారు. రూ.1,647 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించకుండా రైతులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో కలిపి 68 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి, ఇప్పటి వరకు రూ.18 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు.

ఉత్తర భారతంలో భారీ వర్షాలు

- హిమాచల్‌లో ముగ్గురి మృతి

భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్‌లో కోతకు గురైన రహదారి

న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీతో సహా ఉత్తరభారతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఢిల్లీ, గుజరాత్, జార్ఖండ్, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఒడిషాను వర్షాలు ముంచెత్తుతున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌కు జులై 1న భారత వాతావరణ విభాగం (ఐఎండి) రెడ్ అలెర్టు జారీ చేసింది. ఈ వారమంతా రుతుపవనాలు చురుగ్గా ఉంటాయని తెలిపింది. హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలతో గత 24 గంటల్లో ముగ్గురు మరణించారు. ఉనాలో ఒకరు, బిలాస్‌పూర్‌లో ఒకరు వరద నీటిలో మునిగి చనిపోయారు. రాజధాని సిమ్లాలో ఎత్తైన ప్రదేశం నుండి పడి మరొకరు మరణించినట్లు రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ (ఎస్ఇఒసి) తెలిపింది. అనేక ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. సిర్మౌర్‌లో 57, మండీలో 44 రోడ్లు దెబ్బతిన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా.. 129 రోడ్లను మూసివేశారు. ఆదివారం కురిసిన వర్షానికి సిమ్లాలోని భట్టకుఫర్‌లో ఐదు అంతస్తుల భవనం సోమవారం తెల్లవారుజామున కూలిపోయింది. ఆ భవనంలో నివశిస్తున్నవారు ముందే ఖాళీ చేసి వెళ్లడంతో.. ప్రాణనష్టం జరగలేదు. బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కాంగ్రా, కులు, మండి, సిమ్లా, సోలన్, సిర్మౌర్, ఉనా, చంబాతో సహా పది జిల్లాలకు వరద ప్రభావం ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. వర్షాల కారణంగా రాష్ట్రంలో అన్ని విద్యాసంస్థలను మూసివేశారు.

ఢిల్లీలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం 8:30 గంటల వరకూ విస్తృత వర్షపాతం నమోదైంది. సఫ్దర్‌జంగ్‌లో గత 24 గంటల్లో 14 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఐఎండి తెలిపింది. దేశరాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్)లో అనేక ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గుజరాత్‌లో రాష్ట్రవ్యాప్తంగా సోమవారం భారీ వర్షాలు కురిసాయి. 2015 తరువాత గుజరాత్‌లో జూన్‌లో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఈ ఏడాది జూన్‌లో సోమవారం ఉదయం వరకూ 288 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. ఇది వార్షిక సగటులో సుమారు 33 శాతమని అధికారులు తెలిపారు. జూన్ 16న గుజరాత్‌లో ప్రవేశించిన రుతుపవనాలు కేవలం రెండు రోజుల్లోనే రాష్ట్రమంతటా విస్తరించాయి. విస్తృతంగా వర్షాలు కురిసాయి. దీంతో 2023 జూన్‌లో నమోదైన రికార్డు (200.83 మీ.మీ)ను తుడిచిపెట్టాయి.

ఒడిషాలో భారీ వర్షాలకు అన్ని ప్రధాన నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. రాజస్థాన్‌లో సోమవారం కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. గత ఆరు రోజుల నుంచి కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల కారణంగా జమ్మూకాశ్మీర్‌లో చీనాబ్ నది ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తోంది.

జులైలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం

జులైలో భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి సోమవారం తెలిపింది. ముఖ్యంగా మధ్య భారతదేశం, ఉత్తరాఖండ్, హర్యానాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. జులైలో దేశంలో సగటున 28 సెం.మీ వర్షపాతం నమోదవుతుందని ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్ర సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, విదర్భ, తెలంగాణ ప్రాంతాలు, గుజరాత్, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు.

వక్ఫ్ ముస్లిముల హక్కు

- చట్ట సవరణను రద్దు చేయాలి
- వక్ఫ్ బచావో.. దస్తూరి బచావో బహిరంగ సభలో వక్తలు
- ముస్లిముల ఆస్తులు కొట్టేసేందుకు బిజెపి కుట్ర : అసదుద్దీన్ ఒవైసి

సభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఎ గఫూర్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

వక్ఫ్ ముస్లిముల హక్కు అని, వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. కర్నూలు ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో 'వక్ఫ్ బచావో.. దస్తూరి బచావో' పేరుతో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్, సేవ్ వక్ఫ్ జెఎసి అధ్వర్యంలో సోమవారం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ముస్లిముల ఆస్తులు కొట్టేసేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్ర పన్నుతున్నాయన్నారు. ముస్లిములను చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోసం చేస్తున్నారని, వారికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. రాష్ట్రాల మద్దతోనే కేంద్రంలో బిజెపి చట్టాలు చేస్తోందన్నారు. చంద్రబాబు హెరిటేజ్ కంపెనీ స్థలంలో ఇతరులు ప్రవేశించి కబ్జా చేస్తే వారికే వదిలేస్తారా? అని ప్రశ్నించారు. రాజ్యాంగం కల్పించిన వక్ఫ్ చట్టాన్ని ఎలా మారుస్తారని నిలదీశారు. అందరూ ఐక్యం కావాలని, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఎ గఫూర్ మాట్లాడుతూ.. వక్ఫ్ చట్ట సవరణ అంటే ముస్లిముల హక్కులను లాక్కోవడమేనన్నారు. ఆ చట్ట సవరణకు వ్యతిరేకంగా పోరాటాన్ని సాగించాలన్నారు. ఎస్‌డిపిఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ప్రభుత్వం ముస్లిములను వెన్నులో పొడిస్తే.. ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ఛాతీలో పొడుస్తోందన్నారు. పోరాటాలతో వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేసుకోవాలని తెలిపారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యులు అబ్దుల్ రహీం మాట్లాడుతూ ముస్లిం ఆస్తులను కాపాడే వక్ఫ్ చట్టాన్ని రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ముస్లిముల ఆస్తులను, హక్కులను కాపాడుకోవాలన్నారు. జమాతే ఇస్లామి హింద్ నాయకులు హమీద్ మొహమ్మద్ సాహెబ్ మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను నియమిస్తే వక్ఫ్‌ను పటిష్ట పరచడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. వక్ఫ్‌ను కాపాడుకునేందుకు ముందుకు కదలాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఎం హఫీజ్ ఖాన్, ఎస్‌వి మోహన్ రెడ్డి, ముస్లిం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగంలో ఏ పదాన్ని టచ్ చేసినా పోరాడతాం : ఖర్గే

బెంగళూరు : రాజ్యాంగంలో ఏ పదాన్ని టచ్ చేసినా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా పోరాటం చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. రాజ్యాంగ పీఠికలోని 'సోషలిస్టు', 'లౌకిక' పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే వ్యాఖ్యలపై బెంగళూరులోని తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హోసబాలేను 'మనుస్మృతి'కి చెందిన వ్యక్తి అని అన్నారు. 'పేదవారు ఉన్నత స్థితిలోకి రావాలని ఆయన (హోసబాలే) కోరుకోవడం లేదు. కొన్ని వేల సంవత్సరాల క్రితం ఆచారాలు ఇప్పటికీ కొనసాగాలని కోరుకుంటున్నాడు. అందుకే సోషలిజం, లౌకికవాదంతో పాటు స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి పదాలు ఇష్టం ఉండవు' అని ఖర్గే అన్నారు. ఇది కేవలం హోసబాలే పంథా మాత్రమే కాదని, ఆర్ఎస్ఎస్ పంథా కూడా అని చెప్పారు. "ఆర్ఎస్ఎస్ ఎల్లప్పుడూ పేదలు, అణగారిన వర్గాలు, షెడ్యూల్ కులాలు, ఇతర వర్గాలకు వ్యతిరేకం" అని అన్నారు. 'వారు (ఆర్ఎస్ఎస్) హిందూ మతానికి నాయకత్వం వహిస్తున్నారని చెప్పుకుంటున్నారు. వారు అలా (నాయకత్వం) చేస్తే, ముందుగా అంటరానితనాన్ని తొలగించాలి' అని పేర్కొన్నారు. అంటరానితనాన్ని తొలగించి దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఆర్ఎస్ఎస్ తన స్వచ్ఛంద సేవకులందరినీ నియమించాలని డిమాండ్ చేశారు. అందుకు బదులుగా, దేశంలో ఆందోళన, గందరగోళం సృష్టించడానికి ఆర్ఎస్ఎస్ చేసే ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్నామని ఖర్గే తెలిపారు.

ట్రంప్, నెతన్యాహూలపై మత నేత ఫత్వా

- వారికి సహకరిస్తే నిషేధం తప్పదని స్పష్టీకరణ

జెరుసలేం : సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ, ఇతర సీనియర్ షియా మత పెద్దలపై వస్తున్న బెదిరింపులను ఇరాన్ మత నేత గ్రాండ్ అయతొల్లా మకరం షిరాజీ సోమవారం తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన మతపరమైన ఆదేశాలు జారీ చేశారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూలను దేవుని శత్రువులుగా ప్రకటిస్తూ ఆయన అరబిక్ భాషలో ఫత్వా జారీ చేశారని, మతపరమైన డిక్రీ ద్వారా వారి చర్యలను ఖండించారని జెరుసలేం పోస్ట్ పత్రిక తెలియజేసింది. 'ఇస్లామిక్ వ్యవస్థకు, మత అథారిటీకి, నాయకత్వానికి మూల స్తంభంగా నిలిచిన ఏ వ్యక్తి ప్రాణాలకైనా... ముఖ్యంగా సుప్రీం నేతకు హాని తలపెడితే అది మతపరంగా నిషిద్ధమే అవుతుంది' అని షిరాజీ తన ఫత్వాలో రాశారు. ముప్పును ఎదుర్కొంటున్న వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత తమపై ఉన్నదని, అలాంటి బెదిరింపులకు పాల్పడే వారితో ఘర్షణ పడకతప్పదని ఆయన స్పష్టం చేశారు.

నెతన్యాహూపై అవినీతి కేసు విచారణ

- రెండు వారాలు వాయిదా
- ప్రధాని రాజీనామాకు మాజీ ప్రధాని బెన్నెట్ డిమాండ్
- విచారణ ఉన్మాద చర్య : ట్రంప్

వాషింగ్టన్ : అవినీతి ఆరోపణలపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూను సోమవారం విచారించాల్సి ఉన్నప్పటికీ న్యాయవాదుల అభ్యర్థన మేరకు జెరుసలేం జిల్లా కోర్టు విచారణను రెండు వారాలు వాయిదా వేసింది. ఇరాన్‌తో 12 రోజుల పాటు జరిగిన ఘర్షణల నేపథ్యంలో దేశ భద్రత దృష్ట్యా విచారణను వాయిదా వేయాలని న్యాయవాదులు కోరారు.

పార్లమెంట్ సభ్యుల ఆగ్రహం

అవినీతి కేసులో తనపై జరుగుతున్న విచారణను నిలిపివేసేలా నెతన్యాహూ ప్రాంతీయ ఘర్షణలను సాకుగా చూపుతున్నారని ఇజ్రాయిల్ పార్లమెంట్ సభ్యులు విమర్శించారు. ఇజ్రాయిల్‌తో పాటు తమ చిన్నారుల భవిష్యత్తును నెతన్యాహూ ఫణంగా పెడుతున్నారని డెమొక్రాట్స్ పార్టీ సభ్యుడు నామా లజీమి ఆగ్రహం వ్యక్తం చేశారు.

నెతన్యాహూ ఇజ్రాయిల్ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని యెష్ అతిద్ పార్టీ సభ్యుడు కరైన్ ఎల్హరార్ విమర్శించారు. నెతన్యాహూ రాజీనామాకు ఇదే సమయమని మాజీ ప్రధాని నఫ్తాలీ బెన్నెట్ హితవు పలికారు. 'ఆయన ఇప్పటికే 20 సంవత్సరాలు పదవిలో ఉన్నారు. ఇది చాలా ఎక్కువ. ఇజ్రాయిల్ సమాజం విడిపోవడానికి ఆయనే బాధ్యుడు' అని అన్నారు. ఎన్నికలలో నెతన్యాహూను మరోసారి ఢీకొనేందుకు ఆయన సిద్ధపడుతున్నారు.

అవినీతి ఆరోపణలకు సంబంధించి ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూపై విచారణ ఓ 'ఉన్మాద చర్య' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అదుపు తప్పిన ప్రాసిక్యూటర్లు బిబి నెతన్యాహూ విషయంలో ఉన్మాదంతో వ్యవహరిస్తున్నారు. వారి చేష్టలు మధ్యప్రాచ్యంలో శాంతి ప్రయత్నాలకు విఘాతం కలిగిస్తాయి' అని తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెట్టారు.

'ఇజ్రాయిల్‌ను రక్షించేందుకు, ఆ దేశానికి మద్దతుగా నిలిచేందుకు అమెరికా ఏటా అనేక బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. ఇజ్రాయిల్ అధికారులు ఇలాగే వ్యవహరిస్తే ఆ మద్దతుకు కట్టుబడి ఉండబోము' అని ట్రంప్ హెచ్చరిక ధోరణిలో చెప్పారు.

ఆ.. ఓటర్లు ఎలాంటి పత్రాలు ఇవ్వనక్కర్లేదు

- బీహార్‌లో ఎస్ఐఆర్‌పై ఇసి స్పష్టత

న్యూఢిల్లీ : బీహార్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై ఎన్నికల కమిషన్ స్పష్టత ఇచ్చింది. 1987 తరువాత జన్మించిన ఓటర్లు తమ తల్లిదండ్రుల పేర్లు 2003 ఓటర్ల జాబితాలో ఉంటే వారు ఏ విధమైన పత్రాలు సమర్పించనవసరం లేదని ఇసి సోమవారం ప్రకటించింది. 4.96 కోట్ల మంది ఓటర్ల వివరాలతో కూడిన 2003 బీహార్ ఓటర్ల జాబితాను తమ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు ఎన్నికల కమిషన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబితాను అన్ని బూత్ లెవల్ అధికారులకు హార్డ్ కాపీలో అందుబాటులో ఉంచడంతోపాటు, ఓటర్లు డౌన్‌లోడ్ చేసుకుని, ఉపయోగించుకునే విధంగా అందుబాటులో ఉంచినట్లు ఇసి తెలిపింది. 2003 బీహార్ ఓటర్ల జాబితాలో పేరు లేని ఎవరైనా తమ తల్లి లేదా తండ్రికి సంబంధించిన ఇతర పత్రాలను అందించడం కంటే 2003 ఓటర్ల జాబితాను ఉపయోగించవచ్చని ఎన్నికల సంఘం తెలిపింది. 1987 తరువాత జన్మించిన వారు తల్లి లేదా తండ్రికి సంబంధించిన వేరే ఏ ఇతర పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. జూన్ నెల ప్రారంభంలో ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. 1987, జూలై 1కి ముందు జన్మించిన వారు తమ పుట్టిన తేదీ, ప్రదేశాన్ని నిర్ధారించే ఏదైనా ప్రభుత్వ పత్రం అవసరం. 1987, జూలై 1 నుండి 2002 డిసెంబరు 2 మధ్య జన్మించిన వారు తమ పుట్టిన ప్రదేశం, తేదీని రుజువు చేసే డాక్యుమెంట్‌తో పాటు తల్లిదండ్రుల పత్రాలు కూడా ఇవ్వాలి. 2004 డిసెంబరు 2 తర్వాత జన్మించిన వారు తమ పుట్టిన ప్రదేశం, తేదీని రుజువు చేసే పత్రాలతో పాటు, తల్లిదండ్రులిద్దరివీ ఇవ్వాలి. ఇసిఐ మార్గదర్శకాలపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఇది ఎన్‌సిఆర్‌ను దొడ్డిదారిన ప్రవేశపెట్టడమేనని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి.

కేసు కొట్టేయండి : హైకోర్టులో కాసు పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

తమపై సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు ఈ నెల 18న పెట్టిన ఎఫ్ఐఆర్‌ను డిస్మిస్ చేయాలంటూ మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేంద్రరెడ్డి, అన్నాబత్తుని శివకుమార్, వైసిపి అధికార ప్రతినిధి యనమల సాయి నాగార్జున హైకోర్టును ఆశ్రయించారు. తుది ఉత్తర్వుల జారీలోగా కేసులో తదుపరి చర్యలన్నీ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. దీనిని మంగళవారం హైకోర్టు విచారణ చేయనుంది.

కృష్ణంరాజుకు బెయిల్

జర్నలిస్ట్ వివిఆర్ కృష్ణంరాజుపై తుళ్లూరు పోలీసులు నమోదు చేసిన కేసులో హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 'రూ.10 వేలతో పూచీకత్తులు సమర్పించాలి. దర్యాప్తునకు సహకరించాలి, వారంలో ఓ రోజు దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలి' అని జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి షరతులు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజు వ్యాఖ్యలపై టిడిపి నాయకులు కంభంపాటి శిరీష తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన కేసులో రాజు కింది కోర్టు ఆదేశాల మేరకు జైల్లో ఉన్నారు. రాజు చేసిన వ్యాఖ్యల వీడియోలను పెన్ డ్రైవ్‌లో కోర్టు ముందుంచినట్లు అదనపు పిపి చెప్పారు. మీడియా సంస్థ నుంచి పిటిషనర్‌కు నగదు చెల్లింపులు జరిగాయన్నారు. బెయిల్ ఇవ్వాలని రాజు న్యాయవాది కోరారు.

పిఎస్ఆర్ ఇతర అధికారుల కేసు విచారణ వాయిదా

సినీనటి కాదంబరి జత్వానీ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం పిఎస్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్నీ, పోలీసు అధికారులు హనుమంతరావు, సత్యనారాయణ వేసిన పిటిషన్లపై విచారణ జులై 21కి వాయిదా పడింది. జత్వానికి వ్యక్తిగతంగా నోటీసు అందజేయాలని పిఎస్ఆర్ న్యాయవాదిని ఆదేశించింది. జత్వానీ కౌంటర్ వేయాలని జస్టిస్ నూనెపల్లి హరినాథ్ ఆదేశించారు. తమపై కేసు కొట్టేయాలంటూ వారు వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు.

దీక్షలో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలి

- సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం నాటికి 1600వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రతినిధులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సముద్ర తీర ప్రాంతంలో ఉన్న స్టీల్ ప్లాంట్ మూతబడిన సందర్భాలు ప్రపంచంలో ఎక్కడా లేవన్నారు. సముద్రం ద్వారా విదేశీ ఎగుమతులు, దిగుమతులు జరగడం వల్ల ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. ఇటువంటి పరిశ్రమలపై ప్రయివేటు గుత్త పెట్టుబడుదారులు అధిక ఆసక్తిని చూపుతారని, వారు పరిశ్రమను తమ వశం చేసుకోవడానికి ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి చేసి అనునిత్యం ప్రయత్నిస్తూనే ఉంటారని చెప్పారు. అందులో భాగంగానే నేడు స్టీల్ ప్లాంట్‌లో కార్మికుల కుదింపు, సొంత గనులను కేటాయించకపోవడం, అనేక నిర్బంధాలు, ఆంక్షలతో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటంపై ఉక్కు పాదం మోపడం తదితరాలు జరుగుతున్నాయని వివరించారు. వీటిని ఎదుర్కొంటూ పరిరక్షణ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్.వెంకట్రావు, అప్పారావు, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, వివి రమణ తదితరులు పాల్గొన్నారు.

సుంకాల గడువును పొడిగించే యోచన లేదు : ట్రంప్

వాషింగ్టన్ : వాణిజ్య భాగస్వాములపై విధించిన సుంకాల అమలును 90 రోజుల పాటు వాయిదా వేస్తూ గతంలో ఇచ్చిన గడువును తిరిగి పొడిగించే ఆలోచన ఏదీ లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. సుంకాల విధింపును ఆయన ఈ నెల 9వ తేదీ వరకూ వాయిదా వేసిన విషయం తెలిసిందే. గడువు పొడిగించే అవసరం ఉన్నదని తాను భావించడం లేదని ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ స్పష్టం చేశారు. సుంకాలపై వివిధ దేశాలకు త్వరలోనే లేఖలు పంపుతామని తెలిపారు. 'మమ్మల్ని ఇతర దేశాలు.. అవి మంచివైనా, చెడ్డవైనా... ఏ విధంగా చూస్తున్నాయో పరిశీలిస్తాం. మేము కొన్ని దేశాలను పట్టించుకోము' అని అన్నారు. వివిధ దేశాలకు అమెరికా ప్రభుత్వం పంపుతున్న లేఖల్లో ఏముందంటే...'అభినందనలు. అమెరికాలో వ్యాపారం చేసేందుకు మిమ్మల్ని అనుమతిస్తున్నాం. మీరు 25 శాతమో లేదా 35 శాతమో లేదా 50 శాతమో లేదా 10 శాతమో సుంకం చెల్లించాల్సి ఉంటుంది'. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోని దేశాలపై అధిక సుంకం విధిస్తారు. మొత్తంగా 200 దేశాలు ఉన్నాయని, వాటన్నింటితోనూ మాట్లాడలేమని ట్రంప్ చెప్పారు. 90 రోజుల గడువులో 90 దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని తొలుత అమెరికా అనుకుంది. భారత్‌తో ఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికా అనేక కీలక డిమాండ్లు చేసింది. మనదేశ ప్రయోజనాలకు భిన్నంగా ఉండటంతో ప్రతిష్టంభన నెలకొంది.

గడువు లోగానే విభేదాలను పరిష్కరించుకునేందుకు భారత ప్రతినిధి బృందం వాషింగ్టన్‌లోనే ఉంటూ ప్రయత్నాలు కొనసాగిస్తోంది. భారత్, అమెరికా అధికారుల మధ్య గత నెల 27వ తేదీ వరకూ చర్చలు జరగాల్సి ఉంది. మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదురుతుందేమోన్న ఆశతో భారత ప్రతినిధి బృందం తన వాషింగ్టన్ పర్యటనను కొనసాగిస్తోంది.

భారత్‌పై అదనంగా 26 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామని అమెరికా ఏప్రిల్ 2న ప్రకటించింది. ఈ అదనపు సుంకాల నుండి పూర్తి మినహాయింపు ఇవ్వాలని భారత్ కోరుతోంది. సుంకాల విధింపుకు 90 రోజుల విరామం ప్రకటించిన అమెరికా, అప్పటికే విధించిన పది శాతం బేస్‌లైన్ టారిఫ్‌ను కొనసాగిస్తోంది. ఈ నెల 8వ తేదీ నాటికి చర్చలు ఫలప్రదం కాని పక్షంలో మన దేశానికి మరిన్ని టారిఫ్ ఒత్తిడులు ఎదురవుతాయి.

మళ్లీ దాడి జరగదని హామీ ఇస్తేనే చర్చలు

- తేల్చి చెప్పిన ఇరాన్

లండన్ : ఇరాన్‌పై మరోసారి దాడులు జరగబోవని అమెరికా స్పష్టం చేస్తే తప్ప రెండు దేశాల మధ్య దౌత్య చర్చలు పునరుద్ధరించలేమని ఇరాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి మజిద్ తక్త్-రవన్చి తేల్చి చెప్పారు. ఇరాన్‌కి చెందిన మూడు అణు స్థావరాలపై దాడులు చేసిన వారం తర్వాత తాము ఇరాన్‌తో చర్చలకు సిద్ధమని అమెరికా సంకేతాలు ఇచ్చిందని అన్నారు. చర్చలు జరిగే తేదీని కానీ, చర్చలకు అనుసరించాల్సిన పద్ధతులకు కానీ ఇంతవరకు తాము అంగీకరించలేదని మజిద్ తెలిపారు. తమ ప్రశ్నకు ముందు సమాధానం రావాలని, అప్పుడే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. చర్చలు జరుపుతున్నప్పుడు మళ్లీ ఇటువంటి దురాక్రమణ చర్యలు పునరావృతమవుతాయా అని ఆయన ప్రశ్నించారు. కీలకమైన ఈ ప్రశ్నకు అమెరికా స్పష్టమైన సమాధానం చెప్పాల్సి వుందన్నారు. యురేనియంను శుద్ధి చేసుకోవడానికి ఇరాన్‌ను అనుమతించాల్సిందేనని అన్నారు. ఏ స్థాయి, సామర్థ్యాల వరకు అనుమతించాలనేది కావాలంటే చర్చించుకోవచ్చన్నారు. యురేనియం శుద్ధి ఆపడానికి అంగీకరించకపోతే బాంబులువేస్తాం అనేది ఆటవిక న్యాయమని అన్నారు. ఈ నెల ఆరంభంలో ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా, ఇరాన్ చర్చలు జరుపుతుండగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇజ్రాయిల్, ఇరాన్‌పై దాడులకు దిగింది. ఈ నెల 21న అమెరికా, ఇరాన్‌కి చెందిన మూడు అణు కేంద్రాలపై దాడులు చేసింది.

ఇరాన్ మృతులు 935

ఇజ్రాయిల్‌తో జరిగిన యుద్ధంలో మరణించిన వారి సంఖ్య 935 అని ఇరాన్ సోమవారం అధికారికంగా ప్రకటించింది. వీరిలో సామాన్యపౌరులు ఎంతమంది, సైనికులు ఎంతమంది అన్న వివరాలను ప్రభుత్వ వార్తా సంస్థ ఇర్నా వెల్లడించలేదు. మరణించిన వారిలో 132మంది మహిళలు, 38మంది చిన్నారులు వున్నారని తెలిపింది.

మీడియా వార్తలను కొట్టిపారేసిన ట్రంప్

ఇరాన్‌తో తాను మాట్లాడలేదని, ఆ దేశానికి సాయం చేస్తానని చెప్పలేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టం చేశారు. ఆ మేరకు వస్తున్న మీడియా వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఖమేనీపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా ఇరాన్ దీటుగానే స్పందించింది. డాడీ వద్దకు పరుగులు పెట్టడం తప్ప ఇజ్రాయిల్‌కు మరో మార్గం లేదని వ్యాఖ్యానించింది.

గోప్యతా హక్కుల ఉల్లంఘన

- ట్రంప్ నూతన పౌరసత్వ వ్యవస్థపై సర్వత్రా ఆందోళన!

వాషింగ్టన్ : ఓటరు పౌరసత్వాన్ని నిర్ధారించుకునేందుకు ఉద్దేశించిన అమెరికా మొదటి జాతీయ డేటాబేస్‌ను ట్రంప్ ప్రభుత్వం రూపొందించింది. దీని పట్ల గోప్యతా నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం (డిహెచ్ఎస్), డోజ్ కలిసి అభివృద్ధిపరిచిన ఈ కొత్త వ్యవస్థ, సామాజిక భద్రతా విభాగం, అమెరికా ఇమ్మిగ్రేషన్ రికార్డుల నుండి వచ్చిన డేటాతో ఓటరు జాబితాలను పరిశీలించుకోవడానికి రాష్ట్ర, కౌంటీ స్థాయి ఎన్నికల అధికారులను అనుమతిస్తుంది. అమెరికా పౌరసత్వం, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సిఐఎస్) ఈ కొత్త వ్యవస్థను నిర్వహిస్తుంది. ఈ వ్యవస్థ దేశంలోనే మొదటి కేంద్రీకృత పౌరసత్వ జాబితాకు ప్రాతినిధ్యం వహిస్తోంది. అంటే జాతీయ ఓటరు రిజిస్ట్రీగా పనిచేస్తుందని నేషనల్ పబ్లిక్ రేడియో (ఎన్‌పిఆర్) ఆదివారం ఒక నివేదికలో పేర్కొంది. అమెరికా మైగ్రేంట్ల వేధింపులు, పెద్ద ఎత్తున దేశం నుండి పంపివేయడం వంటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ఓటరు పౌరసత్వాన్ని నిర్ధారించుకోవడానికి దేశవ్యాప్తంగా ఈ డేటాబేస్‌ను ఏర్పాటు చేశారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో ఓటరు అవకతవకలు బాగా జరిగాయని ట్రంప్ పదేపదే చెబుతూ వస్తున్నారు. అటువంటి అవకతవకలు ఏమైనా వుంటే వాటిని సత్వరమే నిర్మూలించేందుకు తమ సంస్థ పనిచేస్తుందని యుఎస్‌సిఐఎస్ ప్రతినిధి మాథ్యూ ట్రాగెసర్ చెప్పారు. అమెరికా వంటి స్వేచ్ఛా సమాజంలో అమెరికన్లు తమ రోజువారీ జీవితంలో నిర్దిష్టమైన గోప్యతా హక్కులను కొనసాగించాలని భావిస్తారని బైపార్టిజాన్ పాలసీ సెంటర్‌లో రిపబ్లికన్ సీనియర్ ఫెలో కిమ్ వైమన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కొత్త డేటాబేస్‌ను చాలా త్వరగా, ప్రజలతో ఎలాంటి ప్రమేయం లేకుండా రూపొందించడం పట్ల గోప్యతా నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పౌరులు, మైగ్రేంట్ల డేటాను భవిష్యత్తులో ఉపయోగించుకునే తీరు పట్ల పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఎన్ఇపి దేశానికి ప్రమాదం

- జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయం
- ఆర్‌ఎస్‌ఎస్ 'ఆదేశానుసారం' బిజెపి ఈ విధానాన్ని అమలు చేస్తోంది
- బహిరంగ సభలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

కోజికోడ్ నుంచి ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి : జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) దేశానికి ప్రమాదకరమని, అందుకే కేరళ ఎన్ఇపిని అమలు చేయడం లేదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టం చేశారు. ఎన్ఇపితో భవిష్యత్ తరాలను తప్పుదోవ పట్టిస్తోందని పేర్కొన్నారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఎస్ఎఫ్ఐ 18వ అఖిల భారత మహాసభ ముగింపు సందర్భంగా సోమవారం కోజికోడ్‌లోని బీచ్ ఫ్రీడమ్ స్క్వేర్ (కెవి సుధీష్ నగర్) మైదానంలో జరిగిన ఎస్ఎఫ్ఐ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ప్రైవేటీకరణ, సరళీకరణ, కాషాయీకరణ విధానాలను అనుసరించని కేరళ ముందుకు సాగడం లేదని స్పష్టం చేశారు. కేంద్రం పాఠ్యపుస్తక సవరణను తాము అంగీకరించలేదని, తొలగించబడిన భాగాలను చేర్చామని పేర్కొన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం తమపై ప్రతీకారం తీర్చుకుంటోందని చెప్పారు. మొత్తం విద్యా రంగాన్ని కాషాయీకరించే ప్రయత్నం జరుగుతోందని, చరిత్రను వక్రీకరించి పాఠ్యాంశాలను మారుస్తున్నారని విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆదేశాల ప్రకారం బిజెపి ప్రభుత్వం దేశ ఉనికిని ప్రమాదంలో పడేసే వైఖరిని తీసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకమని, భారత దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పే కీలక అంశాలను రాజ్యాంగం నుంచి తొలగించాలని బహిరంగంగా డిమాండ్ చేస్తోందని విమర్శించారు. అవి దేశ సాధారణ స్వభావాన్ని మారుస్తున్నాయని, ప్రత్యేకతను చాటి చెప్పేలేవని అన్నారు.

బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ విద్యా విధానాన్ని కేరళ ఆమోదించడం లేదని స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలకు తప్పుడు సమాచారాన్ని అందించే ఎన్ఇపి "దేశానికి ప్రమాదం కలిగిస్తుంది" అని ఆయన విమర్శించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎటువంటి పాత్ర పోషించని ఆర్‌ఎస్‌ఎస్ "ఆదేశానుసారం" బిజెపి ఈ విధానాన్ని అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. "దేశ వాస్తవ చరిత్రను విద్యార్థులకు బోధిస్తే బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ అసౌకర్యంగా భావిస్తారు. కాబట్టి, దాని మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన స్వాతంత్ర్య పోరాటాన్ని వేరే విధంగా చూపేందుకు ప్రయత్నిస్తున్నారు. అండమాన్ జైలు నుంచి విడుదలయ్యేందుకు బ్రిటిష్ అధికారులకు క్షమాభిక్ష పిటిషన్లు రాసిన విడి సావర్కర్‌ను ధైర్యవంతుడిగా చిత్రీకరిస్తున్నారు. మహాత్మా గాంధీని వేరే కోణంలో చూపిస్తున్నారు. ఆయనను హత్య చేసిన నాథూరాం వినాయక్ గాడ్సేను కీర్తిస్తున్నారు" అని విజయన్ విమర్శించారు. ఇటలీలో బెనిటో ముస్సోలినీ నేతృత్వంలోని నేషనల్ ఫాసిస్ట్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని, జర్మనీలో అడాల్ఫ్ హిట్లర్ నేతృత్వంలోని నాజీ పార్టీ రాజకీయ ఆదర్శాలను కూడా ఆర్‌ఎస్‌ఎస్ అనుసరిస్తోందని చెప్పారు.

'ఆర్‌ఎస్‌ఎస్ రెండో చీఫ్ ఎంఎస్ గోల్వాల్కర్ తన పుస్తకం బంచ్ ఆఫ్ థాట్స్‌లో క్రైస్తవులు, ముస్లిములు, కమ్యూనిస్టులను దేశ ప్రధాన అంతర్గత శత్రువులుగా అభివర్ణించారు.

ఇది నాజీ పార్టీ యూదులు, బోల్షెవిక్‌లను జర్మనీకి ప్రధాన ముప్పుగా వర్ణించిన దాని నుండి కాపీ చేయబడింది. జర్మనీలో యూదులు మైనారిటీలు, అక్కడి కమ్యూనిస్టులను అప్పట్లో బోల్షెవిక్‌లు అని పిలిచేవారు. ఇది ప్రతిచోటా మైనారిటీల పట్ల ఆర్‌ఎస్‌ఎస్ విధానాన్ని స్పష్టం చేస్తుంది' అని ఆయన అన్నారు. జర్మనీ అంతర్గత సమస్యలకు పరిష్కారంగా "హిట్లర్ యూదుల మారణహోమానికి ఆర్‌ఎస్‌ఎస్ మద్దతు ఇచ్చింది" అని పినరయి విజయన్ విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ భారతదేశ వారసత్వం, లేదా చరిత్ర నుండి వచ్చినది కాదని, హిట్లర్ ఆలోచన నుంచి వచ్చిందని ఆయన అన్నారు. జర్మన్ 'హోలోకాస్ట్' నమూనా అనుసరణకు అర్హమైనదని ఆర్‌ఎస్‌ఎస్ చెప్పిందని ఆయన అన్నారు. "ఆర్‌ఎస్‌ఎస్, జియోనిస్టులు కవలలు" అని పినరయి విజయన్ విమర్శించారు. భారతదేశ సామ్రాజ్యవాద వ్యతిరేక విదేశాంగ విధానాన్ని నిరుగార్చడంలో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు చూపిన మార్గాన్ని బిజెపి అనుసరించిందని అన్నారు.

విద్యార్థి శక్తి ముందు సంఘ్ పరివార్ లొంగిపోవాల్సిందే : ఆర్ అరుణ్‌కుమార్

సంఘ్ పరివార్ విధించిన మతతత్వ విధానాలు విద్యార్థి శక్తి ముందు లొంగిపోవాల్సి వస్తుందని ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షుడు ఆర్. అరుణ్‌కుమార్ అన్నారు. కేరళ అనుసరిస్తున్న ప్రత్యామ్నాయాలు దేశానికి మార్గం చూపుతాయని చెప్పారు. పోరాట కొలిమిలో సమాన బలంతో బాలికలు బాలురు ముందు వరుసలో చేరుతున్నారని అన్నారు. గుజరాత్‌లో సంఘ్ పరివారాన్ని ఓడించి పంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన సత్యేష్ లేవా, జెఎన్‌యులో సంఘ్ పరివార్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడుతున్న ఐషే ఘోష్ వంటి ఎస్ఎఫ్ఐ నేతలు ఈ వరుసలో ఉన్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకురాలు సత్యేష్ లేవా విజయం చిన్నదే అయినప్పటికీ, ప్రతిఘటన శక్తులు గుజరాత్ చరిత్రలోనే ఆర్‌ఎస్‌ఎస్, బిజెపికి సవాల్ విసురుతున్నాయని అన్నారు. మోడీ, షా రాసిన స్క్రిప్ట్‌ను మార్చుతామని పేర్కొన్నారు. ఐషే ఘోష్ చాలా బలహీనంగా కనిపిస్తుందని, కానీ ఎబివిపి గూండాల లాఠీలను ఎదిరించి నిలబడిందని అన్నారు. సమాజ క్షేమానికి మహిళలు ఏం చేయలేరు, వారు బలహీనులు అనే ప్రచారం తప్పని ఎస్ఎఫ్ఐ విద్యార్థినులు స్పష్టం చేశారని అన్నారు. సమాజ మార్పునకు అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలు కూడా పని చేస్తారనేది స్పష్టం అయిందన్నారు.

జనసంద్రంగా కోజికోడ్ ఫ్రీడమ్ స్క్వేర్ బీచ్

కోజికోడ్ నుండి ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి : మతతత్వం, ద్వేషాన్ని అనుమతించబోమని ఎస్ఎఫ్ఐ నేతలు నొక్కి చెప్పారు. అధ్యయనం, పోరాటం నినాదాలతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య, సోషలిజం లక్ష్యాలతో నక్షత్రాలతో నిండిన జెండాలను భుజాలపై మోసుకెళ్లిన పదివేల మందితో కూడిన విద్యార్థి మహా ప్రదర్శనతో కోజికోడ్ నగరం తెల్లని కాంతి సముద్రంలా మారింది. ఎస్ఎఫ్ఐ 18వ అఖిల భారత మహాసభ భారతదేశ భవిష్యత్తు నాయకులమని ప్రకటించుకున్న విద్యార్థుల మహోన్నతమైన ర్యాలీతో ముగిసింది. పోరాట జెండాను ఎగురవేశారు. చరిత్ర, కళ, సంస్కృతిని మిళితం చేసే కోజికోడ్ నేలపై పోరాట పటిమను మరింత బలోపేతం చేస్తామని, నూతన భారతదేశం కోసం పోరాడతామని విద్యార్థి నేతలు ప్రతిజ్ఞ చేశారు. ఎర్రని నక్షత్రంతో కూడిన తెల్ల జెండాలను మోసుకెళ్లిన వేలాది మంది క్యాంపస్‌లలో మతతత్వం, ద్వేషాన్ని అనుమతించబోమని ఐక్యతా రాగం వినిపించారు. మలబార్ క్రిస్టియన్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన మహా ప్రదర్శన కిలోమీటర్ల పొడవున నగరం మొత్తం చుట్టూ బీచ్ ఫ్రీడమ్ స్క్వేర్ (కెవి సుధీష్ నగర్) మైదానంలో ముగిసింది. బ్యాండ్ మేళం, కలరిపయట్టు ప్రదర్శనతోపాటు, మహాసభ ప్రతినిధులు తమ తమ రాష్ట్రాల పాటలు, నినాదాలు, నృత్యాలతో బారులు తీరారు. ఆయా వీధుల్లో రోడ్డుకు ఇరువైపులా వందలాది మంది ప్రజలు ర్యాలీకి ఆహ్వానం పలికారు. విద్యార్థుల ప్రవాహంతో, సముద్ర తీరంలో జరిగిన బహిరంగ సభ జనసంద్రంగా మారింది. 50 వేల మందితో జరిగిన భారీ బహిరంగ సభను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభించారు. చారిత్రక నేలపై జరిగిన నాలుగు రోజుల అఖిల భారత మహాసభ, గత పోరాటాల జ్ఞాపకాల బలంతో కొత్త యుగంలో విద్యా హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాట యోధులుగా మారాలని పిలుపునిచ్చింది. ఎస్ఎఫ్ఐ అఖిల భారత నూతన అధ్యక్షులు ఆదర్శ్ ఎం సాజి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు ఆర్ అరుణ్ కుమార్, విపి సాను, మాజీ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్, సహాయ కార్యదర్శులు ఐషే ఘోష్, సత్యేష్ లేవా, అమరవీరుడు ధీరజ్ తండ్రి రాజేంద్రన్, ఆహ్వానసంఘం అధ్యక్షులు, రాష్ట్ర మంత్రి మహ్మద్ రియాజ్ మాట్లాడారు. కొత్తగా ఎన్నికైన అఖిల భారత ఆఫీస్ బేరర్లను బహిరంగ సభకు పరిచయం చేశారు. నూతన ప్రధాన కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య సభకు స్వాగతం పలికారు. కేరళ రాష్ట్ర కార్యదర్శి పిఎస్ సంజీవ్ ధన్యవాదాలతో సభ ముగిసింది.

అవినీతిపై ఆగని విద్యార్థుల పోరాటం

- దేశమంతటా ఆందోళనలు
- ప్రభుత్వ తీరు పట్ల ఆగ్రహం
- నిరసనతో అట్టుడుకుతున్న సెర్బియా నగరాలు

బెల్గ్రేడ్ : అవినీతికి వ్యతిరేకంగా సెర్బియా విద్యార్థుల ఆందోళనలు ఉధృతమయ్యాయి. రాజధాని బెల్గ్రేడ్‌తో సహా పలు నగరాల్లో వేలాది మంది నిరసనకారులు ఆదివారం రాత్రి ప్రధాన రహదారులను దిగ్బంధించారు. అధ్యక్షుడు అలెక్సాండర్ వూసిక్‌ను తొలగించాలని, త్వరగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా భారీ ర్యాలీలు నిర్వహించారు. లక్షలాది ప్రజలు పాల్గొన్నారు. పోలీసులు వీరిని అడ్డుకుని వందలాది మందిని అక్రమంగా అరెస్టులు చేశారు. ఇది మరింత ఉద్రిక్తతలకు దారి తీసింది. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసుల చర్యలను నిరసిస్తూ రోడ్లపై బైటాయించారు. పోలీసులు వారిపై బాష్పవాయువులు, పెప్పర్ స్ప్రేలు ఉపయోగించి చెదరగొట్టేందుకు ప్రయత్నించారని, ఇతర చిన్న నగరాలకు ఆందోళనలు వ్యాపించాయని సెర్బియా మీడియా వెల్లడించింది..

ఈ నిరసనలు 2024 నవంబర్‌లో రైల్వేస్టేషన్ పైకప్పు కూలి 16 మంది మరణించిన ఘటన అనంతరం మొదలైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదానికి ప్రభుత్వ అవినీతి, నిర్లక్ష్యమే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. అరెస్ట్ అయిన విద్యార్థులు, ఇతర నిరసనకారులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధ్యక్షుడు వూసిక్ త్వరగా ఎన్నికలు నిర్వహించే డిమాండ్‌ను తిరస్కరించారు. నిరసనల వెనుక విదేశీ శక్తులున్నాయని, ఇవి దేశంలో "టెర్రర్" సృష్టిస్తున్నాయని ఆరోపించారు. నిరసనల్ని అణిచివేస్తామని, "సెర్బియా గెలిచింది, హింసతో దాన్ని ఓడించలేరు" అని ఆయన మీడియాలో ప్రసంగించారు. ఎనిమిది నెలల నుండి కొనసాగుతున్న ఈ ఉద్యమానికి యూనివర్శిటీ విద్యార్థులు నాయకత్వం వహిస్తున్నారు. వారి నాయకత్వంలో సెర్బియా ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రారంభమైన ఉద్యమం రాజకీయ మార్పు దిశగా మలుపు తిరిగిందని. రానున్న కాలంలో అనేక మార్పులుకు ఈ ఉద్యమం దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

పారిశ్రామికోత్పత్తి నేలచూపులు

- మేలో ఐఐపి 1.2 శాతానికి పరిమితం
- తొమ్మిది నెలల కనిష్టానికి పతనం
- తయారీ, మైనింగ్, విద్యుత్ రంగాలు వెలవెల

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. డిమాండ్ సన్నగిల్లడంతో పారిశ్రామిక ఉత్పత్తుల విక్రయాలు పడిపోతున్నాయి. ప్రజల ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, వ్యయాలు పెరగడంతో కొనుగోళ్లు పడిపోతున్న ఫలితంగా మేలో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) తొమ్మిది నెలల కనిష్టానికి క్షీణించింది. కేంద్ర గణాంకాల శాఖ సోమవారం ఇచ్చిన నివేదిక ప్రకారం.. ముఖ్యంగా తయారీ, విద్యుత్, మైనింగ్ రంగాలు పడకేయడంతో గడిచిన మేలో ఐఐపి 1.2 శాతానికి పతనమైంది. ఇది తొమ్మిది నెలల కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. 2024 ఇదే మే నెలలో ఐఐపి వృద్ధి 6.3 శాతం శాతంగా చోటు చేసుకుంది. దీంతో పోల్చితే అమాంతం పతనమయ్యింది.

ఎన్ఎస్ఒ రిపోర్ట్ ప్రకారం.. గత నెలలో తయారీ రంగం వృద్ధి 2.6 శాతానికి పరిమితమైంది. ఈ రంగం 2024 ఇదే నెలలో 5.1 శాతం పెరుగుదలను సాధించింది. ఇదే సమయంలో గనుల రంగం 6.66 శాతం వృద్ధిని సాధించగా.. గడిచిన మే నెలలో 0.1 శాతానికి క్షీణించింది. విద్యుత్ రంగం ఉత్పత్తి 5.8 శాతం పెరిగింది. గతేడాది ఇదే నెలలో విద్యుత్ రంగం ఏకంగా 13.7 శాతం వృద్ధిని కనబర్చింది. 2025 ఏప్రిల్‌లో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం మాత్రం 14.1 శాతం వృద్ధిని కనబర్చింది. ఇది ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 2.6 శాతంగా ఉంది. గడిచిన మే నెలలో కాస్మోటిక్స్, ఆహారం, పానీయాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 2.4 శాతానికి పడిపోయింది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 2.8 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 6.3 శాతంగా చోటు చేసుకుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి మే కాలంలో స్థూలంగా పారిశ్రామిక ఉత్పత్తి సూచీ 1.8 శాతానికి పతనమైంది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో ఏకంగా 5.6 శాతం వృద్ధి చోటు చేసుకుంది. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామికోత్పత్తి సూచీ పడిపోవడం, అమెరికా వాణిజ్య టారిఫ్ ప్రతికూల పరిణామాలు ఉపాధి, ఆదాయాలను దెబ్బతీయనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పథకం ప్రకారమే అత్యాచారం

- మొదటి రోజు నుంచే బాధితురాలిపై వేధింపులు
- నిందితులకు లైంగిక వేధింపుల చరిత్ర ఉంది
- కొల్‌కతా అత్యాచార ఘటనపై పోలీసుల వెల్లడి

కొల్‌కతా : ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే కొల్‌కతాలోని న్యాయ కళాశాల విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిపారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో అరెస్టు చేసిన నలుగురు నిందితులలో ముగ్గురికి లైంగిక వేధింపుల చరిత్ర ఉన్నదని చెప్పారు. కళాశాలలో విద్యార్థిని ప్రవేశించిన మొదటి రోజు నుండే ఆమెను నిందితులు టార్గెట్ చేసుకున్నారని వివరించారు. 'ఈ వ్యవహారం మొత్తం పథకం ప్రకారమే జరిగింది. బాధితురాలిపై లైంగిక వేధింపులు జరిపేందుకు ముగ్గురు నిందితులు అనేక రోజుల పాటు పథకం పన్నారు. బాధితురాలు కళాశాలలో ప్రవేశం పొందిన మొదటి రోజు నుంచే ప్రధాన నిందితుడు ఆమెను లక్ష్యంగా చేసుకున్నాడు' అని పోలీస్ అధికారిని ఉటంకిస్తూ పిటిఐ వార్తా సంస్థ సోమవారం తెలిపింది.

తొమ్మిది మంది సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ కేసును విచారిస్తోంది. నిందితులైన మనోజిత్ మిశ్రా, ప్రతిమ్ ముఖర్జీ, జాయిద్ అహ్మద్‌లు గతంలో కూడా అదే కళాశాలకు చెందిన విద్యార్థినులను లైంగికంగా వేధించారని సిట్ తేల్చింది. ఈ కేసులో నాలుగో నిందితుడు కళాశాల సెక్యూరిటీ గార్డు. విద్యార్థినులపై లైంగిక వేధింపులు జరిపినప్పుడు ముగ్గురు నిందితులు ఆ దృశ్యాలను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించే వారని, ఆ తర్వాత వాటిని చూపించి బాధితులను బ్లాక్‌మెయిల్ చేసేవారని పోలీసు అధికారి చెప్పారు. నిందితుల మొబైల్ ఫోన్ల కోసం కోల్‌కతా పోలీసులు గాలింపు జరుపుతున్నారు. ముఖర్జీ, అహ్మద్ ఇళ్లలో ఆదివారం సోదాలు జరిపారు. గత నెల 25న జరిగిన ఘటనకు సంబంధించిన వీడియో క్లిప్‌ను కూడా నిందితులు ఇతర గ్రూపులకు షేర్ చేసి ఉండవచ్చునని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.

సిట్ అధికారులు 25 మందికి పైగా వ్యక్తులతో కూడిన జాబితాను రూపొందించారు. వీరిలో ఘటన జరిగిన రోజు సాయంత్రం దక్షిణ కలకత్తా న్యాయ కళాశాల వద్ద పలువురు విద్యార్థులు కూడా ఉన్నారు. విచారణలో భాగంగా వీరిందరినీ ప్రశ్నిస్తామని, ఆ రోజు సాయంత్రం వారు ఏం చూసిందీ తెలుసుకుంటామని పోలీస్ అధికారి చెప్పారు.

జెఎన్‌యు విద్యార్థి నజీబ్ అహ్మద్ అదృశ్యం కేసు మూసివేత

ఢిల్లీ కోర్టు అనుమతి

న్యూఢిల్లీ : ఎబివిపి గూండాలతో ఘర్షణ తరువాత రోజు నుంచి కనిపించకుండా పోయిన జెఎన్‌యు విద్యార్థి నజీబ్ అహ్మద్ అదృశ్యం కేసు విచారణను సిబిఐ నిలిపివేయడానికి ఢిల్లీ కోర్టు సోమవారం అనుమతించింది. సిబిఐ సమర్పించిన మూసివేత నివేదికను అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ జ్యోతి మహేశ్వరి సోమవారం ఆమోదించారు. ఈ కేసులో ఏదైనా ఆధారాలు దొరికితే కేసును తిరిగి ప్రారంభించడానికి సిబిఐకి జడ్జి స్వేచ్ఛ ఇచ్చారు. జెఎన్‌యు మొదటి సంవత్సరం విద్యార్థి నజీబ్ అహ్మద్ 2016 అక్టోబర్ 15న అదృశ్యమయ్యారు. జెఎన్‌యు మహి-మాండ్వీ హాస్టల్ నుంచి అహ్మద్ కనిపించకుండా పోయారు. అంతకుముందు రోజు రాత్రి ఎబివిపి గూండాలు అహ్మద్‌తో ఘర్షణ పడ్డారు. ఈ కేసు ఢిల్లీ పోలీసులు తొలుత విచారణ జరిపారు. అనంతరం సిబిఐకి బదిలీ చేశారు. నిజానికి నజీబ్ అహ్మద్ ఆచూకీ కనుగొనడానికి ఎలాంటి ఆధారాలు లేవని చెబుతూ 2018 అక్టోబర్‌లోనే సిబిఐ తన దర్యాప్తును ముగించింది. ఢిల్లీ హైకోర్టు అనుమతితో ఈ ఏడాది ఏప్రిల్ ఈ కేసు ముగింపు నివేదికను కోర్టుకు సమర్పించింది. నజీబ్ అహ్మద్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. ఇది ఒక రాజకీయ కేసు అని, సిబిఐ తన యజమానుల (కేంద్ర ప్రభుత్వం) ఒత్తిడికి లొంగిపోయిందని విమర్శించారు.

రెచ్చిపోయిన ఇజ్రాయిల్!

- ఆస్పత్రి, స్కూళ్లు, ఇళ్లపై బాంబుల వర్షం!
- అల్ అక్సా ఆస్పత్రిలో విధ్వంసం
- గాజాలో జీవించే హక్కు లేకుండా పోయింది : ఐరాస ప్రత్యేక దూత

కైరో, గాజా, వాషింగ్టన్ : కాల్పుల విరమణకు చర్యలు తీసుకుంటామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటనలు చేస్తుండగా, ఇజ్రాయిల్ తన దాష్టీకాలను మరింత ఉధృతం చేస్తోంది. గాజా వ్యాప్తంగా వైమానిక దాడులకు పాల్పడి, ఆస్పత్రి, స్కూళ్లు, ఇళ్లపై బాంబుల వర్షం కురిపించింది. పెద్ద సంఖ్యలో ప్రజలను తరలిపోవాల్సిందిగా మిలటరీ ఆదేశాలు జారీ చేయడంతో పదాతిదాడులు ఉధృతమవుతాయనే భయాందోళనలు స్థానికుల్లో పెరిగాయి. ఆదివారం వందల సంఖ్యలో ప్రజలు సురక్షిత ప్రాంతాలను వెతుక్కుంటూ వెళ్లారు. సోమవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. సోమవారం తెల్లవారుజాము నుండి 48మంది పాలస్తీనియన్లను ఇజ్రాయిలీ బలగాలు పొట్టనబెట్టుకున్నాయి. డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. డెర్ అల్ బాలాహ్‌లోని అల్ అక్సా అమరవీరుల ఆస్పత్రిపై ఇజ్రాయిల్ బలగాలు దాడులు చేశాయి. ఆదివారం సాయంత్రం జరిగిన దాడిలో ఒక ఇల్లు ధ్వంసమైంది. అందులో ఆశ్రయం పొందుతున్న పదిహేను మంది నిర్వాసితులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో మహిళలు, చిన్నారులే సగం మంది ఉన్నారు.

ఇజ్రాయిల్ ఒప్పందం ఉల్లంఘించిన తరువాత 6,203 మంది మృతి

సుదీర్ఘకాలంగా ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ యుద్ధంలో గాజాలో ఇప్పటివరకు 56,531మంది మరణించారు. 1,33,642మంది గాయపడ్డారు. హమాస్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని మార్చి 18న ఉల్లంఘించిన నేపథ్యంలో జరిగిన దాడుల్లో ఇప్పటివరకు 6,203మంది పాలస్తీనియన్లు మరణించారు. 21,601మంది గాయపడ్డారు.

వైరల్ అయిన అల్ అక్సా ఆస్పత్రిపై విధ్వంసపు దాడి

సెంట్రల్ గాజాలోని అల్ అక్సా ఆస్పత్రిపై ఇజ్రాయిల్ అమానవీయ దాడితో అక్కడ తీవ్ర విధ్వంసం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆస్పత్రి వెలుపల శిబిరాలు వేసుకుని నివసిస్తున్న ప్రజలు ఈ దాడులతో భీతిల్లి పరుగులు పెట్టడం కనిపిస్తోంది. ఉత్తర గాజాలోని ఖాన్ యూనిస్ నగరంలో ఇజ్రాయిల్ బలగాలు పౌరనివాసాలపై ఎక్కడి కక్కడ దాడులు చేసి, నాశనం చేస్తున్నారు.

ఆసుపత్రిపై 12వ సారి దాడి

అల్ అక్సా ఆస్పత్రిని లక్ష్యంగా చేసుకుని ఇప్పటివరకూ 12 సార్లు దాడులు కొనసాగించడం పద్ధతి ప్రకారం జరిగిన నేరంగా గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం వ్యాఖ్యానించింది. ఆస్పత్రి సముదాయం లోపల టెంట్లు వేసుకుని జీవిస్తున్న వారిని కూడా యుద్ధ విమానాలు వదిలిపెట్టలేదు. గాజా నగరంలోని జీటూన్ శివార్లు ప్రాంతంలోకి ఇజ్రాయిల్ ట్యాంకులు చొచ్చుకువచ్చాయి. ఉత్తర ప్రాంతంలోని అనేక జిల్లాలపై దాడులకు పాల్పడ్డాయి. కాల్పుల విరమణ అని వార్తలు వింటున్నామని, ఇక్కడ విచ్చలవిడిగా చంపేస్తున్నారని స్థానికులు వాపోయారు. ఎక్కడ చూసినా పేలుళ్లు, చావులే కనిపిస్తున్నాయన్నారు.

గాజాలో జీవించే హక్కు లేకుండా పోయింది : ఐరాస ప్రత్యేక దూత

గాజాలో ఎక్కడా జీవించే హక్కు లేకుండా పోయిందని ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత ట్లాలెంగ్ మొఫోకెంగ్ వ్యాఖ్యానించారు. ఒక పద్ధతి ప్రకారం, ఉద్దేశపూర్వకంగా దాడులు జరుగుతున్నాయని, దాంతో గాజాలో ఆరోగ్య వ్యవస్థ నాశనమైందని విమర్శించారు. గాజాలో 85శాతం ఇజ్రాయిల్ మిలటరీ ఆధీనంలోనే వుందని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది.

ఒప్పందం కుదుర్చుకుని... బందీలను వెనక్కి రప్పించుకోండి : ట్రంప్

గాజాలో కాల్పుల విరమణ ఒప్పందంపై జరుగుతున్న చర్చలలో పురోగతి సాధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు. కాల్పుల విరమణపై చర్చల కోసం ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు సలహాదారు ఈ వారం వాషింగ్టన్ వెళుతున్నారు. ఆ తరువాత నెతన్యాహు కూడా అమెరికా వెళ్లే అవకాశం ఉందని ఇజ్రాయిల్ అధికారి ఒకరు తెలిపారు. హమాస్ చెరలోవున్న ఇజ్రాయిల్ బందీలను విడుదల చేస్తే అందుకు ప్రతిగా 60రోజుల పాటు కాల్పుల విరమణ జరగాలన్న కొత్త గాజా ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు కసరత్తు చేస్తున్నామని ఈజిప్ట్ విదేశాంగమంత్రి చెప్పారు. నెతన్యాహూ ఆదివారం సాయంత్రం భద్రతా క్యాబినెట్‌తో సమావేశమై, కాల్పుల విరమణ ఒప్పందంపై వారితో చర్చించారని, ఇంకా ఖరారు కాలేదని ఒక అధికారి చెప్పారు. 'గాజాతో ఒప్పందం కుదుర్చుకోండి. బందీలను వెనక్కి రప్పించుకోండి' అంటూ ట్రంప్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. రాబోయే వారంలోనే ఒప్పందం కుదరవచ్చునని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వాస్తవానికి ట్రంప్ ఈ ఏడాది ప్రారంభంలో రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎనిమిది వారాల పాటు కాల్పుల విరమణ పాటించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి. తదుపరి చర్యలకు సంబంధించి తన నిబంధనలకు హమాస్ అంగీకరించాలని ఇజ్రాయిల్ పట్టుపట్టింది. ఆ వెంటనే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి పాశవిక దాడులను తిరిగి ప్రారంభించింది. 'బందీలను విడుదల చేస్తే దాడులను ఆపేస్తామని పోరు ప్రారంభమైనప్పటి నుంచి హామీ ఇస్తూనే ఉన్నారు. కానీ వారు దారుణాలను ఆపింది లేదు' అని ఒక పాలస్తీనా పౌరుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

పేలిన రియాక్టర్

(మొదటి పేజీ తరువాయి)

సంభవించిందని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. పేలుళ్లలో తీవ్రంగా గాయపడిన వివిధ ప్రాంతాలకు చెందిన 13 మంది కార్మికులకు మాత్రం అంబులెన్స్‌ల ద్వారా మదీనగూడలోని ప్రణం అనే ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద ఘటలపై సీఎం ఆరా తీసి.. తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించారు. పాశమైలారం ఘటనా ప్రాంతాన్ని మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

కష్టంగా మారిన మృత దేహాల గుర్తింపు

మృతుల్లో ఎక్కువమంది స్థానికేతరులు కావడం, మంటల్లో తీవ్రంగా కాలిపోవడంతో గుర్తింపు ప్రక్రియ క్లిష్టంగామారింది. సాయంత్రానికి ముగ్గురినే గుర్తించినట్లు సమాచారం. ప్రమాదంలో చిక్కి గాయపడిన 37 మందిని మదీనగూడలోని ప్రణం ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స పొందుతున్న వారిలో నగ్నజిత్, రామ్‌సింగ్, సంజయ్‌కుమార్, నాగర్ జిత్ తివారి (ఒడిశా), రాంరాజ్, గణేష్‌కుమార్, అభిషేక్ కుమార్, దేవ్‌చంద్, ధన్‌బీర్ కుమార్ దాస్ (బీహార్), రాజశేఖర్‌రెడ్డి (ఏపీ)కి చెందిన వారితో పాటు ఇంకొందరున్నారు. ప్రమాదం జరిగినప్పుడు డ్యూటీలో 110 మంది ఉండగా 40 మంది ఆచూకీ లభించకపోవడంతో శిథిలాలను తొలగిస్తున్నారు.

శిథిలాల తొలగింపులో జాప్యం, వివరాలు చెప్పని కంపెనీ

భారీ అగ్ని ప్రమాదం సంభవించడం వల్ల మూడు అంతస్తుల భవనం కుప్పకూలింది. భారీ కెమికల్ రియాక్టర్, షెడ్ తునాతునకలై చెల్లాచెదురైంది. మంటలు, దట్టమైన రసాయన వాయువుల వల్ల మొదట్లో సహాయక చర్యలకు ఇబ్బంది కలిగింది. 30 ఫైర్ ఇంజన్లు, 30 క్రేన్స్, జేసీబీల సహాయంతో శిథిలాలను తొలగిస్తున్నప్పటికీ అనుకున్న వేగంగా జరగట్లేదని కార్మికుల బంధువులు ఆందోళన చెందుతున్నారు. సహాయక చర్యల్ని జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, ఎస్పీ పంకజ్ పారితోష్, ఇతర పోలీస్ అధికారులు పర్యవేక్షించారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల బంధువులు కంపెనీకి చేరుకున్నారు. తమ వాళ్ల అచూకీ తెలవకపోవడంతో ఏం జరిగిందో, ఎవరెక్కడ ఉన్నారో వాటి వివరాలు చెప్పేందుకు కంపెనీ ప్రతినిధులు లేరు. ప్రమాద ప్రాంతమంతా బంధువుల రోదనలతో కన్నీటి పర్యంతంగా మారింది. సంగారెడ్డిలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసినట్టు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. వివరాల కోసం 08455-276155 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

కాలం చెల్లిన రియాక్టర్, అన్‌స్కిల్డ్ లేబర్

చికాచి కెమికల్ పరిశ్రమలకు చెందిన రియాక్టర్ కాల పరిమితి తీరినట్టుగా చెబుతున్నారు. ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో రియాక్టర్లను కాల పరిమితి తీరగానే మార్చుకోవాలి. అయితే రియాక్టర్లను మార్చాలంటే వాటి వ్యయం కోట్లల్లో ఉండటంతో పాటు భారీ సెట్టింగ్‌ను మార్పు చేయాలి. దాంతో కంపెనీ యజమానులు తమ లాభాల కోసం పాత రియాక్టర్లే ఉపయోగిస్తున్నారు. పైగా వాటిని తాత్కాలిక మరమ్మతులు చేయిస్తుంటారు. మరో పక్క రియాక్టర్ వద్ద పని చేయాలంటే సంబంధిత అనుభవమున్న స్కిల్డ్ వర్కర్లతోనే పని చేయించాల్సి ఉండగా చిగాచి యజమానులు మాత్రం 10 రోజుల క్రితం నియమించిన అన్‌స్కిల్డ్ కార్మికునితో పని చేయించినట్టు తెలుస్తోంది. రియాక్టర్ల వద్ద పని చేయాలంటే స్కిల్డ్ కార్మికులకు ఎక్కువ జీతభత్యాలివ్వాల్సి వస్తుందని తక్కువ జీతంతోనే అన్‌స్కిల్డ్ వలస కార్మికుల్ని పెట్టి పని చేయిస్తున్నారు. అందుకే రియాక్టర్ పేలిందని ప్రమాదం నుంచి బయటపడిన కార్మికులు వాపోయారు.

ఇతర రాష్ట్రాల వారే ఎక్కువ

ఇక్కడి పరిశ్రమల్లో ఇతర రాష్ట్రాలవారే ఎక్కువమంది పనిచేస్తున్నారు. యూపి, బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, బెంగాల్ నుంచి ఎక్కువమంది పటాన్‌చెరులో ఉంటూ పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. చిగాచి పరిశ్రమలోనూ ఆయా రాష్ట్రాల వారే ఎక్కువమంది ఉన్నట్టు కార్మికులు చెబుతున్నారు. తమ వారిని చూపించాలని బాధిత కుటుంబ సభ్యులు పరిశ్రమ గేటు ఎదుట ఆందోళన చేశారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు.

కోటి నష్టపరిహారమివ్వాలి: ఎస్.వీరయ్య, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు

చిగాచి పరిశ్రమల్లో జరిగిన ప్రమాదంలో మరణించిన వారి కుటంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటనా స్థలాన్ని ఆయన సందర్శించి వివరాల్ని తెలుసుకున్నారు.

నిర్లక్ష్యం వల్లనే ప్రమాదాలు: చుక్క రాములు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు

కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్స్‌స్పెక్టర్స్ పర్యవేక్షణ లేని నిర్లక్ష్యం వల్లనే పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. చిగాచి అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. క్షతగాత్రులను ఓదార్చారు.

జనవరికి క్వాంటమ్ పార్కు

(మొదటి పేజీ తరువాయి)

సాంకేతిక విప్లవానికి ఎపి కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు. సిఎం ప్రోద్బలంతో రాష్ట్రం బ్రెయిన్ క్యాపిటల్‌గా మారుతుందని వివరించారు. ఐబిఎం ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఎమ్‌డి సందీప్ పాటిల్ మాట్లాడుతూ 2029 నాటికి క్వాంటమ్ టెక్నాలజీ పూర్తి స్థాయి కంప్యూటర్‌ను ఇండియాలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు. టిసిఎస్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో క్వాంటమ్ టెక్నాలజీ మరో విప్లవమని అన్నారు.

అమెరికా ఎంబసీ కౌన్సిల్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధిలో అమెరికా తనవంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐటిశాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఐబిఎం క్వాంటం ఎడాప్షన్ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రోడర్, ఎల్‌అండ్‌టి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఎం.వి.సతీష్, మధుమూర్తి, ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ కామకోటి, తిరుపతి డైరెక్టర్ సత్యనారాయణ, కేంద్రం డిఎస్‌టి సెక్రటరీ అభయ్ కరాండికర్, కేంద్ర ప్రభుత్వ సాంకేతిక సలహాదారు అజయ్‌కుమార్ సూద్ పాల్గొన్నారు. అనంతరం ఆహ్వానితులను సిఎం సత్కరించారు. అంతకుముందు క్వాంటం టెక్నాలజీపై పనిచేస్తున్న సంస్థల ఎగ్జిబిషన్‌ను సిఎం పరిశీలించారు.

తేనె మనసులు

ఒక అడవిలో పెద్ద మర్రి చెట్టు ఉంది. దాని తొర్రలో కొన్ని కుందేళ్ల కుటుంబాలు, ఆ పక్కనే ఉన్న నేరేడు చెట్టుపై వానర సైన్యం నివసిస్తున్నాయి. కుందేళ్లు, కోతులు ఎంతో స్నేహంగా, అన్యోన్యంగా ఉంటున్నాయి. కుందేళ్లు అడవిలోకి వెళ్లి దుంపలు, కందమూలాలు తెచ్చి కోతులకు పెడతాయి. కోతులు పక్వానికి వచ్చిన నేరేడు పళ్లను తెంచి కుందేళ్లకు అందిస్తాయి. ఇలా రోజులు గడుస్తున్నాయి.

ఒక రోజు ఆ అడవికి ఓ గుంటనక్కల గుంపు వచ్చింది. చిట్టి కుందేళ్ల లేలేత మాంసం తినాలని వాటికి ఎంతో ఆశ. వీలు చిక్కినప్పుడల్లా తొర్రలో ముఖం పెట్టి దొరికిన కుందేళ్లను నోట కరుచుకుపోయాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏదో ఒక సమయంలో తమ పిల్లలు వరుసగా నక్కలకి ఆహారంగా మారడాన్ని తల్లి కుందేళ్లు, తండ్రి కుందేళ్లు తట్టుకోలేకపోయాయి. వాటి బారి నుండి కాపాడేందుకు ఏదైనా సాయం చేయాలని వానర మిత్రుల్ని వేడుకున్నాయి.

అప్పుడు వానరసైన్యానికి, నేరేడు చెట్టుపై ఉన్న తేనెపట్టు మదిలో మెదిలింది. అంతా కలిసి ఒక నిర్ణయానికి వచ్చాయి. తేనెటీగలతో కుందేళ్లకొచ్చిన కష్టాన్ని వివరించాయి. ఏదో ఒక మేలు చేయాలని అర్థించాయి. వెంటనే తేనెటీగలు కోతుల చెవిలో గుసగుసలాడాయి. అవి చెప్పినట్లే నక్కలు కుందేళ్ల కోసం రాగానే కోతులు నేరేడు పళ్లను తెంచి తేనెతుట్ట మీదికి గురిచూసి విసిరాయి. వాటి సంజ్ఞ అర్థం చేసుకున్న తేనెటీగలు వందల సంఖ్యలో ఎగురుకుంటూ వచ్చి ఆ నక్కల్ని చుట్టుముట్టి.. కుట్టికుట్టి తరిమికొట్టాయి. అలా ఆ కుందేళ్లకు తేనె మనసున్న కోతులు, తేనెటీగలు రక్షణ కవచంగా నిలిచాయి. ఆనాటి నుంచి కుందేళ్లు, కోతులు, తేనెటీగలు ఐకమత్యంగా నివసిస్తూ ఒకరికొకరు సాయం చేసుకుంటూ జీవించాయి.

- శర్మ సీహెచ్,
94405 87567.

నేను గీసిన బొమ్మ

ఎం.మహేష్ లక్షణ్,
8వ తరగతి,
ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల,
రాజమహేంద్రవరం.

చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న చుక్కలను వరుస అంకెల గుండా కలిపితే అందమైన బొమ్మ వస్తుంది. ట్రై చేయండి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

జీవన సౌరభం

ఆలోచించి తీసుకున్న నిర్ణయం,
కష్టపడి తెచ్చుకున్న అవకాశం,
ఓటమి తర్వాత వచ్చే అనుభవం,
గొప్ప వ్యక్తిత్వం వల్ల వచ్చే అభిమానం
ఎప్పటికీ వృధాపోవు.

మీ కోసం

ఈగలు ఎక్కువగా వస్తున్న ప్రదేశంలో పుదీనా ఆకులను కత్తిరించి పెడితే ఈగల బెడద తగ్గుతుంది.

JEEVANA జీవన the family

ఆదర్శప్రాయుడు ఈ డాక్టర్

జీవితంలో ఎంత సంపద ఉన్నా మంచిగా మనిషికి ఆరోగ్యం బాగా లేకపోతే అన్నీ వృథానే. ఆరోగ్య పరిరక్షణ పట్ల ఆధునిక సమాజంలో చైతన్యం పెరుగుతోంది. అందువల్ల వైద్యుని పాత్ర కూడా వేగంగా మారిపోయింది. అలాంటి పరిస్థితుల్లో సొంతలాభం కొంతమానుకుని సమాజానికి మేలు చేద్దామని ఈ డాక్టర్ నిరంతరం ప్రయత్నిస్తుంటారు. పర్యావరణ పరిరక్షణకు ఇతోధికంగా కృషిచేస్తుంటారు. పేద రోగులను అక్కున చేర్చుకుంటారు. వారికి కావాల్సిన వైద్యసేవలు అందిస్తూ తనవంతుగా సహాయపడుతుంటారు. ఆయనే డాక్టర్ కె.వేణుగోపాల్‌రెడ్డి. జులై 1న జాతీయవైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయన చేస్తున్న సేవలు గురించి తెలుసుకుందాం.

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన కె.వేణుగోపాలరెడ్డి అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన మధుమేహవ్యాధి నిపుణులు. విజయవాడ మొగల్రాజపురంలో విజిఆర్ డయాబెటిస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్‌గానూ, విజిఆర్ డయాబెటిస్ అండ్ ఎడ్యుకేషనల్ అవేర్‌నెస్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్‌గా ఆయన నిరంతరం పలు సామాజిక సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మధుమేహంపై చేసిన విస్తృత సేవలకు గాను 10 వరకూ అంతర్జాతీయస్థాయిలో రికార్డులు వరించాయి. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు జాతీయ, అంతర్జాతీయస్థాయి అవార్డులు, పురస్కారాలను అందజేశాయి. మధుమేహంతోపాటుగా ఇతర వ్యాధులు రావటానికి కారణం కాలుష్యమనే విషయాన్ని గుర్తించి ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు నడుంకట్టారు. లక్షలాది మొక్కలు నాటించటం ద్వారా పర్యావరణ పరిరక్షణలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను భాగస్వామ్యం చేస్తున్నారు. తన విజిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకూ 70 వేలకుపైబడి మొక్కలను నాటించారు. వీటిలో 50 వేల మొక్కలు నీడనిచ్చేవి, మిగతావి పండ్లు, పూలమొక్కలు ఉన్నాయి. ఇవన్నీ కడియం నర్సరీ ఉంచి కొనుగోలుచేసి తెచ్చినవే. రాష్ట్రంలోని పలు ప్రాంతాలతోపాటుగా ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వీటిని నాటించారు. 30కిపైగా గ్రామాల్లోని కూడా పంపిణీచేశారు. అవగాహనా కార్యక్రమాలు, సదస్సుల్లో లక్షలాది మంది విద్యార్థులు భాగస్వామ్యులయ్యారు. విచక్షణా రహితంగా చెట్లు నరకటం, అవసరానికి మించి ప్లాస్టిక్ వినియోగం, పరిశ్రమల నుంచి వచ్చే విష వాయువులు, వ్యర్థాలతో భూతాప సమస్యలతో పర్యావరణానికి కల్గుతున్న విఘాతంపై పెద్దఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏటేటా మానవుల తప్పిదాలతో భూమి, వాయు, జల కాలుష్యాలు రోజురోజుకూ ఏయే రూపాల్లో పెరుగుతున్నాయో తెలియజేస్తున్నారు. 'చేయి చేయి కలుపుదాం... ప్రకృతిని కాపాడుకుందాం..', 'మొక్కలను పెంచుదాం..పర్యావరణాన్ని రక్షిద్దాం', 'అడవులను కాపాడుకుందాం...భవిష్యత్తు తరాలకు చక్కటి పర్యావరణాన్ని అందిద్దాం' అంటూ పర్యావరణానికి జరుగుతున్న విఘాతంపై ప్లకార్డులతో పిల్లల్లో అవగాహన నిమిత్తం వేలాది ర్యాలీలు, సదస్సులు, ప్రదర్శనలు వంటివి నిర్వహించారు.

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

అవగాహనతోనే మధుమేహం నియంత్రణ

పర్యావరణ ప్రమాదాలతో ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న వ్యాధుల్లో డయాబెటిక్ (మధుమేహం) షుగర్ ఒకటి. దీని నియంత్రణకు అవగాహనకు మించిన మందు లేదనీ, ఆహారపు అలవాట్లు, వ్యాయామం వంటివి వ్యాధి భారినపడకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయని ఆయన గుర్తుచేస్తున్నారు. కాలుష్యం మధుమేహంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందనీ, వ్యాధి ప్రారంభంలోనే గుర్తించి చికిత్సలు మొదలు పెడితే త్వరగానే తగ్గిపోయే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టంచేస్తున్నారు. కేవలం జీవన శైలిని మార్చుకోవడం ద్వారా ఈ వ్యాధిని నియంత్రించొచ్చుననీ, మొదట్లోనైతే నూటికి 80శాతం వరకూ ఈ వ్యాధి నుంచి బయట పడే అవకాశాలున్నాయని స్పష్టంచేస్తున్నారు. గత 16 సంవత్సరాలుగా దాదాపు 10 లక్షలమంది పాఠశాల, కళాశాలల విద్యార్థులకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఏటేటా నవంబర్ 14న వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రజలకు అవగాహన నిమిత్తం 1000కిపైగా రేడియో ప్రసంగాలను చేశారు. దాదాపు 4500కుపైగా అవగాహన, ఉచిత రక్త పరీక్షా, వైద్య శిబిరాలను నిర్వహించారు. డయాబెటిక్‌పై ఆయన రాసిన ఐదు పుస్తకాలు జాతీయస్థాయిలో గుర్తింపుపొందాయి. ఇప్పటివరకూ సుమారు 8.20 లక్షల పుస్తకాలను ఉచితంగా పంపిణీచేయటం మరో గొప్పతనం. నిరంతర పక్రియగా స్కూలు విద్యార్థులకు తను రాసిన 'బేసిక్స్ ఆఫ్ డయాబెటిక్స్' (10 పేజీల బుక్), 'మధుమేహంపై సంపూర్ణ అవగాహన' పుస్తకంతోపాటుగా 'ప్రాక్టికల్ టిప్స్ ఆన్ డయాబెటిక్స్' (80 పేజీలు), 'విజిఆర్ డయాబెటిక్ అట్లాస్' (250పేజీలు, తెలుగు, ఇంగ్లీషు, హిందీ)లతో బుక్స్‌ను అందజేస్తూనే ఉన్నారు. ఇవి దేశంలోని పలు ప్రాంతాల్లో విస్తృత ప్రాచుర్యాన్ని పొందాయి. ఇందులో జబ్బును తేలికగా అర్థం చేసుకోవడానికి బొమ్మల రూపంలో పొందుపర్చటంతో అన్ని వయస్సుల వారు డయాబెటిక్ పరిణామాలపై సులభంగా అర్థం చేసుకుంటున్నారు. సోషల్ మీడియా వేదికగా దాదాపు 13 లక్షలమందికి ఈ పుస్తకాలను వీక్షించారంటే ఆశ్చర్యం కలుగకమానదు. లక్షలాది మందికి ఈ వ్యాధి భారి నుంచి బయటపడేందుకు ఈ బుక్స్ దోహదపడ్డాయనటంలో ఎలాంటి అతిశయోక్తి కాదు. విజిఆర్ ఆసుపత్రి ద్వారా ప్రభుత్వ, ప్రయివేటు విద్యాలయాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమాల ద్వారా ఇప్పటివరకూ 15 లక్షల మంది పిల్లలకు జీవనశైలి వ్యాధులపై వివిధ రూపాల్లో అవగాహనన కల్పించారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ...

ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా సమయంలో డాక్టర్ వేణుగోపాలరెడ్డి వివిధ ప్రభుత్వాసుపత్రుల్లోని రోగులకు ఆహార పొట్లాలు, అల్పాహారాన్ని వేలాదిమందికి అందజేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ ద్వారా లక్షలాది రూపాయలు విలువ చేసే మందులు పంపిణీచేశారు. 80 ఆక్సిజన్ ఫ్లోమీటర్స్, 10వేల గ్లౌజులు, 30వేల మాస్కులు పంపిణీచేశారు. అమెరికాలోని రూరల్ హోప్ ఫౌండేషన్, విజిఆర్ ట్రస్ట్ ద్వారా అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మొక్కలను ఉచితంగా అందజేస్తున్నారు. పేదరోగులకు తమవంతుగా సహాయ సహకారాలను అందిస్తూనే ఉన్నారు.



-యడవల్లి శ్రీనివాసరావు

మా వంతుగా సహాయం...

సమాజంలోని రుగ్మతలు రూపుమాపే ప్రక్రియలో భాగంగా మావంతుగా సహాయ సహకారాలు చేస్తున్నాం. రైతు కుటుంబం నుంచి వచ్చిన నాకు ప్రకృతి, పర్యావరణం అంటే ఎంతో ప్రాణం. దాని పరిరక్షణను ఉద్యమంగా కొనసాగిస్తున్నా. మధు మేహ మరణాలు తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం.

-డాక్టర్ కె.వేణుగోపాలరెడ్డి,
చైర్మన్; విజిఆర్ డయాబెటిక్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

విష్ణు-ప్రభుదేవా కాంబోలో కొత్త ప్రాజెక్టు..!

'కన్నప్ప' సినిమా విడుదలై కొంత పాజిటిక్ టాక్ వస్తుండటంతో కథానాయకుడు మంచు విష్ణు మరోసినిమాకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. 'కన్నప్ప'కు కొరియోగ్రాఫర్‌గాగా పనిచేసిన ప్రభుదేవా దర్శకత్వంలో మంచు విష్ణు తర్వాతి సినిమా ప్లాన్ చేస్తున్నారని సమాచారం. స్టార్ కొరియోగ్రాఫర్‌గా దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్న ప్రభుదేవా ఇప్పటికే కొన్ని సినిమాలకు దర్శకత్వం వహించారు. గతంలో నువ్వొస్తానంటే నేనొద్దంటానా, పౌర్ణమి వంటి సినిమాలతో దర్శకుడిగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, కన్నప్ప సినిమాకు కొరియోగ్రాఫర్‌గా పనిచేసిన ప్రభుదేవా... మంచు విష్ణుతో మంచి స్నేహం ఏర్పడింది. దీంతో వారిద్దరూ కలిసి ఒక సినిమా చేయబోతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు సమాచారం. ఈ చిత్రం కమర్షియల్ కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉంటుందని ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. ఈ చిత్రాన్ని కూడా 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకంపై మంచు ఫ్యామిలీనే నిర్మించనుంది. త్వరలోనే ఈ చిత్రం గురించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

'ఆల్కహాల్'లో అల్లరి నరేష్

శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న కొత్త సినిమా 'ఆల్కహాల్'. అల్లరి నరేష్ కథానాయకుడు. 'ఫ్యామిలీ డ్రామా' ఫేమ్‌మెహర్‌తేజ్ ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్లు విడుదల చేశారు. రుహాని శర్మ కథానాయిక. స్వరకర్త గిబ్రాన్ సంగీతం. జిజు సన్నీ ఛాయాగ్రాహకుడు. నిరంజన్ దేవరమానే ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి సహ నిర్మాత.

'థాంక్యూ డియర్'ను ఆదరించండి వినాయక్

'రియల్ స్టార్ శ్రీహరి కుటుంబం నుండి వచ్చిన ధనుష్ రఘుముద్రి హీరోగా, హెబ్బా పటేల్, రేఖా నిరోషా కథానాయికలుగా నటించిన 'థాంక్యూ డియర్' చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తున్నా. శ్రీహరి ఆశీస్సులతో ధనుష్ భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నా' అని ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ ఆకాంక్షించారు. మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా తోట శ్రీకాంత్‌కుమార్ రచన..దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'థాంక్యూ డియర్'. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రలో కనిపిస్తూ వీర శంకర్, నాగ మహేష్, రవి ప్రకాష్; ఛత్రపతి శేఖర్, బలగం సుజాత, శ్రీనివాస్ నాయుడు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. సినిమాటోగ్రఫీ పిఎల్‌కె రెడ్డి. దర్శకుడు వివి వినాయక్ టీజర్‌ను విడుదల చేసి మాట్లాడారు.

యువతలో మార్పుకోసమే... 'వెస్టన్ లవ్'

'పాశ్చాత్య విదేశీ సంస్కృతి నేడు మారుమాల గ్రామాల్లోకి సైతం విస్తరించింది. నగరాలు, మెట్రోపాలిటన్ నగరాల్లో ఇది బాగా శృతిమించింది. సమాజ పురోభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన యువత నేడు మాదక ద్రవ్యాలు, చెడు స్నేహాలకు అలవాటుపడి నిర్వీర్యమైపోతోంది. ఇదే ఇతివృత్తంగా తీసుకుని మేము 'వెస్టన్ లవ్' సినిమాను తెరకెక్కిస్తున్నాం. మారుమూల గ్రామానికి చెందిన యువతి చదువుకోసం నగరానికి వస్తుంది. అక్కడ చదువుకుంటూ ఉంటుంది. ఇదే క్రమంలో పాశ్చాత్య సంస్కృతి (చెడు అలవాట్లు)కు బానిసవుతుంది. ఈ క్రమంలో కథానాయకుడు, కథానాయిక మధ్య ఏర్పడే ఆకర్షణ ప్రేమగా మారటం, మితిమీరిన కల్చర్‌తో వారిద్దరూ ప్రేమించుకున్నా టేకీటీజీగా తీసుకుంటారు. మత్తులో జోగుతుంటారు. ఆ తర్వాత జరిగే పరిణామాలు చాలా ఆసక్తికరంగా తెరకెక్కిస్తున్నా'మని నిర్మాతలు రావి సౌజన్య, కాకర్ల ఎంఆర్ తెలిపారు. వారాహి ఆర్ట్స్ అండ్ శక్తి క్రియేషన్స్ బ్యానర్‌పై 'కాకర్ల ఎంఆర్' కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'వెస్టన్ లవ్'. కథానాయకుడిగా రావి రామ్‌చరణ్, కథానాయికగా మాహి నటిస్తున్నారు. విష్ణుశ్రీ, సత్యఈషా, పవన్, సుమన్, అశోక్‌కుమార్, రవిప్రకాష్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. సినిమాటోగ్రఫీ పిఎల్‌కె రెడ్డి. సంగీతం ప్రమోద్ పులిగిల్ల, ఎడిటర్‌గా నందమూరి హరి. విజయవాడ పరిసరాల్లో ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది.

అందరి దృష్టి మందాన పైనే..

నేడు ఇంగ్లండ్ మహిళల రెండో టి20
ఫిట్‌నెస్ సాధిస్తే హర్మన్‌కు చోటు
రాత్రి 11.00గం॥ల నుంచి

బ్రిస్టల్: ఇంగ్లండ్ మహిళలో జరిగిన తొలి టి20లో ఘన విజయం సాధించిన టీమిండియా ఇక రెండో టి20పై దృష్టి సారించింది. రెగ్యులర్ కెప్టెన్ హర్మన్ నాటింగ్‌హామ్ టి20కి దూరం కావడంతో పగ్గాలు అందుకున్న స్మృతి మందాన ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగింది. కేవలం 62బంతుల్లోనే 112పరుగులు కొట్టి టీమిండియా భారీస్కోర్‌కు దోహదపడింది. ఆ క్రమంలోనే మూడు ఫార్మాట్‌లలో సెంచరీలు కొట్టిన ఏకైక భారత బ్యాటర్‌గానూ రికార్డుపుటల్లోకెక్కింది. దీంతో అందరి దృష్టి మంధాన పైనే నెలకొంది. తొలి టి20లో నెగ్గిన భారత్.. ఐదు టి20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యతలో ఉంది. అదే ఉత్సాహంతో బ్రిస్టల్ టి20లోనూ నెగ్గిన సిరీస్ ఆధిక్యతను పెంచుకొనేందుకు చూస్తోంది. వార్మప్ మ్యాచ్‌లో తలకు గాయమైన తొలి టి20కి దూరమైన రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. అదే జరిగితే టీమిండియా బ్యాటింగ్ లైనప్ మరింత పటిష్టంగా తయారవుతుంది. హర్లిన్ డియోల్, రీచా ఘోష్, జెమిమా రోడ్రిగ్స్ ఫామ్‌లో ఉండడం భారత్‌కు కలిసొచ్చే అంశం. ఇక బౌలింగ్ విభాగంలో తెలుగమ్మాయి శ్రీచరాణి అరంగేట్రం మ్యాచ్‌లోనూ అదరగొట్టింది. ఏకంగా నాలుగు వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ పతనాన్ని శాసించింది. ఆ మ్యాజిక్‌ను నేటి మ్యాచ్‌లో చూపితే టీమిండియాకు గెలుపు లాంచనమే. స్పిన్నర్లు స్నేహ్ రాణా, రాధా యాదవ్‌కి రాణించాల్సి ఉంది. రెగ్యులర్ సీమర్లు రేణుకా సింగ్ ఠాకూర్, పూజా వస్త్రాకర్ గాయాల కారణంగా ఈ సిరీస్‌కు దూరంగా కాగా.. అమన్‌జ్యోత్ కౌర్, అరుంధతి రెడ్డి పేస్ భారాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ, స్నేహ్ రాణా ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగలరు.

మరోవైపు తొలి టి20లో ఓడిన ఇంగ్లండ్ మహిళలు ఈ మ్యాచ్‌ను ఏమాత్రం తేలిగ్గా తీసుకోవడం లేదు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నా.. కెప్టెన్ నమ్మకాన్ని ఆ జట్టు బౌలర్లు సమర్థవంతంగా నిర్వర్తించలేకపోయారు. దీంతో నేటి మ్యాచ్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ టాస్ గెలిస్తే.. తొలుత బ్యాటింగ్‌కు మొగ్గు చూపే ఛాన్స్ ఉంది. మరోవైపు భారతజట్టు తొలిగా బ్యాటింగ్‌కు దిగి భారీస్కోర్ నమోదు చేసిన నేపథ్యంలో ఏ జట్టు టాస్ గెలిచినా బ్యాటింగ్‌కు మొగ్గు చూపినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దీంతో టాస్ కీలకంగా మారింది. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా భారత మహిళలజట్టు ఐదు టి20ల సిరీస్‌తో పాటు మరో మూడు వన్డేల సిరీస్‌లోనూ తలపడనుంది.

జట్లు(అంచనా)...

ఇండియా మహిళలు : షెఫాలీ, మంధాన(కెప్టెన్), హర్మన్/అరుంధతి, హర్లిన్, రీచా ఘోష్(వికెట్ కీపర్), రోడ్రిగ్స్, అమన్‌జ్యోత్ కౌర్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, రాధా యాదవ్, శ్రీచరాణి.

ఇంగ్లండ్ మహిళలు : స్కీవర్ బ్రంట్(కెప్టెన్), సోఫియా డోంక్లే, వాట్ హోడ్జ్, బ్యూమౌంట్, అమీ జోన్స్(వికెట్ కీపర్), అలైసే కాప్సే, అర్లాట్, ఎక్లేస్టోన్, ఫిలెర్, లిన్సే స్మిత్, లారెన్ బెల్.

సబలెంక శుభారంభం

- వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్

లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో తొలిరోజే సంచలనాలు నమోదయ్యాయి. టాప్‌సీడ్ అర్యానా సబలెంక శుభారంభం చేయగా.. లాత్వియాకు చెందిన 20వ సీడ్, ఒస్టాపెంకో, పురుషుల సింగిల్స్‌లో 9వ సీడ్, రష్యాకు చెందిన మెద్వదెవ్ తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. సోమవారం నుంచి ప్రారంభమైన వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ మహిళల సింగిల్స్‌లో సబెలెంకా 6-1, 7-5తో అన్‌సీడెడ్, కెనడాకు చెందిన బ్రాంటిన్సెను చిత్తుచేయగా.. ఒస్టాపెంకో 5-7, 6-2, 2-6తో స్థానిక క్రీడాకారిణి కర్టాల్ చేతిలో ఓటమిపాలైంది. ఇక 2022, 2023 వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ రన్నరప్ అన్స్ జబీర్(ట్యునీషియా) తొలిసెట్ ఓటమి తర్వాత గాయం కారణంగా టోర్నీనుంచి వైదొలిగింది. జబీర్ 6-7(5-7), 0-2తో వెనుకబడి ఉన్న టోర్నీనుంచి నిష్క్రమించింది. మరో పోటీలో 22వ సీడ్, క్రొయేషియాకు చెందిన వేకిక్ 6-0, 6-4తో బిర్రెల్(ఆస్ట్రేలియా), 14వ సీడ్, ఉక్రెయిన్‌కు చెందిన స్విటోలినా 6-3, 6-1తో ఇటలీకి చెందిన బోండెర్‌ను ఓడించి రెండోరౌండ్‌కు చేరారు.

మెద్వదెవ్, సిట్సిపాస్ ఔట్..

పురుషుల సింగిల్స్‌లోనూ తొలిరోజు సంచలనం నమోదైంది. 9వ సీడ్, రష్యాకు చెందిన మెద్వదెవ్, 24వ సీడ్, గ్రీస్‌కు చెందిన సిట్సిపాస్ అనూహ్యంగా తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. మెద్వదేవ్ 6-7(2-7), 6-3, 6-7(3-7), 2-6తో అన్‌సీడెడ్ బోంజి(ఫ్రాన్స్) చేతిలో పోరాడి ఓడాడు. ఇక 23వ సీడ్ లెహెక్రా(చెక్) 4-6, 6-2, 6-2, 7-6(7-0)తో బొలీవియాకు చెందిన హూగోపై, 12వ సీడ్ టఫీ(అమెరికా) 6-3, 6-4, 6-2తో డెన్మార్క్‌కు చెందిన మోలర్‌ను ఓడించి రెండోరౌండ్‌కు చేరారు. ఇక సిట్సిపాస్ 3-6, 2-6తో తొలిరెండు సెట్లు ఓటమిపాలయ్యాక మ్యాచ్‌ను వైదొలిగాడు. 20వ సీడ్ ఆస్ట్రేలియాకు చెందిన పాపోరిన్ 4-6, 1-6, 6-4, 4-6తో అన్‌సీడెడ్, బ్రిటన్‌కు చెందిన ఫెర్రీ చేతిలో, 16వ సీడ్ సురెండిలో(అర్జెంటీనా) 6-4, 3-6, 6-7(5-7), 0-6తో పోర్చుగల్‌కు చెందిన బోర్గెస్ చేతిలో ఓడారు.

మెద్వదేవ్‌ను ఓడించిన బోంజి

ఫైనల్‌కు నిఖత్, లౌవ్లీనా

- జాతీయ ఎలైట్ బాక్సింగ్

న్యూఢిల్లీ: జాతీయ మహిళల ఎలైట్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ స్టార్ నిఖత్ జరీన్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. సోమవారం జరిగిన సెమీఫైనల్లో ప్రపంచ ఛాంపియన్, కామన్వెల్త్ క్రీడల స్వర్ణ పతక అయిన నిఖత్.. 51కిలోల విభాగంలో 5-0పాయింట్ల తేడాతో రైల్వేస్‌కు చెందిన జ్యోతిని చిత్తుచేసింది. ఇక 2020 టోక్యో ఒలింపిక్స్ పతక విజేత లౌవ్లీనా బోర్గోహైన్ 75 కిలోల విభాగంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన స్నేహను ఓడించి తుదిపోరుకు అర్హత సాధించారు. ఇక మహిళల 48కిలోల విభాగంలో నీతు ఘంగాస్ రైల్వేస్‌కు చెందిన మంజు రాణిని ఓడించి ఫైనల్‌కు చేరారు. 80కిలోల విభాగంలో ప్రపంచ ఛాంపియన్ స్వీటీ బూరా 5-0తో బబితా బిస్ట్(ఆలిండియా పోలీస్)పై నెగ్గి ఫైనల్లోకి ప్రవేశించారు. ఇక 65కిలోల విభాగంలో మాజీ యూత్ ఛాంపియన్ అంకుషితా 5-0తో అమితా కుందును చిత్తుచేశారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68